తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-2-2018 శనివారం సంపుటి : 24 సంచిక : 3 పేజీలు :12 వెల : 5.00

ఇక కంటెంట్ కార్పొరేషన్

అగ్రిగోల్డ్ మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం

108అడుగుల ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు డిజైన్ల పరిశీలన

గుంటూరులో మాతాశిశు ఆరోగ్య కేంద్రం

పట్టణ ప్రాంతాల్లో 5లక్షల ఇళ్ల నిర్మాణం

ప్రభుత్వ, ప్రైవేట్ అవసరాలకు డ్రోన్ల వినియోగం

కేబినెట్ నిర్ణయాలు

నిధుల కేటాయింపుపై కేంద్రంపై ఒత్తిడి తేస్తాం: సిఎం చంద్రబాబు



శుక్రవారం సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త: పొరుగు రాష్ట్రాల స్థాయికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేరేంతవరకు కేంద్రం సాయం చేయాలని పదేపదే కోరామని, మళ్లీ కేంద్రంపై ఒత్తిడి తెద్దామని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు కేటాయింపులపై కేబినెట్‌లో ప్రస్తావన వచ్చింది. ఉత్తరాదితో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ ప్రాధాన్యమించారని చంద్రబాబు కేంద్రంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనూ తలసరి ఆదాయంలో ఏపీ తక్కువగా ఉందని చంద్రబాబు మంత్రులకు వివరించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన మండలి మండలి సమావేశం సుదీర్ఘంగా జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఏపీ కంటెంట్ కార్పొరేషన్ ఏర్పా టుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీంతో అన్ని రంగాలపై నిరంతర పరిశోధనకు కంటెంట్ కార్పొరేషన్ దోహదపడుతుంది. ప్రస్తుతం విస్తృతంగా పెరిగిన ప్రభుత్వావసనాలు, ప్రైవేట్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రోన్ల కార్పొరేషన్ ఏర్పాటు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే అగ్రిగోల్డ్ మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయాలని కేబినెట్ తీర్మానించడం జరిగింది. మొత్తం 96కుటుంబాలకు ఆర్థికసాయం చంద్రబాబు అందజేయనున్నారు. 108అడుగుల ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై కేబినెట్‌లో డిజైన్ల ప్రదర్శన జరిగింది. ఏడీసీ అధికారులు 4రకాల డిజైన్‌లు ఇవ్వగా డిజైన్లలో మార్పులు సీఎం చంద్రబాబు సూచించారు. నీతి అయోగ్ కింద ఉన్న నిధులను ఏప రూపాల్లో రాష్ట్రానికి తేవచ్చనే అంశంపై అధ్యయనం చేయాలని మంత్రులు, అధికారులను సీఎం ఆదేశించారు. ఈఏపీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టాలని అధికారులకు బాబు సూచించారు. రేషన్ ద్వారా కందిపప్పు, పంచదార ఇచ్చేందుకు కేబినెట్ నిర్ణయించింది. గిరిజన ప్రాంతాల్లో వీటితోపాటు కిరోసిన్ కూడా ఇవ్వాలని కేబినెట్లో నిర్ణయించడం జరిగింది. అనంతరం మంత్రిమండలి సమావేశంలో జరిగిన వివరాలను మంత్రి కాలవ శ్రీనివాసులు విలేకరులకు వెల్లడించారు. విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, పరిపాలన, విద్య, రాజ్యాంగం, ప్రసారం, సాంఘిక సంస్కరణలు, ఆర్థికశాస్త్రం, రాజకీయాలు తదితర అంశాలలో నిరంతర పరిశోధనకు ఏపీ కంటెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. అలాగే ఏపీ డ్రోన్ల కార్పొరేషన్‌కు ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. పోలీస్, మైనింగ్, మున్సిపల్ అడ్మిస్ట్రేషన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, అగ్రికల్చర్, జలవనరులు, అర్బన్ డెవలప్‌మెంట్, సర్వేలు, టూరిజం, ఎసెట్ మానిటరింగ్ తదితర సేవలకు వీటిని ఉపయోగిస్తుంది.

గుంటూరులో మాతశిశు ఆరోగ్య కేంద్రం: గుంటూరు జనరల్ ఆసుపత్రిలో 597పడకలతో మాతశిశు ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రూ.65కోట్లతో ఎంసీహెచ్‌ను గుంటూరు మెడికల్ కాలేజీ అలుమ్నీ ఆఫ్ నార్త్ అమెరికా ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేస్తారు. జి ప్లస్ 5లో భవనాన్ని నిర్మిస్తారు. ప్రసూతి కోసం 300పడకలు, చిన్నారుల కోసం 200, పిఐసియు కోసం 27, ఎంఐసియు 30, ఎన్ఐసియు 40పడకల చొప్పున ఏర్పాటు చేస్తారు. ప్రపంచ బ్యాంక్ సహకారంతో రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని పటిష్టపరచాలన్న ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో వైద్య మౌలికవసతులను కల్పించేందుకు ప్రపంచబ్యాంక్ నుంచి రూ.3,365కోట్లు రుణం తీసుకునేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

పట్టణప్రాంతాల్లో 5లక్షల ఇళ్ల నిర్మాణం: రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో రూ.38,265కోట్ల ≫2

పొత్తుపై తాడోపేడో తేల్చండి

మోడీతో ఒరిగేది ఏమీలేదు

తెగదెంపులతోనే ఎన్నికల్లో రాణించగలం

సమన్వయ కమిటీ సమావేశంలో బాబుకు తెగేసి చెప్పిన తమ్ముళ్లు

అన్నీ నాకు వదిలేయండి చూసుకుంటా: సిఎం బాబు

వి.ఎ.నారాయణ / అమరావతి ప్రధాన ప్రతినిధి

బిజెపితో మిత్రపక్షంగా కొనసాగుతూ నాలుగేళ్లుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తమపార్టీ పట్ల అనుసరిస్తున్న విధానం,రాష్ట్రాభివృద్ధిపై బిజెపి ప్రభుత్వం సహకరించకపోవడం,బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు మొండిచేయి చూపడం మోడీపై ఆశలు పెట్టుకుంటే ఒరిగేదేమీ లేదని,బిజెపి రూటే సపరేటని తెగదెంపులు చేసుకొంటే వచ్చే ఎన్నికల్లో రాణించగలమని తెలుగుతమ్ముళ్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు తెగేసి చెప్పినట్లు తెలిసింది.శుక్రవారం బాబు నివాసంలో సమన్వయ కమిటీ సమావేశాన్ని,సచివాలయంలో క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించిన నేపథ్యంలో మంత్రులు,ఎమ్మెల్యేలు,ముఖ్యనేతలు నిర్మొహమాటంగా అధికసంఖ్యలో తమ అభిప్రాయాలను వెల్లడించారు.అంతేకాకుండా రాష్ట్రంలోని బిజెపినేతలు, ఒక మంత్రి బడ్జెట్‌పై హర్షం వ్యక్తంచేయడం చివరికి రాష్ట్ర ప్రభుత్వం డిపిఆర్‌లు ఇవ్వలేదని తమపైకే నెట్టేశారని వారు బాబు ముందు నిరసన వ్యక్తంచేశారు. పొత్తుపై తాడోపేడో తేల్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ పాలనపై తప్పుడు పడతారని ఇప్పటికే ప్రజల్లోకి తమ పాలనపై తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉందని పలువురు నేతలే బాహాటంగా బాబుతో అన్నట్లు వినికిడి.అలాగే బాబు జిల్లాల వారీగా వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధ్యక్షులతో బడ్జెట్ వ్యవహారాన్ని ప్రస్తావించగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహనరెడ్డికి చెందిన జిల్లా అయిన కడప పార్టీజిల్లా ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు) బాబుకు సమాధానం ఇస్తూ మీరేమో సంయమనం పాటించాలని సూచిస్తున్నారని,ఢిల్లీకి ఎన్ని పర్యాయాలు వెళ్లినా కేంద్రం స్పందించడం లేదని పొత్తుతో పార్టీకి పెను ప్రమాదం పొంచిఉందని చెప్పినట్లు తెలిసింది. అలాగే ≫2

కొల్లేరులో విదేశీపక్షుల కోలాహలం



5లో రెండు వేల గ్రామాల్లో రూ.6వేల కోట్ల

ఉపాధి బిల్లుల పంపిణీ

ఎసిబి వలలో అవినీతి తిమింగలం

హెచ్‌ఎండిఏ ప్లానింగ్ విభాగం డైరక్టర్ కట్టా పురుషోత్తం రెడ్డి

రూ. 25 కోట్ల అక్రమాస్తులు స్వాధీనం

గతంలో ఒకసారి అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండిఎ)లో ప్లానింగ్ విభాగం డైరక్టర్‌గా పనిచేస్తున్న కట్టా పురుషోత్తం రెడ్డి ఎ సిబి అధికారులకు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఎసిబికి అడ్డంగా దొరికిపోయారు. పురుశోత్తం రెడ్డిపై వచ్చిన అనేక ఫిర్యాదులను క్షుణ్ణంగా విచారించిన ఎసిబి అధికారులు ఇందులో నిజాలున్నాయని నిర్ధారణకు వచ్చిన తరువాత శుక్రవారం దాడులు నిర్వహించి 25 కోట్ల రూపాయల అక్రమాస్తులను జప్తు చేశారు. కాగా సదరు అధికారి జిహెచ్ ఎంసిలో వుండగా 2009లో ఎసిబికి పట్టుబడి అరెస్టవడం గమనార్హం. దీనికి సంబంధించిన వివరాలను ఎసిబి చీఫ్ డాక్టర్ పూర్ణచంద్రరావు మీడియా కు వెల్లడించారు. ఎసిబి అధికారులు మరో అవినీతి అధికారిని కటకటాల్లోనెట్టారు. హెచ్‌ఎండిఎ వంటి కీలక సర్కారీ విభాగంలో ప్లానింగ్ విభాగం డైరక్టర్‌గా ≫2

మేడారం జాతరకు జాతీయ గుర్తింపు రావాలి



మేడారం జాతరలో శుక్రవారం తులాభారం తూగుతున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

మేడారం,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: తెలంగాణలో అత్యంత వైభవంగా సాగుతున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరపైనే యావత్ దేశం దృష్టిపడాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వెల్లడించారు. జాతర జనం భక్తిని ప్రదర్శిస్తున్నతీరు ఆకట్టుకుంటున్నదని, కొన్ని పండగలకు ప్రజల గుర్తింపునిస్తే కొన్ని ఉత్సవాలకు రాష్ట్రాలు గుర్తింపుఇస్తాయని, అదే రీతినమేడారం వనజాతరకు కేంద్రగుర్తింపు రావాల్సి ఉందని ఉపరాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను శుక్రవారం ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సందర్శించారు. ఈసందర్భంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉపరాష్ట్రపతి చేరుకున్నారు. అనంతరం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ గద్దెల వద్దకు వెళ్లి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. దేవతలపై పసుపు కుంకుమ చల్లి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం తులాభారంతో నిలువెత్తు బంగారాన్ని ఉపరాష్ట్రపతి సమర్పించారు. అనంతరం విలేకరులతో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న ఈజాతరకు ఆధ్యాత్మిక సంపదగా గుర్తింపు మిలుగుతుందని అన్నారు. దేవతల ఆరాధనతో జీవితాలు సుఖమయం అవుతాయని అన్నారు. ఉపరాష్ట్రపతివెంట ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, దేవాదాయశాఖమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితోపాటు పెద్దఎత్తున అధికారులు ఉన్నారు. ఈసందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ఆదివాసీ కుంభమేళా ≫2

'పుట్టా'కే శ్రీవారి సేవాభాగ్యం!



ముందే చెప్పిన 'వార్త'

ఎట్టకేలకు యాదవులకు దక్కిన టిటిడి చైర్మన్ కుర్చీ

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమలతిరుపతిదేవస్థానాల ధర్మకర్తలమండలిలో ఛైర్మన్ కుర్చీ యాదవకులస్థులకు కట్టబెడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ ముఖ్యమంత్రి చర్చించి కడపజిల్లా మైదుకూరుకుచెందిన పుట్టాసుధాకర్‌యాదవ్‌పేరు సూచించారని సమాచారం. రాష్ట్రమంత్రివర్గంలో కీలకపాత్ర పోషిస్తున్న సీనియర్‌మంత్రి యనమలరామకృష్ణుడుకు వియ్యంకుడు కావడం అదనపు అర్హతగా భావిస్తున్నారు. గత టిటిడి ధర్మకర్తలమండలిలోనూ పుట్టాసుధాకర్‌యాదవ్ సభ్యుడిగా కొనసాగారు. దీంతో ఆయనకు శ్రీవారి ఆలయ పాలన వ్యవహారాలు, భక్తులకు చేయాల్సిన ≫2



బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ నిక్ ఆస్టిన్‌తో మంత్రి నారా లోకేష్

రాష్ట్రంలో అమెజాన్ పెట్టుబడులు

ముందుకు వచ్చిన శాంసంగ్

అమెరికాలో పలు కంపెనీలను సందర్శించిన మంత్రి లోకేష్

అమరావతి (విజయవాడసిటీ),ఫిబ్రవరి 2, ప్రభాత వార్త: రాష్ట్ర ఐటి పంచాయితీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికాలో సియాటెల్ పర్యటనలో భాగంగా పలు ప్రముఖ కంపెనీలను సందర్శించారు. ఆయా కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. ఏపిలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి, తమ కంపెనీలను స్థాపించడానికి వారంతా సుముఖత వ్యక్తంచేశారు. పలు కంపెనీల ప్రతినిధులైతే తాము ఇంతకుముందే ఏపిలో అమలు చేస్తున్న పారిశ్రామిక అభివృద్ధి పాలసీలను నిశితంగా పరిశీలించారు. మంత్రి సంప్రదింపుల సమయంలో వారు రాష్ట్రంలో చేపడుతున్న పారిశ్రామిక అభివృద్ధి పాలసీలను మంత్రితో చర్చించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి తమ ఆసక్తిని ప్రదర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి కోసం మంత్రి ఆయా కంపెనీల ప్రతినిధులతో చర్చించి వారికితాము అమలు ≫2

బోఫోర్స్‌కేసుపై సుప్రీంలో సిబిఐ అప్పీలు


న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2: బోఫోర్సు కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా సిబిఐ సుప్రీంకోర్టులో అప్పీలుచేసింది. సిబిఐ శుక్రవారం సుప్రీంలో దాఖలుచేసిన పిటిషన్‌లో కొన్ని కీలక దస్త్రాలను మరికొంత సాక్ష్యాన్ని సైతం నివేదించింది.అంతేకాకుండా హైకోర్టు ఉత్తర్వులను సవాల్‌చేసింది. 2005 మే 31వ తేదీ ఢిల్లీ హైకోర్టు బోఫోర్స్‌కేసులో నిందితులుగా ఉన్న అందరిపైనా కేసును కొట్టివేసింది. యూరోప్ కేంద్రంగా ఉన్న పారిశ్రామిక వేత్తలు హిందూజాసోదరులపై కూడా ఈకేసు కొట్టివేసింది. రాజకీయంగా అత్యంత సున్నితంగా నెలకొన్న ఈకేసులో రూ.64 కోట్లు చేతులు మారాయని అప్పట్లో సంచలనం కలిగింది. అటార్నిజనరల్ కెకె వేణుగోపాల్ ఇప్పటికే ఈ కేసుపై అప్పీలు అనవసరమని, హైకోర్టు తీర్పు వెలువడిన 12 ఏళ్లతర్వాత అప్పీలుకు వెళ్లడం మంచిది కాదని కూడా సూచించారు. న్యాయఅధికారులతో జరిగిన విస్తృత సంప్రదింపుల అనంతరం సిబిఐ ఈ కేసులో అప్పీలుచేయాలనే నిర్ణయించింది. హైకోర్టు తీర్పును సవాల్‌చేసేందుకు ఈకేసులో మరికొన్ని సాక్ష్యాలు, ఆధారాలను సైతం సేకరించి సుప్రీంకు నివేదించింది.

పునర్విభజన లేనట్లే!

తేల్చి చెప్పిన అమిత్ షా


రగిలిపోతున్న తెలుగుదేశం

వలస నేతలకు ఇరకాటం



బల్లేపల్లి శ్రీనివాసరావు/ అమరావతి

తెలుగురాష్ట్రాల్లో శాసనసభ నియోజకవర్గాలు పెరగబోతున్నాయన్న ప్రచారానికి తెరదించుతూ భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పరోక్షంగా తేల్చి చెప్పారు. నియోజకవర్గాల పెంపునకు కేంద్రం సానుకూలంగా ఉంది, ఫైల్ సిద్ధమైంది, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో దీన్ని ప్రవేశపెట్టి పునర్విభజన ప్రక్రియకు పచ్చజెండా ఊపనుందంటూ గత కొద్దిరోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ ప్రచారం జరిగింది. పునర్విభజనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అధికారపార్టీ తెలుగుదేశం అందుకోసం తీవ్రంగా శ్రమిస్తుంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సమా వేశమైన సందర్భంలో కూడా నియోజకవర్గాల పునర్విభజన గురించి ప్రస్తావించినట్లు ప్రచారం జరిగింది. రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన భారతీయ జనతా పార్టీ ముఖ్యనేతలను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా గురువారం ఢిల్లీకి పిలిపించిన సందర్భంలో కూడా పునర్విభజనపై చర్చించి, కీలక నిర్ణయం తీసుకోనున్నారనే ఊహాగానాలు వెల్లువెత్తాయి. ఇరు రాష్ట్రాల్లోని రాజకీయ వర్గాలు దీనిపై ఎంతో ఆసక్తి కనబరిచాయి. అయితే, ఆ సమావేశంలో పార్టీ ఇరు రాష్ట్రాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను నాయకులకు వివరించిన అమిత్‌షా పునర్విభజన అంశాన్ని కూడా తేల్చి చెప్పినట్లు సమాచారం. నియోజకవర్గాల పెంపుదల ఇప్పట్లో ఉండదన్న సంకేతాలిస్తూ, రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత నియోజకవర్గాల సంఖ్యను స్పష్టంగా చెబుతూ, ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయండని చెప్పడంతో పరిస్థితి తేటతెల్లమైంది. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలు యథావిధిగా కొనసాగుతాయని,ఎటువంటి మార్పులు ఉండవన్న ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీని కలుసుకున్న ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్



శుక్రవారం హైదరాబాద్‌లో గవర్నర్ నరసింహన్‌తో భేటీ అయిన తెలంగాణ మంత్రి కెటిఆర్

నల్లగొండ 2టౌన్ సిఐ వెంకటేశ్వర్లు అదృశ్యం

నల్లగొండ - ప్రభాతవార్త : నల్లగొండ టూ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు అదృశ్యం కలకలం రేపుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నల్లగొండ మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి భర్త శ్రీనివాస్ హత్య కేసులో సిఐ వెంకటేశ్వర్లు విచారణ అధికారిగా ఉన్నారు. శుక్రవారం ఉదయం నుంచి కన్పించకపోవడం, సర్వీస్ రివాల్వర్, ప్రభుత్వ అధికారికంగా ఇచ్చిన సిమ్ కార్డును మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించడంతో చర్చనీయాంశమైంది. నల్లగొండ పట్టణంలో ఇటీవల జరిగిన బొడ్డుపల్లి శ్రీనివాస్, కనగల్ మండలానికి చెందిన రమేష్ అనే వ్యక్తి దారుణ హత్యలకు గురయ్యారు. ఈఘటనలకు సంబంధించి రాజకీయ ఒత్తిళ్లు, పోలీసు అధికారుల మందలింపుతోనే సిఐ అదృశ్యమైనట్లు తెలుస్తుంది. ఒక్కసారిగా సిఐ కనిపించకపోవడంతో రాజకీయాలలో కలవరం చోటు చేసుకుంది. ఎక్కడ నలుగురు కూడినా నల్లగొండలో జరిగిన దారుణ హత్యలు, సిఐ అదృశ్యమే చర్చించుకుంటున్నారు.

ఇక కంటెంట్ కార్పొరేషన్

≫ వ్యయంతో 5లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతుంది. ఇందుకోసం ఏపీ టిడ్కో నిధులు సమకూర్చునేందుకు బ్యాంకులకు ప్రభుత్వం హామీగా ఉండేందుకు కేబినేట్ అంగీకారం తెలిపింది. ఈ హౌసింగ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13,035కోట్లు, కేంద్రం రూ.7,500కోట్లు భరిస్తాయి.

ఎంపీల ట్రస్టుకు నిధులు: రాష్ట్రంలోని పార్లమెంట్ నియోజకవర్గాలలో చేపట్టాల్సిన అభివృద్ధి అవసరాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల రూపకల్పనకు ఏర్పాటు చేసిన మెంబర్స్ ఆఫ్ పార్లమెంట్ అలయోన్స్ ఫర్ కలెక్టివ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ట్రస్టుకు రూ. కోటి 20లక్షలు విడుదల చేయాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. బాపట్ల ఎంపీ మాల్యాద్రి శ్రీరామ్ అభ్యర్థన మేరకు ఈ ట్రస్టుకు నిధులు అందిస్తున్నారు. బాలా మృతం వంటి పౌష్టికాహారం తయారు చేసే కర్మాగారం కోసం టాటా ట్రస్టుతో ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

దేవాలయాలల్లో ఉద్యోగాలు భర్తీ: టీటీడీ పరిధిలోని అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 8 పోస్టుల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. హైకోర్టు ఆదేశానుసారం ఆలయంలో పనిచేస్తున్న 8మంది పోస్టులను రెగ్యులర్ చేయడానికి ఈ పోస్టులకు అనుమంతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ పో లీస్ ఆర్డినెన్స్ 2017స్థానంలో బిల్లు ప్రవేశపెట్టడానికిమంత్రిమండలి ఆమోదం తెలిపింది. రానున్న శాసనసభసమావేశంలో ఈబిల్లు ప్రవేశపెడతారు.

పోలవరం ప్రాజెక్టుకు నిధులు పెంపు: పోలవరం ప్రాజెక్టు పనులకు ప్రత్యేక ముందస్తు నిధులను పెంచుతూ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రూ.150కోట్ల నుంచి రూ.160కోట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. గోరకల్లు ప్రాజెక్టు పనులు చేపట్టిన కాంట్రాక్టరుకు ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్‌మెంట్ కింద రూ.4,78,77,638 లను చెల్లించడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వివిధ జిల్లాల్లో ప్రార్థనల స్థాపనకు పెద్దపల్లి భూకేటాయింపులకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

రాష్ట్రంలో అమెజాన్ పెట్టుబడులు

≫ చేస్తున్న, చేయాలనుకున్న పలు సాంకేతిక ప్రగతి పథకాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో 13శాతం వర్షపాతం తక్కువగా వున్నా వ్యవసాయంలో 24శాతం అభివృద్ధి సాధించిన విషయాన్ని వివరించగా కంపెనీల ప్రతినిధులు ఆశ్చర్యచకితులయ్యారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ నిక్ ఆస్టిన్‌తో మంత్రి నారా లోకేష్ డిజిటల్ వ్యవసాయంపై చర్చ చేశారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం లోబిల్ అండ్ మిలిండా గేట్స్ సహకారం ఏపికి కావాలన్నారు. రైస్ ఫోర్టిఫికేషన్‌లో సహకారం అందించాలన్నారు. దీనికి సంస్థ ప్రతినిధులు తాము ఏపి ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా వున్నామన్నారు. కేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డెప్యూటి డైరెక్టర్ చికావా, వ్యవసాయంలో డ్యాష్‌బోర్డ్స్, డేటా అనలిటిక్స్, పాలసీలపై చర్చ, రీడ్ ప్రోగ్రాం డైరెక్టర్ హన్నావ్, డిప్యూటి డైరెక్టర్ అంజనీ బన్సల్ లతో చర్చించారు. లారెన్స్ కెంట్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ లౌరా బ్రిక్స్ డిప్యూటి డైరెక్టర్ తో సమావేశమై వ్యవసాయం, పౌష్టికాహారంపై చర్చలు చేశారు. అమెజాన్ వైస్ ప్రెసిడెంట్ ఫర్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ మైకెల్ పంక్, సీనియర్ ప్రొడక్టు మేనేజర్ డేవిడ్ రాత్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యి టెక్నాలజీ అనుసంధానంతో ప్రజలకు మెరుగైన సేవలందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ క్లౌడ్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఏపిలో పెట్టుబడులు పెట్టాలన్నారు. ఇండియాలోని తమ బృందాన్ని ఏపికి పంపి స్టార్టప్ కంపెనీలు, విద్య, ఆరోగ్యం రంగాలను అభివృద్ధి చేస్తామని, క్లౌడ్ సేవలందిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు. ఎన్ఆర్ఐలతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధికి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబుకు పెద్ద అభిమానిని : శాంసంగ్ ఛీఫ్ కాల్ రామన్: శాంసంగ్ ఛీఫ్ డిజిటల్ ఆఫీసర్ కాల్ రామన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈసందర్భంగా కాల్ రామన్ మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పెద్ద అభిమానిని అని స్పష్టం చేశారు. హైద రాబాద్‌లో తాను అమెజాన్ కంపెనీలో పనిచేస్తు న్నప్పుడు చంద్రబాబు నాయుడు కంపెనీ ఏర్పా టుకు మూడు రోజుల్లో అనుమతులిచ్చారని, సుమారు 30వేలమందికిఉద్యోగాలొచ్చాయని వివరించారు. మాటిస్తే కట్టుబడే మీతో కలిసి పనిచేస్తామని, ఏపికి అన్ని రంగాల్లో సహకరి స్తామని, శాంసంగ్ గ్లోబ్ ఈ కామర్స్ సెంటర్‌ను మీ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా పేద విద్యార్థులను చదివిస్తున్నానని, ఏపిలో వెయ్యి మంది పేద విద్యార్థుల ను దత్తత తీసుకుంటానని కాల్ రామన్ హామీ ఇచ్చారు.

మేడారం జాతరకు

≫ ఆయన మేడారం జాతరను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరుపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈజాతరకు రావడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందువున్న ఈజాతరు వచ్చానని, అప్పటికి ఇప్పటికి పెనుమార్పులు వచ్చాయన్నారు. జాతరకు రావడం, అవతారమూర్తులను దర్శించుకోవడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఆదివాసీ, వేదకాలంనుంచి వస్తున్న ఆచారాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతరకు వస్తున్న స్పందన బాగుందని, ఇంతపెద్ద ఎత్తున జనసమీకరణ చూస్తుంటేనే ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇక్కడికి రావడం తనకు బాధ్యతగా భావిస్తున్నాని అన్నారు.

పొరుగు రాష్ట్రాలనుంచి భారీ స్పందన: తెలంగాణ సహా పొరుగు రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్పందన భారీగా ఉందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. ఇంతటి భారీస్థాయిలో జనం జాతరకు వస్తున్నతీరు అద్భుతమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జాతరకు అవసరమైన ఏర్పాట్లుచేసిందని కితాబిచ్చారు. దీనికి తాను ఎంతో సంతోషంగా భావిస్తున్నాని అన్నారు. జాతరకు, పండగలు నిర్వహించి సన్మార్గంలో ముందుకువెళ్లడం మంచిదన్నారు. పూర్వీకులు ఏర్పాటుచేసిన ఆచారాలను కొనసాగించడం త్యాగాలను జీవితాన్ని సూచిస్తుందన్నారు. వనదేవతల మార్గంలో మనముంతా నడుచుకుందామని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రకటించారు. గతంలో ఓసారి సాధారణపౌరుడిగా జాతరకు వచ్చానని గుర్తుచేసిన ఆయన మేడారం వనజాతరకు కేంద్రప్రభుత్వ గుర్తింపు రావల్సి ఉందన్న ఆకాంక్షావ్యక్తం చేశారు. ఈజాతర దేశవ్యాప్తంకావాలని, మరింత గుర్తింపు రావాలని ఉత్సవాలు, పండుగలు అంటే తనకెంతో ఇష్టమని, మనకు పూర్వీకులు అందించిన వాటివల్ల దేశసమైక్యత, విశిష్టతలను దశదిశగా చాటే అవకాశం ఉంటుందని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు.

వారం - వర్జ్యం

3-2-2018 శనివారం
హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
మాఘమాసం కృష్ణపక్షం
తదియ ఉ. 10.36
పుబ్బ ఉ. 10.24
రా. ఉ. 9.00-10.30
యమ. మ. 1.30-3.00
వ. సా. 6.19-7.52

SINGAM KUIL ORANGE FRIDAY
Draw No:138 DrawDate on:02/02/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 567538
2nd Prize Rs.7000/- 86598
3rd Prize Rs.3500/-
03205 10039 20596 39797 43330
45158 47385 51755 58787 78345
4th Prize Rs.200/-
0786 1048 1138 2496 3494 3671 4517
7080 7629 9919
5th Prize Rs.100/-
0508 3015 3175 3521 3622 4681 4688
6498 8522 9686
6th Prize Rs.50/-
0152 1723 3115 4311 5911 7193 8620
0208 1801 3251 4523 5973 7294 8752
0238 2016 3370 4555 6066 7299 9286
0272 2051 3427 4689 6309 7300 9309
0303 2056 3618 4709 6390 7427 9481
0385 2167 3659 4897 6405 7601 9649
0595 2169 3740 4947 6434 7691 9672
1016 2401 3742 4972 6459 7774 9713
1073 2470 3789 5020 6590 7909 9791
1305 2649 3846 5168 6652 8061 9923
1319 2661 3939 5275 6780 8300
1577 2772 3987 5390 6972 8442
1653 2787 4078 5525 7097 8520
1659 2824 4096 5722 7142 8544
1708 3000 4145 5821 7179 8574

KUIL SERIES
1st Prize Rs.50000/- 953665
2nd Prize Rs.7000/- 04046
3rd Prize Rs.3500/-
05473 21473 37978 47533 48995
52879 68577 77376 90976 99311
4th Prize Rs.200/-
0588 0843 4058 4341 4360 4723 6665
6912 9538 9706
5th Prize Rs.100/-
0055 2620 2775 5675 5706 6272 7144
7218 7607 8222
6th Prize Rs.50/-
0005 1323 2149 4282 6331 7679 9149
0151 1349 2200 4370 6435 7785 9199
0381 1361 2354 4383 6599 7913 9385
0510 1420 2577 4479 6774 7935 9573
0513 1437 2656 4708 6863 7950 9624
0567 1438 2935 5439 7020 7951 9665
0875 1476 2970 5486 7035 8316 9689
0884 1564 3004 5719 7070 8352 9696
0888 1588 3134 5796 7253 8355 9761
0899 1598 3477 5918 7310 8608 9999
1010 1625 3542 5962 7325 8687
1080 1814 3595 5975 7337 9024
1203 1881 3686 5992 7368 9086
1223 1947 3706 6102 7395 9124
1260 2112 4101 6109 7415 9125

ROSA DEER GOLD FRIDAY
Draw No:138 DrawDate on:02/02/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 434514
2nd Prize Rs.7000/- 85675
3rd Prize Rs.3500/-
04456 22768 23230 43231 45904
54499 63571 65779 81146 94286
4th Prize Rs.200/-
0952 1208 1360 1404 1536 2070 3502
6332 6926 9859
5th Prize Rs.100/-
1079 2493 2944 3006 3122 4023 4507
5237 5772 9695
6th Prize Rs.50/-
0013 2175 3635 4696 6018 7171 8658
0157 2203 3682 4702 6090 7219 8881
0165 2352 3702 4787 6337 7293 8901
0209 2408 3787 4859 6339 7319 9096
0289 2732 4159 5167 6359 7496 9117
0479 2829 4198 5194 6364 7826 9293
0713 2843 4317 5384 6558 8001 9354
0812 2857 4363 5385 6814 8024 9394
1049 2926 4377 5506 6823 8192 9517
1344 3017 4382 5661 6868 8286 9973
1364 3246 4566 5760 6870 8390
1392 3258 4618 5774 6930 8395
1411 3459 4634 5831 6994 8461
1435 3532 4660 5941 7041 8523
1966 3586 4665 5980 7083 8618

DEER SERIES
1st Prize Rs.50000/- 122785
2nd Prize Rs.7000/- 27105
3rd Prize Rs.3500/-
03009 09354 18553 24766 26311
34579 38910 52447 69257 89745
4th Prize Rs.200/-
1018 1726 2127 3311 4050 5515 6678
8912 9077 9215
5th Prize Rs.100/-
0359 0850 2140 4309 4661 5177 6391
6409 7608 8956
6th Prize Rs.50/-
0139 1412 2593 4288 5483 7052 9417
0192 1463 2624 4322 5660 7079 9465
0194 1465 2667 4375 5673 7102 9658
0249 1638 2895 4395 5780 7213 9679
0345 1654 2999 4467 5906 7419 9754
0530 1836 3041 4637 6060 7456 9799
0676 1854 3098 4785 6282 7912 9885
0910 1963 3442 4827 6347 8164 9929
1135 2027 3587 4861 6636 8362 9940
1148 2141 3606 4866 6641 8463 9942
1155 2164 3701 4879 6677 8753
1170 2182 3805 4898 6741 8835
1200 2246 3842 5266 6748 8998
1295 2368 4092 5431 6880 9133
1375 2485 4138 5457 6911 9389

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:138 DrawDate on:02/02/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 216343
2nd Prize Rs.7000/- 84986
3rd Prize Rs.3500/-
14087 17710 27231 28244 39394
51517 69300 72357 73475 94318
4th Prize Rs.200/-
0010 2192 2807 3915 6466 7157 8088
8613 8855 9936
5th Prize Rs.100/-
0128 0302 2814 3670 5050 7227 8742
9196 9218 9691
6th Prize Rs.50/-
0044 1450 3053 5131 6005 7118 8818
0108 1461 3170 5350 6193 7448 8968
0225 1573 3300 5455 6271 7492 9062
0267 1840 3691 5479 6396 7633 9350
0519 1851 3714 5514 6413 7772 9497
0587 1862 3799 5535 6499 7802 9618
0691 1870 3886 5554 6722 7868 9769
0737 2048 3979 5560 6802 7969 9807
0770 2119 4132 5588 6819 8123 9822
0880 2253 4280 5640 7009 8193 9949
0883 2350 4307 5752 7037 8199
1006 2355 4720 5913 7042 8219
1151 2528 4742 5939 7072 8229
1338 2804 4995 5959 7096 8703
1446 3003 5069 5994 7117 8786

NALLANERAM SERIES
1st prize Rs.50.000/- 871104
2nd Prize Rs.7000/- 05437
3rd Prize Rs.3500/-
02672 06246 09128 17389 22801
30805 53028 64839 68014 93776
4th Prize Rs.200/-
0105 2372 3417 4599 4744 7651 7958
8255 8931 9979
5th Prize Rs.100/-
1206 1479 2377 2582 3458 4670 4876
7236 7429 8804
6th Prize Rs.50/-
0179 1668 3312 5257 6832 7688 8789
0259 1719 3333 5363 6902 7795 8922
0284 2029 3488 5498 6939 7917 9402
0304 2232 3590 5655 7075 7928 9409
0844 2325 3697 5702 7095 8058 9453
0847 2387 3820 5865 7113 8070 9601
0854 2644 4296 6032 7146 8268 9664
0948 2789 4407 6048 7174 8351 9762
0965 2841 4436 6196 7275 8388 9869
1084 2916 4445 6250 7392 8427 9943
1265 2967 4712 6428 7505 8537
1272 2985 4845 6507 7517 8542
1468 3025 4912 6525 7528 8580
1567 3031 5013 6653 7566 8648
1655 3054 5207 6713 7670 8670

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:138 DrawDate on:02/02/18

KUMARAN SERIES
1st prize Rs.50.000/- 595861
2nd Prize Rs.7000/- 05293
3rd Prize Rs.3500/-
10683 14749 28140 36141 38376
45564 49822 50180 55066 83933
4th Prize Rs.200/-
2599 2639 3503 3756 3995 4273 6454
7728 7887 8310
5th Prize Rs.100/-
2396 2475 2752 5120 7378 7665 8353
8366 9390 9666
6th Prize Rs.50/-
0048 1262 3147 5023 6203 7611 8706
0065 1263 3157 5056 6225 7832 8781
0135 1320 3282 5122 6242 7889 8897
0217 1791 3341 5132 6304 7966 8973
0456 1834 3969 5343 6383 8018 9203
0478 2283 4000 5355 6521 8023 9717
0577 2299 4244 5423 6595 8153 9734
0606 2318 4336 5429 6920 8232 9810
0647 2349 4536 5526 6971 8254 9878
0653 2559 4546 5585 6978 8282 9902
0840 2713 4586 5629 7111 8447
0871 2747 4658 5738 7138 8451
1052 2759 4788 5835 7338 8485
1087 2997 4844 6019 7443 8695
1143 3030 4951 6145 7602 8705

VISHNU SERIES
1st prize Rs.50.000/- 747495
2nd Prize Rs.7000/- 80572
3rd Prize Rs.3500/-
18189 28400 34734 41670 47073
49711 56781 78813 84922 93760
4th Prize Rs.200/-
0377 0626 1688 2527 5982 5995 7154
7733 7859 8490
5th Prize Rs.100/-
0257 1512 3733 3943 4035 4206 8758
8943 9201 9438
6th Prize Rs.50/-
0116 1182 2513 4747 5956 7876 9358
0124 1374 2565 4799 6152 7975 9365
0142 1378 2696 4805 6273 7987 9368
0159 1422 2710 4878 6588 8005 9405
0193 1442 3183 4981 6597 8181 9531
0224 1554 3320 5004 6634 8471 9763
0261 1637 3493 5032 6775 8543 9778
0371 1674 3537 5190 7057 8681 9854
0388 1690 3539 5229 7086 8851 9908
0474 1824 3758 5274 7309 8854 9910
0485 1930 4120 5284 7514 8926
0516 2156 4187 5395 7545 8967
0520 2320 4346 5460 7664 9058
0527 2376 4373 5577 7673 9098
0579 2411 4699 5712 7838 9252

ఎసిబి వలలో అవినీతి తిమిగలం

≫ వున్న కట్టా పురుషోత్తం రెడ్డిపై కొంత కాలంగా అవినీతి ఆరోపణలు రాసాగాయి. కోట్లాది రూపాయల బడ్జెట్ వున్న హెచ్ఎండిఎలో ఎంతో కీలకమైన ప్లానింగ్ విభాగంలో పురుషోత్తం రెడ్డి చ క్రం తిప్పుతూ ప్రతీ పథకం అమలులో ఖాళీగా సర్కార్ నిధులను క్రైంకర్యం చేయసాగారు. గత ఎనిమిదేళ్లుగా పురుషోత్తం రెడ్డి హెచ్ఎండిఎలో పనిచేస్తున్నారు. కాగా పురుషోత్తం రెడ్డిపై ఫిర్యాదులు అందుకున్న ఎసిబి అధికారులు శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని పురుషోత్తం రెడ్డి ఇంటితో పాటు కార్యాలయం, ఆయన బంధువు ల ఇళ్లలో ఏక కాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూసాపేట్‌లో మూడు కోట్ల 27 లక్షల రూపాయల విలువ చేసే భవనం, అమీర్‌పేట్‌లో మూడు లక్షల రూపాయల విలువ చేసే మరో ఇల్లు, అదే ప్రాంతంలో 23.75 లక్షల రూపాయల విలువ చేసే మరో ఇల్లు, అక్కడే వున్న 95 లక్షల రూపాయల విలువ చేసే ఇంకో ఇల్లు, నగర శివార్లలోని మంచిరేవులలో 25 లక్షల రూపాయల విలువ చేసే 500 చదరపు గజాల ప్లాట్, రంగారెడ్డి జిల్లా కొత్తూరులో రెండు లక్షల 45 వేల రూపాయల విలువ చేసే .25 గుంటల వ్యవసాయ పొలం, 13 లక్షల రూపాయల ఖరీదు చేసే స్కోడా కారు, 25 లక్షల రూపాయల బీమా పాలసీ, 20 లక్షల రూ పాయల బ్యాంకు బ్యాలెన్స్ లభ్యమైంది. మొత్తం ఆస్తుల విలువ 5.35 కోట్ల రూపాయలుగా తేలగా బహిరంగ మార్కెట్లో వీటి విలువ 25 కోట్ల రూపాయల వరకు వుంటుందని ఎసిబి అధికారులు తేల్చారు. కాగా 2009లో పురుషోత్తం రెడ్డి జిహెచ్ఎంసిలో అదనపు చీఫ్ సిటీ ప్లానర్‌గా వున్న సమయంలో ఎసిబి అధికారులకు ఆదా యానికి మించిన ఆస్తుల కేసుల్లో అరెస్టయ్యారు. అప్పట్లో మూడు కోట్ల 70 లక్షల రూపాయల అక్రమాస్తులను ఎసిబి అధికారులు జప్తు చేశారు. అప్పట్లో బహిరంగ మార్కెట్లో వీటి విలువ పదిహేను కోట్ల రూపాయలుగా తేలింది. కాగా ఒక అధికారి ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన ఘటనలో ఎసిబికి రెండు సార్లు దొరికి పోవడ ం ఇది మూడవ సారి మాత్రమే కావడం గమనార్హం. ఇంతకు ముందు రవాణా శాఖకు చెందిన అధికారి భాస్కర్ 2001, 2005లో ఆదా యానికి మించి ఆస్తులు కలి గిన కేసులో అరెస్టవగా కరీంనగర్‌కు చెందిన వివాదాస్పద ఏఎస్ఐ మోహన్ రెడ్డి 2006, 2017లో అరెస్టయ్యాడు. వీరి తరువాత పురుషోత్తం రెడ్డి మాత్రమే ఎసిబికి రెండుసార్లు చిక్కాడు. కాగా పురుషోత్త ం రెడ్డిని అరెస్టు చేసిన ఎసిబి అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. శనివారం ఆయన్ను జైలుకు తరలించనున్నారు.

'పుట్టా'కే శ్రీవారి సేవాభాగ్యం!

≫ మంచి పనులపై కొంత అవగాహన వుందనే అంశంతో ఎట్టకేలకు పుట్టాసుధాకర్‌యాదవ్ పేరు ఖరారుచేశారు. ఈ మేరకు ఆదివారం టిటిడి ధర్మకర్తలమండలి ప్రకటన జరగనుంది. చిత్తూరుజిల్లా నుంచి తిరుపతికి చెందిన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న డాక్టర్‌కు, టిడిపి పార్టీకి చెందిన సీనియర్‌నాయకుడు, బిజెపి పార్టీతో సంబంధాలు మెరుగుపడితే ఆ పార్టీకి చెందిన యువనాయకుడు పేర్లు సభ్యులుగా ఖరారయ్యే అవకాశం వున్నట్లు టిడిపి సీనియర్‌నాయకులు చెబుతున్నారు. ఇదిలా వుండగా తెలంగాణనుంచి ఇద్దరు టిడిపి నేతలకు, ఇక మిగిలిన రాష్ట్రాలనుంచి పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించి టిటిడికి ఆదాయవనరులను పెంపొందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మదిలో వున్న విషయం.

ఛైర్మన్‌గా పుట్టాసుధాకర్‌యాదవ్: టిటిడి దర్మకర్తలమండలి ఛైర్మన్‌గా కడపజిల్లా మైదుకూరునియోజకవర్గంకు చెందిన పుట్టాసుధాకర్‌యాదవ్ పేరు ఖరారైనట్లు టిడిపి వర్గాలు తెలిపాయి. గత పదినెలలకాలంగా ఈ పదవి ఖాళీగా వుంది. పుట్టాసుధాకర్‌యాదవ్ పేరును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనసహచరమంత్రులతో చర్చించి సూచించడంతో ఆయనకు లైన్‌క్లియర్ అయినట్లేనని అంటున్నారు. రెండురోజుల్లో అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. కడపజిల్లా మైదుకూరులో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వున్న పుట్టాసుధాకర్‌యాదవ్ టిటిడి ఛైర్మన్ కానుండటంతో ఆ స్థానంలో మాజీమంత్రి డిఎల్ రవీంద్రారెడ్డిని టిడిపిలోకి చేర్చుకునేందుకు పథకం పన్నినట్లు సీనియర్ నేతలు చెబుతున్నారు.

సద్దుమణిగిన అభ్యంతరాలు: టిటిడి దర్మకర్తలమండలిలో ఛైర్మన్‌గా పుట్టా సుదాకర్‌యాదవ్ పేరును గతంలోనే నిర్ణయించినా ఆతరువాత ఆయనపై వచ్చిన ఆరోపణలతో కొంత వెనుకడుగువేశారు. చివరకు ప్రభుత్వ ఇంటెలిజెన్స్‌వర్గాలు ఇచ్చిన నివేదికలతో మళ్ళీ పుట్టాసుధాకర్‌యాదవ్ పేరు చర్చకు వచ్చింది. అప్పట్లో ఇతనినియామకంపై ఆర్ఎస్ఎస్ అభ్యంతరాలు వ్యక్తంచేయడం, దానిపై సుధాకర్‌యాదవ్ వివరణ ఇచ్చారు. ఆర్ఎస్ఎస్ నుంచి సానుకూలంగా స్పందన రావడంతో ఆయనపేరు ఖరారుచేసినట్లు తెలుస్తోంది. కడపజిల్లాలో టిడిపిని బలోపేతం చేసేందుకు పుట్టా సుధాకర్‌యాదవ్‌తో సహకారంతో బాటు డిఎల్ రవీంద్రారెడ్డిని పార్టీలో చేర్చుకుంటే అటు యాదవవర్గం, ఇటు రెడ్డి సామాజికవర్గాలను పార్టీకి సానుకూలంగా మార్చుకునే అవకాశం వుందని పార్టీ సీనియర్‌నేతలు, మంత్రులు అభిప్రాయం వ్యక్తం చేయడంతో సిఎం చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారు.

పొత్తుపై తాడోపేడో తేల్చండి

≫ కృష్ణాజిల్లా అధ్యక్షుడు బి.అర్జునుడు, విశాఖ అధ్యక్షుడితో పాటు పలు జిల్లాల అధ్యక్షులు బిజెపితో కటాఫ్ చేసుకుంటే ప్రజలు హర్షిస్తారని విభజన చట్టం హామీలను ఒక్కటి కూడా కేంద్రం అమలు చేయలేదని, ప్రతిపక్షాలు కేవలం తమ పార్టీ కేంద్రంతో మిత్రపక్షమైనందున ప్రజల్లో తమపైనే నిందారోపణలు చేస్తున్నారని ఏకరువు పెట్టినట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా బిజెపి మినహా అన్ని పార్టీలు బడ్జెట్ ప్రకటనను తమకు అనుకూలంగా మలుచుకొని ప్రజల్లోనికి వెళుతున్నారని కూడా బాబు గుర్తుచేశారని వినికిడి. బాబు మాత్రం తమ్ముళ్ల ఆక్రోశాలతో కేంద్రంపై అసహనం వ్యక్తంచేస్తూ పొత్తు విషయం తనకు వదిలేయండి అని సంయమనం పాటించాలని సూచించినట్లు పలువురు నేతలే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. పార్లమెంట్ సమావేశాలు పూర్తయ్యేలోపు తమ ఎంపీల ద్వారా కేంద్రంపై ఒత్తిడి చేస్తామని శనివారం పార్లమెంట్ సభ్యులతో సమావేశమై సమాలోచన చేస్తామని బాబు మంత్రులతో అన్నట్లు తెలుస్తోంది. 125ఏళ్ళ చరిత్ర కల్గిన జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని తమపార్టీ రాష్ట్రంలోను, కేంద్రంలోనే తేరుకొని విధంగా కీలకపాత్ర వహించామని బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేసిన బాధ తనకు ఉందని కేంద్రంతో మరోమారు చర్చిస్తామని తమ్ముళ్ళతో నొక్కి చెప్పినట్లు తెలుస్తోంది. బడ్జెట్ కేటాయింపులపై మౌనం పాటించే ప్రసక్తేలేదని రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రంతో పోరాటానికి కూడా వెనుకాడనని తమ్ముళ్ళంతా ధైర్యంగా ఉండాలని కోరినట్లు తెలిసింది. ఇకనుంచి ప్రతిమంత్రి, ఎంపి, ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జిలు నియోజకవర్గాల ప్రజలతోనే ఉంటూ ప్రస్తుతం చేపట్టిన దళితతేజం విజయవంతం చేయాలని, సామాజిక వర్గాలవారీగా మైనార్టీ, క్రిస్టియన్, బిసీనేతల ద్వారా సదస్సులు, సమావేశాలు నిర్వహించి ప్రజలతో మమేకం కావాలని బాబు నేతలకు సూచించారు. బిజెపి నేతలు మాటలతో తమనేతలు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నా ఇంకా భరిస్తున్నామని నేతలు, కార్యకర్తలు తొందరపడొద్దని తమ ప్రభుత ఒకు ఆర్థిక కష్టాలున్నా అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలను తృప్తిపరిచిన ఘనత తమదేనని తమ్ముళ్ళు ధైర్యంతో ఉండాలని కోరారు. మంచిపాలన అందిస్తే ప్రజలు ఆదరిస్తారని ప్రజలకు అన్ని తెలుసని రాజస్థాన్ ఉప ఎన్నికల ఫలితాలే ఆదర్శమని కూడా బాబు నేతలకు గుర్తుచేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో ఎన్నికలు జరిగే ముంబై, కర్నాటక, అహ్మాదాబాద్‌లకు పెద్దపీఠ వేశారని తాము కేంద్రంతో పొత్తుకొనాసాగిస్తున్న రాష్ట్ర విభజనతో పుట్టెడు కష్టాలు వచ్చినా కేవలం బిజెపి రాష్ట్రనేతల వ్యవహారం కూడా బాగా లేదని తమ్ముళ్ళు ధైర్యంతో ముందుకు సాగాలని కోరినట్లు తెలిసింది. పలువురు రాష్ట్ర బిజెపినేతలు బడ్జెట్ కేటాయింపులు ఆశాజనకంగా ఉనా న్నయని ప్రకటించడంపై ప్రజలు బాగా గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎదుట పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు పొత్తువిషయంలో నాన్చుడు దోరణివద్దని రాష్ట్రంలో పార్టీ పరిస్థితి బాగా ఉందని వ్యాఖ్యానించగా తొందరపాటు నిర్ణయాలు పనికిరావని శనివారం దేశం పార్లమెంటరీ సమావేశంలో ఎంపీల అభిప్రాయాలను తీసుకొని అనంతరం నిర్ణయంపై యోచిస్తామని బాబు మంత్రులతో, ఎమ్మెల్యేలతో అన్నట్లు తెలిసింది. శుక్రవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కేంద్రం ఈ బడ్జెట్‌లో కేటాయింపులపై మంత్రులు చర్చించి ఇక కేంద్రంపై ఆశలు వదులుకొని ప్రపంచ బ్యాంకులపై నమ్మకం పెట్టుకొన్నారు. విభజన చట్టం హామీలు నెరవేర్చాలని ప్రత్యేకహోదాను గాలికి వదిలి ప్రత్యేక ప్యాకేజీ అని ఇఅతవరకు అమలు చేయకపోవడంతో పాటు బడ్జెట్‌లో మొండిచెయ్యి చూపిందని ప్రజల సెంటిమెంట్‌ను గౌరవించడమే తెలుగుదేశం ప్రభుత్వం అభిమతమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు క్లారిటీ ఇచ్చినట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలన్నీ కొనసాగించి ప్రజల ముందకు వెళతామని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంచార్జిలు సమన్వయంతో పనిచేయాలని బాబు హితబోధ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రాజధాని నిర్మాణం గడువులోపు పూర్తి చేయడానికి కేంద్రంతో పోరాటం కొనసాగిస్తామని బాబు మంత్రులకు నొక్కి చెప్పినట్లు తెలిసింది. బిజెపి మిత్రపక్షమంటూ మిత్రధర్మమంటూ పైపైకి ఆపార్టీనేతలు అంటున్నారని వారి మాటలు నమ్మరా దని పలువురు బాబుతో ప్రస్తావించగా బాబు మాత్రం అందరం మూకుమ్మడిగా ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకుంటామని బాబు అన్నట్లు తెలిసింది. ఇక వైసీపీ ఎంపీలు ఏదో సాధించినట్లు తమ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారి ప్రచారానికి చెక్ పెట్టాలని తమ్ముళ్ళకు బాబు హితబోధ చేసినట్లు చెప్పినట్లు తెలిసింది. శని, ఆదివారాలలో పొత్తుల వ్యవహారం ఎంపిలతో బాబు సమావేశం అనంతరం మరోమారు సమన్వయ కమిటీ, రాష్ట్ర మం త్రులతో సమావేశమై తేల్చడానికి శరవేగంతో పార్టీ అధిష్టానం చర్యలు తీసుకొన్నట్లు తెలుస్తోంది. తెలుగుతమ్ముళ్ళలో పొత్తులపై తీవ్ర ఉత్కంఠత నెలకొని ఉంది.

పునర్విభజన లేనట్లే!

≫ విషయాన్ని స్పష్టం చేయడంతో నియోజకవర్గాల పునర్విభజనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అధికార పార్టీ నేతలను తీవ్ర నిరాశకు గురిచేసింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాని ఆశించిన కేటాయింపులు జరపలేదని మండిపడుతున్న తెలుగుదేశం పార్టీ నేతల ఆగ్రహాన్ని, నియోజకవర్గాల పెంపుదల కూడా ఉండబోదన్న అంశం మరింత పెంచుతుందనే చెప్పవచ్చు.

అంతా సిద్ధం చేసుకున్నారు: రాష్ట్ర విభజన నేపథ్యంలో నిబంధనల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సిన ఆవశ్యకత ఉంది. పునర్విభజన జరుగుతుందన్న నమ్మకంతో రెండు రాష్ట్రాల్లోని అధికార పార్టీలు తెలుగుదేశం, టిఆర్ఎస్‌లు తమ రాజకీయ వ్యూహాలు రచించాయి. ఆ నమ్మకంతోనే కావచ్చు, ఇతర పార్టీల నుంచి భారీగా నాయకులను చేర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గాల పెంపు కోసం ఎన్నో ప్రయత్నాలు చేసింది. శాసనసభ పునర్విభజన ప్రక్రియ చేపట్టేందుకు పార్లమెంట్ ఆమోదం చాలా కాలంగా లభించలేదు. తాజా బడ్జెట్ సమావేశాల్లోనైనా అందుకు మోక్షం లభించి, పునర్విభజన కమిషన్ ఏర్పాటు ప్రక్రియ జరిగినా, వేగంగా పనిజరిగేందుకు అవసరమైన సమాచారాన్ని కమిషన్‌కు అందుబాటులో ఉంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు కూడా తీసుకున్నట్లు తెలిసింది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రస్తుతం 175 శాసనసభ నియోజవర్గాలు ఉన్నాయి. వాటిని 225 నియోజకవర్గాలకు పెంచాలంటూ అందుకు అనుగుణంగా రెండు, మూడు ప్రతిపాదనలను నియోజకవర్గాల రూపురేఖలతో సిద్ధం చేసినట్లు తెలిసింది. కే ంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే పునర్విభజన ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ల నుంచి అవసరమైన అన్ని ప్రతిపాదనలను తయారు చేయించి రాజధానిలో సిద్ధంగా పెట్టుకున్నట్లు తెలిసింది. తాజాగా పునర్విభజన కోసం చేసిన ప్రతిపాదనల్లో ప్రస్తుతం 10 నియోజవర్గాలున్న శ్రీకాకుళం జిల్లాలో వాటిని 13, విజయనగరంలో 9 నియోజకవర్గాలను 11, విశాఖపట్నంలో 15 నియోజకవర్గాలను 20, తూర్పుగోదావరిలో 19 నియోజకవర్గాలను 25 నియోజకవర్గాలుగా పెంచుతూ ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లాలో 15 నియోజకవర్గాలను 19గా, కృష్ణా జిల్లాలో 16ను 20 నియోజకవర్గాలుగా, గుంటూరులో 17ను 22 నియోజకవర్గాలుగా, ప్రకాశం జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గాలను 15కు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం ఉన్న 10 నియోజకవర్గాలను 13కు, చిత్తూరు జిల్లాలో 14ను 18 స్థానాలుగా, కడపలో 10 స్థానాలను 13కు, కర్నూలులో 14 నియోజకవర్గ స్థానాలను 18కి, అనంతపురంలో ప్రస్తుతం ఉన్న 14నియోజకవర్గాలను 18గా పెంచేందుకు ప్రతిపాదనలు కూడా సర్వసన్నద్ధం చేసినట్లు సమాచారం.

ప్రయోజనాల బేరీజు: ప్రస్తుత పరిస్థితుల్లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాజకీయంగా ప్రయోజనం పొందేది తెలుగుదేశం పార్టీయే. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలు కొనసాగితేనే మేలు. తెలుగు రాష్ట్రాల్లో బలపడాలనుకుంటున్న భారతీయ జనతా పార్టీ కూడా నియోజకవర్గాల పెంపు వల్ల జరిగే జరిగే ప్రయోజనం ఏమీ ఉండబోదు. ఇటీవల కొంత కాలంగా మిత్రపక్షమైన తెలుగుదేశంతో తేడాలో పెరుగుతుండడం, రాబోయే ఎన్నికల దాకా కూడా ఈ పొత్తు కొనసాగుతుందా లేదా అనే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో బిజెపి ఆసక్తి చూపడం లేదని ప్రచారం. కాంగ్రెస్ పార్టీకి కూడా ఎటువంటి ప్రయోజనం లేదు. పైపెచ్చు, తెలంగాణలో ఆ పార్టీకిఇబ్బందిగా మారవచ్చు. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలు, సవరణలకు ఆమోదం తెలపాల్సిన రెండు ప్రధాన జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్‌లు ఈవిషయంలో సానుకూలంగా లేవనే ప్రచారం ఉంది. 2024 ఎన్నికల నాటికి ఇటు లోక్‌సభ, ఆయా రాష్ట్రాల్లో శాసనసభనియోజకవర్గాల పునర్విభజన ఎలానూ చేయాలి కాబట్టి, ప్రస్తుతానికి తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం లేనట్లేనని విశ్లేషకుల అంచనా.

అమెరికాలో భారతీయ సంతతి తల్లీకొడుకుల హత్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 2: వర్జీనియా ప్రాంతంలోని ఒక ఇంటిలో పోలీసులు తల్లీకొడుకుల శవాలను గుర్తించినట్లుప్రకటించారు. భారత సంతతికి చెందిన మాల మన్వాని(65), ఆమె కుమారుడు రిషి మన్వాని(32)లుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. గుర్తుతెలియని వ్యక్తులు తుపాకీతో కాల్చి చంపినట్లు తెలుస్తోంది. దుండగులకోసం గాలింపుచర్యలు చేపట్టారు. టామీ కోర్టుప్రాంతంలో ఉండే ఓ వ్యక్తి ఈ వారంలో విధులకు రాలేదని బుధవారం పోలీసులకు ఆతని సహ ఉద్యోగి ఫోన్‌చేయడంతో పోలీసులు ఇంటికి వెళ్లిపరిశీలించడంతో ఈ సంఘటన వెలుగులోనికి వచ్చింది. ఇంట్లో వారిద్దరే ఉంటారని, దొంగతనం దోపిడీ జరిగినట్లు కూడా ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు తెలిపారు.

వార్తాఫలం

మేషం: తొందరపాటు చర్యలకు పూనుకుంటారు. కొన్నిచోట్ల ధననష్టాలకు అవకాశం. వ్యాపారంలో సామాన్యధనలాభాలుంటాయి.

వృషభం: వృధాకాలక్షేపం చేస్తారు. కుటుంబ సౌఖ్యాన్ని అనుభవిస్తారు. దూరదేశ ప్రయాణాలు చేస్తారు. వృద్ధులను దర్శిస్తారు.

మిథునం: ఆరోగ్యసమస్యలకు అవకాశం. దూరదేశప్రయాణం చేస్తారు. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: విద్యలో విజయాన్ని పొందుతారు. సంతానాది సుఖాలను అనుభవిస్తారు. వృత్తియందు ధనలాభాలను పొందుతారు.

సింహం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. మనోల్లాసంతో ఉంటారు. కుటుంబ అనుబంధాలకు ప్రాధాన్యతనివ్వండి.

కన్య: వృత్తివ్యాపారంలో సామాన్యధనలాభాలను పొందుతారు. ఆనందంగా గడుపుతారు. మానసిక చింత. శత్రువుపై విజయాన్ని పొందుతారు.

తుల: వృత్తివ్యాపారంలో సామాన్యధనలాభాలను పొందుతారు. అనుకోని ఖర్చులకు అవకాశం. సంతానాది సుఖాలను అనుభవిస్తారు.

వృశ్చికం: అనారోగ్యంపై చర్చలు చేస్తారు. రుణబాధలకు అవకాశం. కొన్ని చికాకులకు అవకాశం. బంధువులను దర్శిస్తారు. కొన్ని సమస్యలకు అవకాశం.

ధనుస్సు: వృత్తియందు సామాన్యధనలాభాలను పొందుతారు. రుణబాధలు వెంటాడుతాయి. స్వల్పసౌఖ్యాలను అనుభవిస్తారు.

మకరం: ఉమ్మడి కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. స్థానచలనం, వ్యతిరేకతలకు అవకాశం. ధనలాభాలను పొందుతారు.

కుంభం: కొన్ని నిందలు మీపై వచ్చే అవకాశం. మనోచింతనతో ఉంటారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

మీనం: శుభకార్యప్రాప్తి, బంధుమిత్రులను దర్శించి, ఆనందంగా గడుపుతారు. సామాన్య ధనలాభాలను పొందుతారు. వృద్ధులను దర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

సెల్‌ఫోన్ నేరగాళ్లకు చెక్

- కొత్త ప్రక్రియ రూపకల్పనలో టెలికాంశాఖ - దేశవ్యాప్తంగా ఎక్కడ చోరీ జరిగినా పట్టుకునే అవకాశం
- నూతన విధానంకోసం 15 కోట్ల రూపాయల కేటాయింపు - సెల్‌ఫోన్ చోరీచేసే నేరగాళ్లకు మూడేళ్ల శిక్షపడేలా చట్టం తయారు



హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: సెల్‌ఫోన్ నేరగాళ్లకు ఇక చెక్ పడినట్లే. ఒక చోట చోరీలకు పాల్పడి మరోచోట వాటిని విక్రయిస్తూ పోలీసులకు దొరకుండా తప్పించుకుంటున్న నేరగాళ్ల ఆగడాలకు ఇక ఫుల్‌స్టాఫ్ పెట్టేందుకు టెలికాం, పోలీసు శాఖలు సిద్దమవుతున్నాయి. దేశవ్యాప్తంగా సెల్‌ఫోన్ చోరీల అంశం తీవ్రంగా వుండడం, దీనికి సంబంధించిన కేసుల్లో 90 శాతం అపరిష్కృతంగా వుండడంతో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన టెలికాం శాఖ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఇఐఆర్) అనే కొత్త ప్రక్రియకు రూపకల్పన చేయనుంది. ఇందు కోసం 15 కోట్ల రూపాయలను కేంద్రం టెలికాం శాఖకు కేటాయించింది. ఈ విషయంలో పోలీసు శాఖ సహాయాన్ని తీసుకోవాలని కూడా కేంద్రం నిర్ణయించింది. ఇటీవల కాలంలో టెక్నాలజిని వాడడంలో పోలీసు శాఖ ముందంజలో వుండడంతో టెలికాం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. వచ్చే రెండు మూడు నెలల్లో కొత్త ప్రక్రియ అమల్లోకి వచ్చే అవకాశాలున్నాంచీవ్నిఋు. మరోవైపు సెల్‌ఫోన్లను చోరీ చేసే నేరగాళ్లకు మూడేళ్ల జైలు శిక్ష పడే లా చట్టం తయారు చేయాలని టెలికాం శాఖ నిర్ణయించింది. సెల్‌ఫోన్ అనేది నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరమైన సాధనంగా మారింది. సామాన్యుడి మొదలు సంపన్నుడి వరకు సెల్‌ఫోన్ లేనివారు లేరంటే ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. కొందరు ఒక్క సెల్‌ఫోన్ కలిగి వుండగా ఇంకొందరు రెండేసి ఫోన్లు కలిగివున్న వారు కూడా వున్నారు. భారత్‌లో 1997 ప్రాంతంలో మొద లైన సెల్‌ఫోన్ విప్లవం అనతి కాలంలోనే అతిపెద్ద అవసరమైన వస్తువుగా మారిపోవడం గమనార్హం. భారత జనాభా 130 కోట్లు వుండగా 73 కోట్ల మందికి పైగా సె ల్‌ఫోన్ వినియోగదారులున్నారని సర్కారీ గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంఖ్య 470 కోట్ల వరకు వుందని అంచనా గడచిన ఐదేళ్లుగా సెల్‌ఫోన్ల వాడకం పట్టణాల నుంచి పల్లెల వరకు విపరీతంగా పెరగడం చెప్పుకోదగ్గ అంశం. సెల్‌పోన్ల కంపెనీలు ఇస్తున్న ఆఫర్ల వల్ల కూడా వీటి వినియోగం పెరిగిందని చెప్పాలి. ఇలా సెల్‌ఫోన్ అనేది నిత్యావసర సరుకుగా మారడంతో ఇదే సమయంలో వీటి చోరీలు కూడా ఎక్కువవుతున్నాయి. ఒకప్పుడు సెల్‌ఫోన్లు చోరీ చేసే ముఠా వాటి ని స్థానికంగా వుండే మార్కెట్లలో అమ్మి సొమ్ముచేసుకునేవి. మొదట్లో సెల్‌ఫోన్లు చవకగా వుండడంతో ఇవి చోరీ అయినా బాధితులు ఫిర్యాదు చేసే వారు కాదు. ఇదే సమయంలో పోలీసులు కూడా సెల్‌ఫోన్ చోరీలపై కేసులు నమోదు చేసేందుకు ఆసక్తి చూపేవారు కాదు. దీంతో చాలా మంది తమ సెల్‌ఫోన్ చోరీ అయినా పోలీసు స్టేషన్‌ల చుట్టూ తిరగలేక ఈ విషయాన్ని మరచిపోయేవారు. అయితే నగరంలోని సెంట్రల్ జోన్ డిసిపిగా పనిచేసిన సి.వి ఆనంద్ అనే ఐపిఎస్ అధికారి (ప్రస్తుతం పౌర సరఫరాల విభాగం కమిషనర్‌గా ఉన్నారు) సెల్‌ఫోన్ చోరీలపై తొలిసారిగా ఉక్కుపాదం మోపారు. సెల్‌ఫోన్ చోరీలు ఎలా జరుగుతాయి, వీటిని నేరగాళ్ల ఎలా దొంగిలిస్తారు, సెల్‌ఫోన్ వినియోగదారులు ఎలా వ్యవహరించాలి, తమ సెల్‌ఫోన్లను ఎలా భద్రంగా ఉంచుకోవాలనే విషయాలను వినియోగదారులకు తొలిసారిగా చెప్పిన అధికారి ఆయనే కావడం గమనార్హం. సెల్‌ఫోన్‌లు కొనే సమయంలో వినియోగదారులు తీసుకోవాల్సి న జాగ్రత్తలు ఏమిటనే విషయాలను కూడా ఆయన పదిహేనేళ్లక్రితం ప్రజలకు వివరించారు. ఇదే సమయంలో క్లోనింగ్ ఫోన్ల విషయంలోనూ వినియోగదారులను జాగ్రత్త పరిచారు. సెల్‌ఫోన్‌ల హవా మొదలై న మొదటి దశలో చాలా మంది వినియోగదారులకు ఐఎంఈఐ గురించి తెలియదు. దీనిద్వారా సెల్‌ఫోన్లు చోరీ అయిన సందర్భాలలో వాటిని దొంగిలించిన వ్యక్తులను పట్టుకునే వీలుందని కూడా ఆయన అప్పట్లో చెప్పడంతోపాటు చాలామంది నేరగాళ్లను కటకటాల్లో నెట్టారు. అప్పట్లో ఈ అంశం హాట్‌టాఫిక్‌గా నిలిచింది. దీని తరువాతే వినియోగదారులు తమ సెల్‌ఫోన్‌ల ఐఎంఈఐ నంబర్లను భద్రంగా వుంచుకునే వారు. ఎప్పుడైనా తమ ఫోన్లు చోరీ అయితే వీటి ఆధారంగా ఫిర్యాదు చేసేవారు. సి.వి.ఆనంద్ తరువాత సెల్‌ఫోన్ల చోరీపై అదేస్థాయిలో కఠినంగా వ్యవహరించిన మరో అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ (ప్రస్తుతం సాంఘిక సంక్షేమ విభాగం కార్యదర్శిగా ఉన్నారు)గా చెప్పాలి. ఆయన సిసిఎస్ డిసిపిగా పనిచేసిన సమయంలో సెల్‌ఫోన్ల చోరీపై ప్రత్యేక దాడులు నిర్వహించి వందల సంఖ్యలో నేరగాళ్లను కటకటాల్లోకినెట్టి సంచలనం రేపారు. సెల్‌ఫోన్ నేరగాళ్లను కటకటాల్లో నెట్టడంతోపాటు వీటిని కొన్నవారిని కూడా జైళ్లకు పంపడంతో సెల్‌ఫోన్ల విక్రయాలకు సంబంధించి దేశంలోనే పెద్ద మార్కెట్ అయిన అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్ హడలెత్తి పోయింది. సి.వి.ఆనంద్, ప్రవీణ్‌కుమార్‌లు సెల్‌ఫోన్ చోరీలపై ఉక్కుపాదం మోపడంతో హైదరాబాద్‌లో సెల్‌ఫోన్ చోరీలు పదేళ్లక్రితం చాలావరకు తగ్గాయి. అయితే ఈ ఇద్దరు అధికారులు బదిలీపై వెళ్లిపోయిన తరువాత సెల్‌ఫోన్ చోరీల గురించి పెద్దగా పట్టించుకునేవారు లేరని చెప్పాలి. ఈ ఇద్దరు అధికారుల దాడుల నేపథ్యంలోనే సెల్‌ఫోన్‌లను చోరీచేసే నేరగాళ్ల చోరీసొత్తును హైదరాబాద్‌లో కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాలకు విక్రయించడం మొదలుపెట్టారు. ఇదే సమయంలో ఇతర ప్రాంతాలకు చెందిన చోరీ సెల్‌ఫోన్లను ఇక్కడ అమ్మసాగారు. దీంతో సెల్‌ఫోన్ల చోరీల కేసుల పరిష్కారం పోలీసులకు కష్టంగా మారింది. ఇప్పుడు అందుబాటులో ఉన్న సాధన, సంపత్తి ప్రకారం ఒక రాష్ట్రంలో చోరీ అయిన సెల్‌ఫోన్లు అదే రాష్ట్రంలో వినియోగంలో ఉంటేనే పట్టుకునే వీలుంది. అంటే తెలంగాణలో చోరీ అయిన సెల్‌ఫోన్ తెలంగాణ మహాఅయితే ఉమ్మడి ఎపిలో వినియోగంలో ఉంటేనే పట్టుకునే వీలుంది. పొరుగు రాష్ట్రమైన కర్నాటక,తమిళనాడు, మహారాష్ట్రలో వినియోగంలో ఉంటే పట్టుకోవడం కష్టమని చెప్పాలి. ఈ ఒక్క కారణంగానే సెల్‌ఫోన్ చోరీల నేరగాళ్ల తాము దొంగిలిస్తున్న మొబైల్ ఫోన్లను ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ అక్కడ అమ్మకాలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఆయా రాష్ట్రాలలోని నేరగాళ్లతో చేతులు కలుపుతూ అక్కడి చోరీ సొత్తును ఇక్కడ అమ్మసాగారు. కొన్నిసార్లు ఈ నేరగాళ్ల ఇతర దేశాలకు చెందిన చోరీ సెల్‌ఫోన్లనుకూడా అమ్ముతూ రెండుచేతులా సంపాదిస్తున్నారు. ఈ క్రమంలో సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటున్న బాధితులకు న్యాయం జరగడం లేదు. ఈ క్రమంలోనే చాలామంది తమ సెల్‌ఫోన్లకు బీమా సౌకర్యం పొందుతూ ఒకవేళ చోరీ అయితే ఈ సౌలభ్యాన్ని వాడుకుంటున్నారు. ఇక పోలీసులు కూడా సెల్‌ఫోన్ల చోరీని సాదాసీదాగా పరిగణించసాగారు. సెల్‌ఫోన్ల చోరీ అనేది ఒక నేరంగానే పరిగణిస్తున్నా వాస్తవంలో ఇందులోని అనేక అంశాలు దేశ భద్రతకు సవాల్‌గా మారుతున్నాయని పోలీసుశాఖ చాలా ఏళ్లుగా చెబుతోంది. చోరీచేసిన సెల్‌ఫోన్లో సదరు వ్యక్తికి చెందిన వ్యక్తిగత సమాచారాన్ని నేరగాళ్ల తస్కరిస్తున్నారు. కొన్ని సందర్భాలలో పోలీసు, రక్షణ శాఖలకు చెందిన ఉన్నతాధికారుల సెల్‌ఫోన్లను కొందరు నేరగాళ్ల కావాలనే దొంగిలిస్తున్న ఉదంతాలు కూడా ఉన్నాయి. ఈ నంబర్లలో ఉండే సమాచారాన్ని సదరు దొంగలు సంఘ విద్రోహకులకు, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు అమ్మేస్తున్నారు. దీనివల్ల ఉగ్రదాడులు కూడా పెరిగే ప్రమాదం ఉందని నిఘావర్గాలు హెచ్చరించాయి. మొత్తంమీద సెల్‌ఫోన్ల చోరీలను కేంద్రం ఎట్టకేలకు తీవ్రంగా పరిగణించడం శుభ పరిణామంగా చెప్పాలి. సెల్‌ఫోన్లను దొంగిలిస్తున్న నేరగాళ్ల భరతంపట్టేందుకు దేశవ్యాప్తంగా అమల్లో ఉండేవిధంగా సిఇఐఆర్ అనే కొత్త ప్రక్రియను అందుబాటులోకి తెచ్చేందుకు రంగంసిద్ధం చేసింది. ఈ వ్యవస్థను టెలికాంశాఖ నిర్వహించనున్నా పోలీసుశాఖ సహాయ సహకారాలుకూడా వినియోగించనున్నారు. దేశవ్యాప్తంగా టెక్నాలజీని వాడడంలో పోలీసుశాఖ ముందంజలో ఉండడంతో కేంద్రం ఈ వ్యవస్థను పటిష్టంగా అమలుచేసేందుకు టెలికాం ాఖకు పోలీసు విభాగం తోడుగా ఉండేలా చర్యలు తీసుకోనుంది. ఈ వ్యవస్థద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 73 కోట్లకు పైగా సెల్‌ఫోన్ల ఐఎంఇఐ నంబర్లు, మొబైల్ ఆపరేటర్ల డాటాను సిఇఐఆర్‌కు అనుసంధానం చేయనున్నారు. ఇప్పటివరకూ ఆయా ప్రాంతాల సెల్‌ఫోన్ల నంబర్లు మాత్రమే టెలికాంశాఖ వద్ద ఉండేవి. ఇప్పుడు దేశవ్యాప్తంగా అన్ని నంబర్ల సమగ్ర సమాచారం కొత్త వ్యవస్థ గుప్పిట్లోకి చేరుతుంది. దీనివల్ల దేశంలో ఎక్కడ సెల్‌ఫోన్ చోరీ జరిగినా ఆ సెల్ ఫోన్ ఏ ప్రాంతంలో వినియోగంలో ఉన్నా ఇట్టే పట్టుకునేందుకు అవకాశం ఉంటుంది. దీంతో సెల్‌ఫోన్ల చోరీలు ఇకముందటిలా సులభం కాదని టెలికాంశాఖ అధికారులు చెబుతున్నారు. కొత్త విధానం అమల్లోకి వచ్చేందుకు రెండు లేదా మూడు నెలల సమయం పట్టే వీలుంది. ఇదే సమయంలో సెల్‌ఫోన్లను చోరీచేసే నేరగాళ్ల లేదా వీటిని టాంపరింగ్ నేరగాళ్లకు మూడేళ్ల శిక్షపడేలా టెలికాంశాఖ చట్టం రూపొందించనుంది. కొత్త విధానం అమలుతోపాటు నూతన చట్టం అమల్లోకి వస్తే.. సెల్‌ఫోన్ చోరీ నేరగాళ్ల ఊచలు లెక్కపెట్టవలసిందే.

దోమలగూడ పిఇటి ట్రైనింగ్ కళాశాలలో విద్యార్థిని బలన్మరణం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో పిఇటి ట్రైనీ అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడడం సంచలనం కలిగించింది. చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన స్థానిక ఎస్ఐ రంగారెడ్డి కథనం ప్రకారం వివరాలు... అదిలాబాద్ జిల్లా కోటపల్లి మండలం సర్వాయిపల్లి గ్రామానికి చెందిన ఒదేలు-శంకరమ్మల కుమార్తె కృష్ణవేణి(21)కి కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట మండలం లోడుపల్లి గ్రామానికి చెందిన ప్రేమ్‌సాగర్(24)తో కొన్ని నెలలక్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం ప్రేమ్‌సాగర్ తన సొంతూరులో ఉంటుండగా కృష్ణవేణిమాత్రం దోమలగూడలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో రెండవ సంవత్సరం చదువుతోంది. గత కొన్ని రోజుల నుంచి కృష్ణవేణి తోటి స్నేహితులు, కుటుంబ సభ్యులతో సరిగ్గా ఉండడం లేదని, భర్త కూడా ఆమెతో సరిగ్గా ఉండడం లేదని, మంచిగా మాట్లాడడం లేదని తెలిసింది. మరోవైపు 'స్యూసైడ్ నోట్'లోమాత్రం నాకు ఇష్టం లేని పెళ్లి చేశారని, నేనే చదువుకోవాలి, నా చావుకు ఎవరూ కారణం కాదు' అని రాసి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కృష్ణవేణి మరణించిన వార్తను వారి తల్లిదండ్రులు ఒదేలు-శంకరమ్మలకు పోలీసులు సమాచారం అందించారు. వారు హుటాహుటిన నగరానికి చేరుకుని తన బిడ్డను మరణించిన దృశ్యాన్ని చూసి బోరున విలపించారు. సంఘటనా స్థలాన్ని చిక్కడపల్లి ఎసిపి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, సిఐ భీమ్‌రెడ్డి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

థియేటర్‌లో యువతిపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు



బేగంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: సికింద్రాబాద్ లోని ప్రశాంత్ థియేటర్‌లో ఓ యువతిపై అత్యాచారానికి పాల్పడిన జనగాం జిల్లా నర్మెట్ట గ్రామానికి చెందిన డ్రైవర్ భిక్షపతి(23)ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు మోండా ఇన్స్‌పెక్టర్ మట్టయ్య తెలిపారు. ఈ ఘటనలో ప్రశాంత్ థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంపై న్యాయ సలహా తీసుకుని తగిన చర్యలు చేపట్టనున్నట్లు ఇన్స్‌పెక్టర్ వెల్లడించారు. నిందితుడు యువతితో ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకున్నాడన్నారు. 29న నిందితుడు యువతికి ఫోన్‌చేసి రైల్వేస్టేషన్‌కు రమ్మన్నాడని, అక్కడినుంచి ఇందిరాపార్క్‌కు తీసికెళ్లాడని ఆ తరువాత మధ్యాహ్నం సమయంలో ప్రశాంత్ థియేటర్‌లో పద్మావతి సినిమా మ్యాట్నీ కి బాల్కనీ టికెట్ తీసుకుని వెళ్లినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

2019 ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం రాబోతోంది: గద్దర్

సైఫాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: 2019 ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం రాబోతోతున్నదని, ప్రజలు సిద్ధం కావాలని ప్రజా గాయకుడు గద్దర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, పాలకులు మాత్రమే మరారని పాలనమాత్రం మారలేదని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. రాబోయే నిశ్శబ్దాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ఊహించలేరని ఆయన పరోక్షంగా విమర్శించారు. సమస్యలపైన ప్రజలు నిరంతరం ప్రశ్నించాలని, రెండు లక్షల కోట్లు తెచ్చిన అప్పులు ఎవరిపరం అయినాయని గద్దర్ ప్రశ్నించారు. మున్సిపల్ ఉద్యోగుల, కార్మికుల డిమాండ్లను కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళాలని ఆయన ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు సూచించారు. ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య ప్రసంగిస్తూ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారు సమాజాభివృద్ధి కోసం పాటు పడాలని సూచించారు. తెలంగాణ సమానానికి ప్రశ్నించే తత్వం ఉందని, మేధావులు ప్రజల సమస్యలపై ప్రశ్నించకుండా ఎందుకు భయపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. గ్రామల నుంచి ప్రజలు పట్టణాలకు వస్తున్నారని, వారంత మురికివాడల్లో నివసిస్తున్నారని వారికి తమ సేవలను అందించాలని ఆయన మున్సిపల్ కార్మికులకు సూచించారు. ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగుల, కార్మికుల డిమాండ్లను కెసిఆర్ 100శాతం అమలుచేస్తారని భరోసా ఇచ్చారు. ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తున్నారని, అనేక సంక్షేమ పథకాలను చేపట్టారని ఆయన వివరించారు. సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం అధ్యక్షుడు తిప్పర్తి యాదయ్య ప్రసంగిస్తూ మున్సిపల్ ఉద్యోగ, కార్మికులందరికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే హెల్త్ కార్డు లు పంపిణి చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు 11వ పిఆర్‌సిని ఏర్పాటు చేసి మున్సిపల్ ఉద్యోగ కార్మికులకుకూడాఅమలుచేయాలని, జిహెచ్ఎంసి, మున్సిపా లిటిలలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి ఇళ్ళ స్థలాలు పంపిణి చేయాలని, జిహెచ్ఎంసి, మున్సిపాలిటిలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో తమ సంఘం దశాబ్ధి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు. ఈ సభలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గురిజాల రవీందర్, సంఘం నాయకులు జగన్మోహన్, బూరుగు నరేందర్‌రెడ్డి, తాటికొండ నర్సయ్య, ఎఐటియుసి నాయకుడు యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం డైరీని ఆవిష్కరిస్తున్న గద్దర్ తదితరులు

విద్యార్థులపై ఆగని కార్పొరేట్ వేధింపులు

పరీక్ష పేరుతో అదనపు గంటల చదువులు

హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : నగరంలో ఉన్న ప్రైవేటు కళాశాలు విద్యార్థులను వార్షిక పరీక్షల గడువు ముంచుకొస్తుందని,ఈనెల 28నుంచి ప్రారంభమైతున్నాయని రాత్రింబళ్లు చదివిస్తున్నారు.ఎక్కువ గంటలు చదివిస్తూ మానసిక వేదనకు గురిచేసు న్నారు.గడించిన ఏడాదిలో వరుసగా పలు కళాశాల్లో విద్యార్థులు యాజమాన్యం వేధింపులో ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనతో ఇంటర్‌బోర్డు అధికారులు తనిఖీలు చేసి 150 కళాశాలకు నోటీసులు జారీ చేసింది.యాజమాన్యం తీరు మార్చుకోకపోతే అనుమతి రద్దు చేస్తామని హెచ్చరించాయి.దీంతో పలువురు కళాశాలు 15రోజుల పాటు నిబంధనలు పాటించి విద్యాశాఖ నియమాలు పాటిస్తున్నామని గొప్పలు చెప్పుకున్నారు.అధికారులు విద్యార్థుల చదువులకు ఇబ్బందులు ఉండవని భావించారు.కానీ యాజమాన్యాలు పాత పద్ధతిలోనే అదనపు తరగతులు, ఐఐటి కోచింగ్, ట్యూషన్,స్పెషల్ క్లాసులు వంటి వాటి పేరుతో రాత్రింబళ్లు పుస్తకాలతో కుస్తీ పట్టిస్తున్నారు.వారంరోజుల కితం బోర్డు అధికారుల దృష్టికి ఈవిషయం వెళ్లగా హయత్‌నగర్‌లో సమీపంలో ఉన్న కార్పొరేట్ కళాశాల క్యాంపస్ వెళ్లారు.వారు గేటు దగ్గర వెళ్లి లోపలికి ప్రవేశిస్తూంటే సెక్యూరిటీ గార్డుల లోపలికి ఎవరికి అనుమతిలేదని ప్రశ్నించారు.వెంటనే బయట నిలబడ్డాలన్నారు.అదికారులు తాము విద్యాశాఖ అధికారులమని చెప్పడంతో ప్రిన్సిపాల్ అనుమతి పొందిన తరువాత లోపలికి పంపిస్తామని చెప్పారు.అతని పర్మిషన్ వచ్చేవరకు వేచి చూశారు.అరగంట తరువాత లోపలికి వెళ్లేందుకు అనుమతించారు. అప్పటిలోగా తరగతుల్లో విద్యార్థులను ఎక్కడిక్కడ సర్ది తనిఖీలు చేసేందుకు పంపారు.వసతి గృహాలకు తాళాలు వేశారు.వార్డెన్ లేరంటూ ఆహార పదార్థాలు ముట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.గ్రేటర్‌లోని కూకట్‌పల్లి, మియాపూర్, షేక్‌పేట, రాజేంద్రనగర్, మీర్‌పేట, బాలాపూర్, ఎల్‌బినగర్, దిల్‌షుక్‌నగర్, బోడుప్పల్ ప్రాంతాల్లో కార్పొరేట్ కళాశాలు ఉన్నాయి.వీటిలో ఎక్కువమంది వసతి గృహాల్లో విద్యార్థులే అధికంగా ఉన్నారు.వారికి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు రూ.90వేలు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రూ.లక్ష చొప్పన వసూలు చేస్తున్నారు.ఇప్పటికే సిలబస్ పూర్తికావడంతో ఫీజుల కూడా పూర్తిగా చెల్లించాలని తల్లిదండ్రులకు సెల్‌పోన్ల ద్వారా సమాచారం తెలుపుతున్నారు.బ్యాలెన్స్ ఉంటే డిసెంబర్ చివరి వారంలోగా కట్టాలని హెచ్చరిస్తున్నట్లు సమాచారం. ఒక పక్క సమయానికి మించిన చదువులు,వేళకు అందని ఆహారం,మరోపక్క ఫీజులు వేధింపులతో విద్యార్థులు నరకం యాతన పడుతున్నారు.ఇంటర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 28నుంచి ప్రారంభం కావడంతో విద్యార్థులకు విశ్రాంతి ఇవ్వకుండా ట్యూటర్లును నియమించి క్షణ క్షణ నిఘా పెట్టారు.రోజు వారీగా టెస్టులు నిర్వహిస్తూ తక్కువ మార్కులు వచ్చిన వారిని చులకనగా చూస్తూ మెడిసిన్,ఇంజనీరింగ్,ఐఐటిలో ఉత్తమ ర్యాంకులు సాధించలేరని పేర్కొంటున్నారు.కళాశాల యాజమాన్యంపై విద్యార్థిసంఘాలకు ఫిర్యాదు చేస్తే సహించేదిలేదని మండిపడుతున్నారు.

సాయిదీప్తి ఆత్మహత్య కేసులో ప్రిన్సిపాల్‌సహా మరో ఇద్దరు అరెస్టు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: హన్‌మాన్ పేటలోని జ్యోతి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాయిదీప్తి ఫీజు చెల్లించాలని అందరి ముందు అవమానించడంతో సాయిదీప్తి ఆత్మహత్య చేసుకోవడంతో సాయిదీప్తి మృతికి కారకులైన ప్రిన్సిపాల్‌తోపాటు మరో ఇద్దరిని మల్కాజిగిరి పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ కొమురయ్య వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ఫీజు చెల్లించలేదని సాయిదీప్తి మృతికి కారణమైన జ్యోతి హైస్కూల్ ప్రిన్సిపాల్ గాట్ల లక్ష్మి (46), 9వ తరగతి క్లాస్‌టీచర్ అరెపల్లి సత్యనారాయణరాజు 30, జ్యోతి హైస్కూల్ క్యాషియర్ షేక్ షాదీజా (31)ను శుక్రవారం మల్కాజిగిరి పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. సాయిదీప్తి మృతికి కారకులైన ఈ ముగ్గురిపై ఐపిసి 305, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ కొమురయ్య తెలిపారు. మల్కాజిగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పాఠశాల ముందు ఆందోళన చేస్తున్న టిడిపి నేతలు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల నాయకులు

హన్‌మాన్‌పేట పాఠశాల వద్ద తీవ్ర ఉద్రిక్తత

బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

పాఠశాల యాజమాన్యం అందరి విద్యార్థుల ముందు ఫీజు చెల్లించలేదని అవమానించడంతో 9వ తరగతి చదువుతున్న సాయిదీప్తి ఆత్మహత్య చేసుకోవడంలో శుక్రవారం పాఠశాల ముందు పలుపార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల ముందు ఆందోళన నిర్వహించారు. సాయిదీప్తి మృతికి కారకులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి, సిపిఎం విద్యార్థి సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒకవైపు పేద విద్యార్థులకోసం పాటుపడుతుంటే ప్రైవేట్ పాఠశాలలు ఫీజులకోసం పేద విద్యార్థుల ప్రాణాలు తీస్తున్నాయన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న సాయిదీప్తి యాజమాన్యం వేధింపులవల్ల ఫీజు కట్టలేక మనస్తాపం చెంది అత్మహత్య చేసుకుందన్నారు. సాయిదీప్తి మృతికి కారకులైన ప్రిన్సిపాల్, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలన్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. సాయిదీప్తి మృతదేహాన్ని పాఠశాల వద్దకు తీసుకువచ్చి ఆందోళన నిర్వహిద్దమనుకున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పలు పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు.

మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి: సర్వే

సాయిదీప్తి మృతికి కారకులైన జ్యోతి హైస్కూల్ పాఠశాల యాజమాన్యంతో మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ కొమురయ్య కుమ్మక్కైయారని, సాయిదీప్తి కేసులో సిఐ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సిఐపై చర్యలు తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యానికి సహకరిస్తున్నాడని సర్వే పేర్కొన్నారు. సాయిదీప్తి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం కేసు వివరాలను సిఐతో మాట్లాడడానికి ప్రయత్నించగా సిఐ కొమురయ్య నిర్లక్ష్యంగా మాట్లాడారని, పాఠశాల యాజమాన్యానికి మద్ధతుగా మాట్లాడుతున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి సిఐ కొమురయ్యపై మల్కాజిగిరి ఎసిపి, డిసిపిలకు కేంద్ర మాజీ మంత్రి సర్వే ఫిర్యాదు చేశారు. సిఐ వైఖరిపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు న్యాయం చేయాల్సిన సిఐ కేసును తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నాడని సర్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. కేంద్ర మాజీ మంత్రి సర్వే వెంట పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్‌తోపాటు పలువురు నాయకులున్నారు.

మెట్రో ముందడుగు

హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: నగరవాసులకు అందుబాటులోకి వచ్చిన మెట్రో..మరికొన్ని మార్గాల్లో ఎప్పుడు ప్రారంభమవుతుందని నగరవాసులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. రవాణా ఆధారిత అభివృద్ధి అనే సరికొత్త నినాదంతో చేపట్టిన మెట్రో ప్రాజెక్టు ఏడాది నవంబర్‌లోనే పూర్తికానుంది. మూడు విడతల్లో పూర్తి చేసేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. ఆదిశగా అమీర్‌పేట-ఎల్బీనగర్, అమీర్‌పేట-హైటెక్‌సిటీ మార్గంలో నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి. 72కి.మీ మెట్రో దశలో ఇప్పటికే నాగోల్-అమీర్‌పేట-మియాపూర్ 30కి.మీమార్గంలో మెట్రో రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నాయి. మిగిలిన 42 కిమీల మార్గాన్ని మూడు విడతల్లో పూర్తిచేసేలా పనులను నిర్వహిస్తున్నారు.అమీర్‌పేట-శిల్పారామం మార్గలో జూన్ నాటికి మెట్రో పరుగులు పెట్టేలా పనులు జరుగుతున్నాయి. జూన్ నాటికి శిల్పారా మం వరకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు కూడా వచ్చాయి. మెట్రో కారిడార్‌లో అమీర్‌పేట-హైటెక్‌సిటీ మార్గాన్ని అత్యం త కీలకంగా భావిస్తున్నారు. నాగోల్ నుంచి హైటెక్ సిటీ వరకు ప్రతిపాదించిన కారిడార్-3లో ఇప్పటికే అమీర్‌పేట వరకు మెట్రో రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. నగర నలుమూలల నుంచి హైటెక్‌సిటీకి వెళ్లే ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో అందరి దృష్టి ఈ మార్గంపైనే ఉంది. ఇక్కడ పనులు కోసం ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఎదుచూస్తున్నారు.ఈ మార్గంలో పునాదులు, స్తంబాల పనులు పూర్తయ్యాయి. స్పాన్ పనులు కొన్ని చోట్ల మిగిలా యి. కారిడార్-1 మియాపూర్-ఎల్బీనగర్‌లో 29 కిమీ ఉన్న ఈ మార్గంలో ఇప్పటికే మియాపూర్ నుంచి అమీర్‌పేట వరకు 13కి.మీ మేర మెట్రో రైలు రాకపోకలు కొనసాగుతున్నాయి. మిగిలిన 16కి.మీ మార్గంలో మెట్రో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమీర్‌పేట నుంచి ఎల్బీనగర్ ఉన్న మార్గాన్ని జూన్ 2న ప్రారంభించాలని నిర్ణయించారు. మెట్రో స్టేషన్లు, ట్రాక్‌ల నిర్మాణంలో విద్యుదీ కరణ పనులు జరుగుతున్నాయి. మార్చిలో ట్రాక్, విద్యుదీక రణ పనులు పూర్తిచేసి ఈ మార్గంలో టెస్ట్ రన్ చేయనున్నారు. ఆ తర్వాత ఏప్రిల్, మే నెలల్లో ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాత ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు.

వార్త

ధైర్యం అన్నదే అసలైన సంపద.
ధైర్యం కోల్పోయినట్లయితే అన్నీ కోల్పోతాం.

-జేమ్స్ చెర్రీ

నదుల అనుసంధానంతో సస్యశ్యామలం

భారతదేశం నదుల అనుసంధానంతో సాధ్యమైనంతవరకు అన్ని ప్రాంతాలకు సాగు నీరు అందించి సస్యశ్యామలం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తం అవుతున్నది. ఆ మేరకు ఆయా నదుల్లో లభ్యమయ్యే నీరు ఏయే ప్రాంతాలకు ఎక్కడెక్కడ నుంచి తరలించవచ్చో తదితర అంశాలపై సర్వేలు చేయిస్తున్నట్లు కూడా సమాచారం. అయితే గతం లో జరిపిన సర్వేలో నీటి లభ్యత ముఖ్యంగా కరవు కాటకాల్లో ఆయా నదుల పరిస్థితిపై కూడా సమగ్ర వివరాలు సేకరిస్తున్నారు. దేశంలో కొన్ని ప్రాంతాల్లో ఎప్పుడూ అధిక వర్షాలు, వరదలతో అతలాకుతలం అవుతుంటే మరికొన్ని ప్రాంతాలు కరవు కాటకాలతో గుక్కెడు నీటి కోసం అల్లాడిపోతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిపోయినా ఇప్పటికీ దేశంలో వేలాది గ్రామాలకు సాగునీటి సంగతి దేవుడెరుగు కనీసం గుక్కెడు రక్షిత మంచినీరు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నాం. మరొకపక్క కోట్లాది ఎకరాలకు నీరు అందించడమేకాక లక్షలాదిగ్రామాలకు మంచినీటి కరవు తీర్చేందుకు ఉపయోగపడాల్సిన వేలాది టిఎంసిల నీరు నిరుపయోగంగా సముద్రంపాలైపోతున్నది. ఒకే రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో తీవ్ర కరవుతో ప్రజలు అల్లాడుతుంటే అదేరాష్ట్రంలో మరికొన్ని జిల్లాలు గుక్కెడు నీటి కోసం కిలోమీటర్ల కొద్దీ నడవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో కృష్ణా,గోదావరి రెండు జీవన నదులు ప్రవహిస్తున్నా కరవు కాటకాలు ఎదుర్కొంటున్న ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కృష్ణానదిలో వస్తున్న నీటిని వాడుకుంటున్నాం.గోదావరిలో మాత్రం ఇప్పటికీకూడా దాదాపు ఏటా మూడువేల టిఎంసిలకుపైగా నీరు సముద్రంపాలవుతున్నది.అటు తమిళనాడులోకానీ, కర్ణాటకలోకానీ ఇటువంటి పరిస్థితులే ఉన్నాయి. తమిళనాడులో అయితే తాగునీటిపై ఆంక్షలు విధించారు. ముంబాయిలో ముంచెత్తుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో మంచినీటి కోసం కటకటఏర్పడింది. ఈ పరిస్థితి అధిగమించి పొంగిపొర్లే నదులకు అడ్డుకట్టవేసి ఆ నీటిని కరవు ప్రాంతాలకు తరలించాలనే ప్రతిపాదన ఈనాటిదికాదు. నదులను అనుసంధానం చేసి ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల నుంచి కరవు ప్రాంతాలకు తరలించాలనే ప్రతిపాదన దశాబ్దాల క్రితమే మొలకెత్తింది. కానీ అమలులో ఏర్పడే సాధకబాధకాలు దృష్ట్యా అవి ముందుకు అడుగులు పడలేదు. ఈసారి ప్రధాన మంత్రి మోడీ ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నట్లు కూడా చెప్తున్నారు. ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు కింద అరవై నదులను అనుసంధానం చేయాలనినిర్ణయించారు.ఎప్పుడూ జలకళతో ఉండే గంగా, గోదావరి, మహానది తదితర నదులను నీటిలభ్యత తక్కువగా ఉండే నదులతో కలిపి నీటిని తరలించే ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ అనుసంధాన కార్యక్రమం కోసం డ్యామ్‌లు, కాలువలు, నెట్‌వర్క్‌ను పటిష్టంగా నిర్మించి రుతుపవనాలపై ఆధారపడే రైతులకు నీరు అందించే కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నారు. అయితే ఈ నదుల అనుసంధాన కార్యక్రమానికి అనేక అడ్డంకులు, ఇబ్బందులు ఉన్నాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతం ప్రధాన సమస్యగా కన్పిస్తున్నది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహిస్తున్న కెన్,బెత్వా నదులు దాదాపు నాలుగు వందల కిలోమీటర్లకుపైగా పులుల అభయారణ్యం గుండా ప్రవహిస్తున్నాయి. ఈ అభయారణ్యంలో దాదాపు ఏడు శాతంఅడవిని తొలగించి డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.అయితే దాదాపురెండువేల కుటుంబాలను తరలించాల్సి వస్తున్నది. ఇక పార్, తాపీ నదులను నర్మదాతో, దమన్‌గంగాను పింజల్‌తో అనుసంధానం చేసే ప్రాజెక్టుపై ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. వాస్తవానికి నదుల అనుసంధానం ప్రాజెక్టును 2002లో ప్రతిపాదించినా రాష్ట్రాల మధ్య విభేదాలు రావడంతో అనుమతులు నిలిచిపోయాయి.దీంతో ప్రాజెక్టు అటకెక్కిందని చెప్పొచ్చు. అయితే ఈసారి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బిజెపి అధికారంలోఉన్న ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టు పనులకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. దీనికితోడు మొదటిదశ అనుమతులకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అటవీ అనుమతులను దాటించగలిగితే చాలా వరకు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పొచ్చు. కెన్ నదిఅనుసంధానం కోసం నిర్మించతలపెట్టిన డ్యామ్ డెబ్బై ఏడు మీటర్ల ఎత్తున రెండు కిలోమీటర్ల పొడవు ఉండటంతో తొమ్మిదివేల హెక్టార్లకు ముంపునకు గురవుతున్నది. ఇందులో అధిక శాతం అడవి భూభాగమే. ఈ అభయారణ్యంలో పులులు,అడవి పందులు తదితర వన్యప్రాణులు అధికంగానే ఉన్నా యి. దీంతో ఈ డ్యామ్ నిర్మిస్తే పర్యావరణానికి ముప్పు కలగడమేకాక వన్యప్రాణులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుం దని పర్యావరణ ప్రేమికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా రు. ప్రపంచవారసత్వ ప్రదేశంగా యునెస్కో గుర్తించిన మధ్యప్రదేశ్‌లోని ఖజురహో ఆలయం కూడా అక్కడికి చేరువలో ఉండటంతో మరొక ఆటంకంగా కన్పిస్తున్నది. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక భద్రత తీసుకుంటున్నట్లు చెప్తున్నారు. మధ్యభారత దేశంలోని పెద్దగా నీటి ప్రవాహంలేని బెత్వా నదిని అనుసంధానం చేసేందుకు రూపకల్పన చేస్తున్నారు. అయితే ఈ అనుసంధాన కార్యక్రమం దేశమంతటావిస్తరించాలంటే అనేక ఇబ్బందులున్నాయి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని నదుల విషయంలో మోకాలడ్డే అవకాశాలున్నాయి. తమ నీరును ఇతరప్రాంతాలకు తీసుకుపోయేందుకు స్థానిక ప్రజలు కూడా కొంతవిముఖత వ్యక్తం చేసే పరిస్థితులున్నాయి. ఏదిఏమైనా అరవై నదుల అనుసంధానం పూర్తి అయితే దేశంలో కరవు రక్కసిని పారద్రోలవచ్చు.

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సాధికారత కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి ఈ న్యూ ఇండియా బడ్జెట్ దోహదం చేస్తుంది.



అమిత్ షా

బిజెపి చీఫ్

ఆర్థిక వృద్ధి నెమ్మదించడం, ప్రైవేటు పెట్టుబడులు తగ్గిపోవడం, వ్యవసాయ సంక్షోభం ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు.



సి.రంగరాజన్

ప్రముఖ ఆర్థికవేత్త

ప్రజావాక్కు

ధనం పెరిగినా దారిద్ర్యం అంతే

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఆక్స్‌ఫామ్ సంస్థ ప్రపంచంలోని 82 శాతం సందప ఒక శాతం జనాభా చేతుల్లోనే పోగవుతున్నదని స్పష్టం చేసింది. ఈ సంపద కేంద్రీకరణ 2010 నుంచి వేగంగా పెరుగుతున్నదని, కోటీశ్వరుల సంపదలో 13 శాతం పెరుగుదల ఉండగా, కార్మికుని నెల జీతంలో మాత్రం రెండు శాతం మాత్రమే పెరుగుదల ఉన్నదని ఆక్స్‌ఫామ్ వాపోయింది.ఈ సర్వే ప్రకారం 58శాతం సంపద ఒక శాతం చేతు ల్లోనే ఉన్నది. దేశంలోనూ 73శాతం సంపద 17శాతంమంది వద్దనే పోగైఉన్నది.మరిఇప్పటికీ దారిద్ర్యరేఖకుదిగువన కోట్లాది మంది ఉన్నారు. ధనికుల శాతంలో మన వారున్నా రని గర్వపడాలా, లేక కనీసం తిండికి కూడా గతిలేని వారున్నారని బాధపడలా?

-జి.అశోక్,గోదూర్,జగిత్యాలజిల్లా

బదిలీలు వివాదాస్పదం

ఐ.ఎ.ఎస్‌ల బదిలీలు వివాదాస్పదమయ్యాయి. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన అఖిలభారత సర్వీసు అధికారుల బదిలీలలో చాలా మందికి అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తమవుతున్నది. మరీ ముఖ్యంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల బదిలీలలో నిబంధనలు పాటించలేదనే విమర్శలున్నాయి. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులను బదిలీ చేసే అధికారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మాత్రమే ఉందనేది తెలిసిందే. అయితే మొన్న జరిగిన బదిలీలలో ఒక ప్రభుత్వ సలహాదారు రాజ్యాంగేతర శక్తిగా పనిచేసినట్లు బహిరంగంగానే చెప్పకుంటున్నారు. సీనియారిటీ ప్రాతిపదికన ప్రధాన కార్యదర్శి నియామకం జరగని పక్షంలో ప్రభుత్వం అపఖ్యాతిపాలయ్యే ప్రమాదముంది.

-తస్లీమ్ సుల్తానా,హైదరాబాద్

మద్యాన్ని నిషేధించాలి

గాంధీజీ దేశ శ్రేయస్సు కోసం ప్రతిపాదించిన అత్యంత గొప్ప పథకంమద్యనిషేధం.మద్యం మత్తులోమనిషి నైతికంగాపతనంచెందుతాడు.ఇలా ప్రతివ్యక్తి పతనమైతే సమాజం పతమవుతుంది. దానితో దేశం కూడా అథఃపాతాళానికి అణగదొక్కబడుతుంది.మనుషుల ఆరోగ్యాన్ని చెడగొట్టి, కుటుంబాన్ని అవస్థలపాలు చేసి సమాజాన్ని పాడు చేసే ఇలాంటి వ్యసనాలకు మనుషులు దూరంగా ఉండాలి. గాంధీజీ కూడా మద్యపానం సమాజానికి చీడపురుగు అని భావించి మద్యనిషేధం అమలుకు కృషి చేశారు.

-ఉద్దెమర్రి విమలమ్మ,సైనిక్‌పూరి, హైదరాబాద్

ఉద్యోగ ఖాళీలను పూరించండి

ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ, మరణాలతో వేలాదిగా ఖాళీలు ఏర్పడ్డాయి.తదనుగుణంగా నియామకాలుజరగక ఒక్కో ఉద్యోగి రెండు, మూడు కుర్చీలకు పనిచేయాల్సిన పరిస్థితి. ప్రభుత్వం పారదర్శకపాలన సాగించాలని అధికారులను ఆదేశిస్తుంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరతతో కక్షిదారులు వారాలు, నెలల తిరుగుతున్నా పనులు జరగటం లేదు. పనిత్వరగా జరగాలంటే చేయి తడపనిదే ముందుకు సాగడం లేదు. అవినీతి అంతమొందించాలని సచివాలయస్థాయిలో ఫిర్యాదు నమోదుకు ఫోన్‌చేస్తున్నా అరకొర స్పందనే!

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

గ్రామాల్లో అమలుకాని స్వచ్ఛభారత్

గ్రామాలలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగాఉంది.గ్రామాల్లో స్వచ్ఛ భారత్ అనేది ఏ కోశాన అమలు కావడంలేదు. పారిశుద్ధ్య సమస్యలు అధికంగా ఉండటంవల్ల జంతువులు ఎక్కడపడితే అక్కడ తిరుగుతున్నాయి. పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాయి. వీటి ద్వారా మనుషులకు రోగాలుసంభవిస్తున్నాయి.పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పీల్చే గాలి కూడా కలుషితమవుతుంది. ప్రభుత్వం తక్షణమేగ్రామాల్లో స్వచ్ఛభారత్‌నుఅమలు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

తెలంగాణకు బడ్జెట్ మొండిచెయ్యి

2018-19 ఆర్థికసంవత్సరానికి రూ. 24 లక్షల 42వేల 213 కోట్ల అంచనాలతో వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించారు.విద్య,వైద్యరంగాలకు సెస్ నాలుగు శాతం పెంచారు. ఉద్యోగులను మాత్రం తీవ నిరాశకు గురి చేశారు. వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిలో మార్పు చేయకుండా గత సంవత్సరంలాగే కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ బడ్జెట్ మొండిచెయ్యి చూపింది.

- కామిడి సతీష్‌రెడ్డి, పరకాల, వరంగల్‌జిల్లా

ఇవా పాఠశాల వార్షికోత్సవాలు?

ఒకప్పుడు పాఠశాలల్లోవార్షికోత్సవాలు అంటే ఆఊరంతా సంబరపడేవారు. వార్షికోత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిపేవారు. ఈరోజులలో అతి తక్కువ ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవాలు జరుపుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రతి ఏడు జరుపుతున్నారు. కానీ ఈ వార్షికోత్సవాలు జరిపే పాఠశాలలు సినిమా పాటల డాన్సులకే పరిమితం చేస్తున్నారు.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

పెరుగుతున్న నేరాలు వీగిపోతున్న కేసులు

దామెర్ల సాయిబాబ

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సభ్యతా,సంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి.కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోనిపిస్తున్నది. ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నది. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులు,హత్యలు, అత్యాచారాలు సభ్య సమాజం తలవంచుకునేలా ఉన్నాయి.గత రెండువారాలుగా తెలుగు రాష్ట్రాల్లో జరిగిన సంఘటనలు ఒక్కసారిగా ఉలిక్కిపరుస్తున్నాయి. ఏమిటిది? ఈ దారుణాలను నిరోధించలేరా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంత మంది బలికావాలి? తదితర ప్రశ్నలకు జవాబులు లేకుండాపోతున్నాయి. మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో ప్రవర్తిస్తూ గడ్డిపరకను పొలంనుంచి పీకి వేసి నట్లు అతి కిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకు, కన్ను, కాలుకు కాలు అనే ఆటవిక న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. మొన్న నల్గొండ జిల్లా మున్సిపల్ ఛైర్మన్ భర్త శ్రీనివాస్‌ను చిన్న తగాదాతో మట్టుపెట్టారని పోలీసువర్గాలే చెబుతున్నాయి. మిర్చి బండివద్ద ఏర్పడిన వివాదం క్షణికావేశాలకులోనై హత్యకు దారితీసిందని పోలీసు అంటున్నారు. అయితే అదేమికాదని ఒక వ్యూహం ప్రకారమే ఈ హత్య జరిగిందని ఆయన భార్య ఆరోపిస్తున్నది. స్థానిక పోలీసులు కాకుండా సిబిఐ విచారిస్తే నిజానిజాలు బయటికి వస్తాయని ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.. ఆ తర్వాత అదే జిల్లాలో జరిగిన హత్య వివాహేతర సంబంధం కార ణంగా జరిగిందని చెప్తున్నారు. ఇక హైదరాబాద్ నగర శివారులో కూకట్‌పల్లిలో భార్యను, కన్నబిడ్డను, అత్తను రాక్షసుడిగా మారిన భర్త అత్యంత కిరాతకంగా మట్టుపెట్టాడు.ఒకరి తర్వాత ఒకరిని నిర్దాక్షిణ్యంగా హతమార్చాడు. ఆ తర్వాత గచ్చిబౌలి ప్రాంతంలో ఒక మహిళను ముక్కలు ముక్కలు నరికి సంచిలో మూటకట్టి పడవేశారు. చనిపోయింది ఎవరో తెలుసుకోవడం కూడా పోలీసులకు సవాల్‌గా మారుతున్నది. ఇక దేవరకొండకు చెందినఅనూష అనే గిరిజన యువతిని బండ రాళ్లతో కొట్టిచంపిన సంఘటన కలకలంరేపింది. ఉద్యోగాన్వేషణలో ఉన్నఇంజనీరింగ్ పట్టభద్రురాలైన ఆ యువతిని హైదరాబాద్ కు రప్పించి అత్యంత కిరాతకంగా ప్రాణం తీశారు. నిరుపేదరాలైన ఆమె తల్లిచేతుల కష్టంపై పోషించి విద్యాబుద్ధులు చెప్పించింది. చేతికి అంది వస్తుందనుకుంటూ వివాహం చేయాలనే ప్రయత్నాల్లో ఉండగానే ఈ దారుణం జరిగింది. తాజాగా మూడు నెలల చిన్నారి తలను నరికి గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంటి భవనంపై పడేశారు. హైదరాబాద్ నగర శివారులో ఉప్పల్ ప్రాంతంలో ఒక ఇంటిపై మూడు నెలల చిన్నారి తలపడి ఉండటం స్థానికుల్లో భయాందోళనలు కలిగించాయి. క్షుద్రపూజల కోసం పాపను బలిఇచ్చి ఉంటారనే అను మానాలు కూడా వ్యక్తమ వుతున్నాయి. ఇక హైదరాబాద్‌లో ఫేస్ బుక్‌లో పరిచయం అయిన యువతిని మాయమాటలతో సినిమా హాల్‌కు రప్పించి థియేటర్ లోనే అత్యాచారానికి ఒడిగట్టిన దారుణ సంఘటన నిన్న గురువారం వెలుగు చూసింది.ఆ యువతి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో పోలీ సులు రంగప్రవేశం చేసి నిందితుడ్ని అరెస్టుచేశారు.తాజాగా శుక్రవారం నెల్లూరులో భార్యపై కరిముల్లా అనేవ్యక్తి అతని భార్యపై యాసిడ్ దాడి చేసాడు.ఆమె ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. మొన్న విశాఖపట్నంలో బహిరంగంగానే ఒక వ్యక్తిని హత్యచేశారు. గత ఏడాది కడప జిల్లా పొద్దుటూరులో జరిగిన హత్య ఇప్పటికీ మరిచిపోలేక పోతున్నారు. న్యాయస్థానానికి పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరం లో ఒక వ్యక్తిని కిందపడవేసి మరికొందరు కదలకుండా పట్టుకోగా ఇంకొక వ్యక్తిగొడ్డలితో చనిపో యేవరకునరికి తాపీగా నడుచుకుం టూపోయాడు. వందలాదిమంది చూస్తుండగా అటూ ఇటూట్రాఫిక్ ఆగిఉన్న సమయంలో ఈ సంఘ టన జరిగితే ఏ ఒక్కరు కూడా ఆపే ప్రయత్నం చేయకపోగా సెల్ ఫోన్‌లో వీడియోలు తీశారు. ఇక మహిళలపై వేధింపులకు అంతులే కుండాపోతున్నది.చాలా వరకు పోలీసు స్టేషన్‌కే రావడం లేదు.

అధిక శాతం కేసులు వీగిపోతున్నాయి. ఇందుకు కారణం దర్యాప్తులు, విచారణల్లో జరుగుతున్న జాప్యం ఒక కారణం కాగా, అవినీతి, ఆశ్రితపక్షపాతం,రాజకీయ జోక్యం కూడా ఇంకో కారణంగా చెప్పొచ్చు. విజయవాడలో జరిగిన ఆయేశా కేసునే తీసుకుందాం. హాస్టల్లోనే మానభంగం చేసి హత్య చేశారు. అప్పుడది పోలీసు శాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంట్లో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంతో అసలు దోషులు ఎవరో ఇప్పటికీ వెలుగు చూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం తాజాగా జోక్యం చేసుకుంది. ఏదిఏమైనా అప్పటి ఆయేశా హత్య, నిన్నటి అనూషహత్య,ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. రక్తాన్ని పంచి పెంచిన బిడ్డ ఇలా అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీర్చగలరు? ఇలా ఎన్ని కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసులదృష్టికి రాని వెలుగు చూడని కేసులు ఎన్నో ఉన్నాయి. ఈ విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతున్నదనేందుకు ఈ సంఘటనలే వెల్లడిస్తున్నాయి.

ఒక్క మాట

ఈ నేరాలు పెరగడానికి కారణం, కారకులను అన్వేషిస్తే ముందుగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది పాలకులనే. నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కూడా కాదనలేని నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారు. ఇక మద్యం విషయంలో పాలకులే పెంచిపోషిస్తున్నారు. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా భావించి ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వమే తాగండి, ప్రభుత్వ ఆదాయ పెంచేందుకు తోడ్పడండి అన్నట్టుగా వ్యవహరిస్తుంది. ఇక ఆ విషయాలు అలా వదిలిపెడితే చట్టాల్లో ఉన్న లోపాలు కూడా నేరస్థుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో కూడా పోలీసులు అంతగా సఫలం కాలేకపోతున్నారు. అధిక శాతం కేసులు వీగిపోతున్నాయి. ఇందుకు కారణం దర్యాప్తులు, విచారణల్లోజరుగుతున్నజాప్యం ఒకకారణంకాగా, అవినీతి, ఆశ్రితపక్షపాతం,రాజకీయ జోక్యం కూడా ఇంకో కారణంగా చెప్పొచ్చు. విజయవాడలో జరిగిన ఆయేషా కేసునే తీసుకుందాం. హాస్టల్లోనే మానభంగం చేసి హత్య చేశారు.అప్పుడది పోలీసుశాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంట్లో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంతో అసలు దోషులు ఎవరో ఇప్పటికీ వెలుగు చూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం తాజాగా జోక్యం చేసుకుంది. ఏదిఏమైనా అప్పటి ఆయేషా హత్య, నిన్నటి అనూషహత్య,ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి. రక్తాన్ని పంచి పెంచిన బిడ్డలు ఇలా అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీర్చగలరు?ఇలా ఎన్నికుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసులదృష్టికి రాని వెలుగు చూడని కేసులు ఎన్నో ఉన్నాయి. ఈ విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతున్నదనేందుకు ఈ సంఘటనలే వెల్లడిస్తున్నాయి.సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యావిధానంలో ఎన్నో మార్పులు చేసుకుం టున్నాం. మన తెలుగురాష్ట్రాలకు చెందిన ఒకరిద్దరుకాదు. వేల సంఖ్యలో ఎంతో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు.ఐటి రంగంలోకానీ, వైద్య ఆరోగ్యరంగంలోకానీ మరెవరికీ తీసిపోని విధంగా తెలుగురాష్ట్రాల గౌరవప్రతిష్టలకు ప్రపంచ పటంలో ప్రత్యేకస్థానాన్ని సంపాదించి పెడుతున్నారు. మరొకపక్క పాశ్చాత్యమోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించి మంచిచెడులను పట్టించుకోకుండా మద్యం, మాదకద్రవ్యాల మత్తులోపడి జోగుతూ ఏంచేస్తున్నారో, దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టు కుమిట్టాడుతున్న యువకుల సంఖ్య కూడా తక్కువేమి కాదు. ఇలాంటి వారే చేయరాని, చేయకూడని పనులు చేస్తూ పతనం అంచుకు చేరుకుంటు న్నారు. అదే జీవితమనే భ్రమలో విహరిస్తూ సభ్యసమాజం తలవంచుకునేలా ప్రవర్తిస్తున్నారు.ఈ విషసంస్కృతి పెరిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామమే. చిన్నచిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకా డటంలేదంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించు కోవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేకచర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి.చట్టంనుంచి తప్పించుకోలేం, ఏళ్లతర బడి జైళ్లో మగ్గాలనే భయం ఉండాలి. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఆర్థిక, రాజకీయ బలం ఉంటే ఎలాంటినేరం నుంచి అయినా తప్పించుకోవచ్చునే నమ్మకం పెరిగిపోతున్నది. దీనికితోడు రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా దృఢ చిత్తంతో వ్యవహరించగల్గిన అధికారులు కరవైపోయారు. రాజకీయ నాయకుల దయాదాక్షిణ్యాలపై కావాల్సిన పోస్టింగ్ తెచ్చుకుంటూ వారి పెదవుల కదలికలకు అను గుణంగా నడుచుకునే ఈ దురదృష్టపు రోజుల్లో ఆ సేవానిరతి, ధైర్యసాహసాలను ఆశించడం పొరపాటే అవుతుంది. ఏదేమైనా ఈ నేరాలను నియంత్రించడంలో త్రికరణ శుద్ధిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. పాలకులు ఉక్కుపాదం మోపితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితులు కన్పించడం లేదు.

ప్రజాప్రతినిధుల పదవులకు విద్యార్హత వద్దా?



రావుల రాజేశం

'యథా రాజా తథాప్రజా' అన్నది పూర్వకాలంసామెత. యథాప్రజాప్రతినిధి తథా అధికారి అన్నది లేటెస్టు నానుడి. రౌతుమంచిగా ఉంటే గుర్రం బాగా పరుగెత్తుతుందట. రౌతు సామెత తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాప్రతినిధులకు వర్తిస్తుంది.అటెండర్ నుండిఐఎఎస్‌దాకా ఉద్యోగం కేడర్‌ను బట్టి క్వాలిఫికేషన్లు ఉన్నాయి. విద్యార్హత, తగిన ఫిజికల్ కండిషన్లు ఉంటేనే ఆయాఉద్యోగాలను ఇస్తున్నారు.కొన్ని ఉద్యోగాలకు రాత పరీక్ష, ఫిజికల్ టెస్టు, ఇంటర్వ్యూ, డెమో వంటి వాటిలో నెగ్గితేనే తాత్కాలిక/ శాశ్వత ఉద్యోగాలను ఇస్తున్నారు.సరే ఉద్యోగస్తులతో పని చేయించుకొనే ప్రజాప్రతిప్రతినిధులు లేదా శాసనకర్తలు చదువు సంధ్యాలేని వారు అయితే వారి మాటలకు విలువ ఉంటుందా? భారత రాజ్యాంగంలో నాలుగు రకాలైన వ్యవస్థలు ఉన్నాయి. అందులో కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, పత్రికావ్యవస్థ అనేవి.ఇందులో ప్రజాప్రతినిధులు లేదా శాసనకర్తలకు ఎక్కడలేని విలువ, మర్యాద ఉంది. అధికారులు, బ్యూరోక్రాట్లు అనబడే కార్యనిర్వ హణవర్గం వారు ప్రజాప్రతినిధుల ఆదేశాలు అమలు చేయాలంటే ప్రజాప్రతినిధులు విద్య అర్హతతోపాటు టెక్నికల్ నాలెడ్జి ఉండటం అత్యవసరం.గ్రామ పంచాయితీలు ప్రథమ పౌరుడు సర్పంచ్. సర్పంచ్ పదవికి కనీసం ఇంటర్ లేదా టెన్త్ చదివిన వారే అర్హు లని చట్టం తెచ్చిన ఎడల గ్రామపంచాయతీపాలనలో ఎంతోప్రగతి సాధిస్తుంది. వార్డుసభ్యులు, సర్పంచ్ ఎమ్‌పిటిసి, ఎం.పి. పి, జెడ్‌పిటిసి, జెడ్‌పి ఛైర్మన్ పదవులకు తప్పకుండా విద్య అర్హత నిబంధనను అమలు చేస్తే లోకల్ బాడీస్ (స్థానికసంస్థలు) శీఘ్రంగా అభివృద్ధిచెందుతాయి. పల్లెలను ప్రగతి చెందేటట్లు చూడాలంటే విద్య అర్హత నిబంధనను అమలు చేయాలి.చదువురాని సర్పంచ్ ఎమ్ పిటిసి,ఎంపిపి, జెడ్‌పిటిసి మాటలను అధికారులు అమలు చేయడం లేదని,వినడం లేదని ప్రజాప్రతినిధులు గ్రామ,మండలజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో గగ్గోలు పెడుతున్నారు.మూడునెలలకు ఒకసారి జరిగే గ్రామ,మండల, మున్సిపల్, జిల్లాపరిషత్ సమావేశాల్లో గౌరవ సభ్యులు వేసిన ప్రశ్నలకు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తగిన విధంగా జవాబులు చెప్పడం లేదని, గౌరవ సభ్యలు బాహాటంగానే లబోదిబోమంటున్నారు. గ్రామ, మండల,జిల్లా, అసెంబ్లీ స్థాయిలో ఎన్నో శాఖల అధికారులు తమ శాఖల గురించి నివేదికలు ఇస్తుంటారు. సాధారణ విషయాలేకాక ఎన్నో టెక్నికల్ సబ్జెక్టులను అధికారులు చెబుతారు. సదరు అధికారికన్న సమానం లేదా ఎక్కువ నాలెడ్జిని ప్రజాప్రతినిధి కలిగిఉంటే మంచిది.లీడర్లకు, ప్రజాప్రతినిధులకు తగిన విషయం పరిజ్ఞానం చదువు లేని ఎడల అధికార గణం పబ్లిక్ సర్వెంట్ మాటలను ఖాతరుచేయరు. ప్రజలనుండి ప్రజల చేత, ప్రజల కోసం, పరిపాలించబడేదే ప్రజాస్వామ్యం అని అబ్రహాంలింకన్ అన్నారు.కొన్నిశాఖల అధికారులు, బ్యూరోక్రాట్స్ తమఆదేశాలు అమలు చేయటం లేదని ఎమ్మెల్యేలు, ఎంపిలు తరచు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా సందర్భాల్లో సదరు ప్రజాప్రతినిధికి తగిన యోగ్యత లేకున్నా పదవిని అధిష్టించడం వల్ల అతనికి తగిన గౌరవ మర్యాదలు దొరకడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో సర్పంచ్ నుండి జెడ్‌పి ఛైర్మన్ దాకా ఆయా పదవులకు ప్రభుత్వం ప్రతినెల గౌరవ వేతనాలు ఇస్తోంది. ఒక సర్పంచి తన ఐదేళ్ల పదవి కాలంలో మూడు లక్షలు, జెడ్‌పి ఛైర్మన్ ముప్పై లక్షలు పొందుతున్నారు.నెలకు యాభైవేల గౌరవ వేతనం పొందే జెడ్‌పి ఛైర్మన్ పదవికి డిగ్రీ పాస్ కావాలనే అర్హతను నిర్ణయిస్తే మంచిది అని ప్రజలు అనుకుంటున్నారు. ఒక శాసన సభ్యుని (మంత్రికాక పోయినా) తన టర్మ్‌లో కనీసం కోటి రూపాయలు, ఒక ఎంపి (మంత్రి కాకపోయినా) 10 కోట్లు సంపాదించే వీలుఉంది.కాని ఎమ్మెల్యే,ఎంపి పదవులకురాష్ట్రపతి, గవర్నర్‌పదవులకు ఉన్నట్లుగా కొన్నియోగ్యతలుండాలి. ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రిఅయ్యే వారికికూడా కొన్ని స్పెషల్ యోగ్యతలు ఉండేటట్లు శాసనాలను రూపొందించి అమలు చేయాలి. దేశం, రాష్ట్రంలో 66శాతంవరకు అక్షరాస్యులు ఉన్నారు. గ్రామ సర్పంచ్ నుండి ఎంపి దాకా ఆయా పదవులకు తగిన విద్యార్హతలు నిర్ణయిస్తే పరిపాలన ప్రజల ముంగిటకు వెళ్తుంది.ప్రభుత్వ పథకాలు సత్ఫలితాలు ఇస్తాయి. గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం వెల్లివిరుస్తుంది. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూ, ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందాలి అంటే ప్రజాప్రతినిధులుగా యోగ్యులైనవారు ఎన్నిక కాబడాలి. ఇప్పుడు న్న వ్యవస్థను పూర్తిగా మార్చాలి.

ఆరోగ్య వైద్య రంగంలో సేవా భారతం

డాక్టర్ బి.రామకృష్ణ

మనం ఇంకా వర్షాధార ఆర్థికంపైనే ఆధారపడి ఉన్నాం. వర్షం లేకుంటే పంటలు లేవు. డబ్బు ఉండదు. అలాగే భారీ వర్షాలైనా పంటలు ఉండవు. డబ్బులు ఉండవు. తగినంత వర్షం ఉంటేనే పంటలు సమృద్ధిగా పండితే ధరలు తగ్గుతాయి. డబ్బులు ఉంటాయి.రైతు దివాళా తీసేముందు ఇవన్నీ అనుభవాలే. స్థూల జాతీయోత్పత్తిలో 13.7 శాతం వ్యవసాయం భాగం పంచుకున్నా, 50శాతంవరకు ఉపాధి కల్పనకు దోహదం చేస్తుంది. దీనికి విరుద్ధంగా వ్యవసాయంవల్ల అమెరికాలో రెండుశాతం వరకే ఉపాధి లభిస్తుంది.దీనికి ముగింపు ఏమిటంటే వ్యవసాయ కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించడమే. బాగా ప్రచారంలో ఉన్న అభిప్రాయానికి విరుద్ధంగా ప్రపంచం మొత్తంమీద వైద్య ఆరోగ్య రంగం మిగతా ఐటిరంగం, చమురు, ఆటోమొబైల్ రంగాల కన్నా పెద్దది. అమెరికా, బ్రిటన్‌దేశాల్లో భారీగా ఉద్యోగాలు కల్పించేది వైద్య ఆరోగ్యరంగమే. ప్రపంచంలోనే అయిదవ అతిపెద్ద ఉద్యోగ కల్పన రంగంగా బ్రిటన్ జాతీయ ఆరోగ్య సర్వీస్ వర్ధిల్లు తోంది. భారత దేశంలోని ప్రతిష్టాత్మక ఉత్పత్తిదారులైన మారుతి సంస్థ నేరుగా 13,500మందికే ఉద్యోగంకల్పిస్తోంది. రూ.66,500 కోట్ల ఆదాయం ఆర్జిస్తోంది.నారాయణ హెల్త్ రూ.1878 కోట్ల ఆదాయంతో15,500మందికి ఉద్యోగాలు సమకూర్చుతోంది.అందువల్ల వైద్య రంగం ఎలాంటి తేడాలేకుండా భారీ సంఖ్యలో ఉద్యోగాలు అగ్రశ్రేణి కంపెనీలకు కల్పిస్తోంది.ముఖ్యంగా నైపుణ్యం అంతగాలేని వారికేకాక కనీస నైపుణ్యం లేని యువకులకు కూడా అవకాశం కల్పిస్తోంది.

మంగళూరులో కొత్తగా పుట్టిన పసికందులను వారి తల్లులను సంరక్షించడానికి '40 డే లేడీస్' పేరున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ ఒక్క 40 రోజుల పనికే వారు రూ. 55000 ఆదాయం ఆర్జించగలుగుతున్నారు. వీరి అర్హత ఏమంటే ఒకసారి వీరు తమకుతాము మాతృత్వాన్ని పొంది ఉండడమే. ఈ ఉద్యోగాలు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అన్ని విధాలా అనుకూలంగా ఉంటాయి. అయితే దేశంలో కాబోయే తల్లులు 10 శాతం మంది మాత్రమే ఈ సర్వీస్‌ను పొందడానికి సిద్ధపడుతున్నారు. కానీ ఇటువంటి ఉద్యోగాలు కొన్ని లక్షలు ఉన్నాయి. ఈ అవకాశాన్ని పెంపొందించుకోవాలంటే స్వల్పకాల శిక్షణ అవసరం. అంతే కాకుండా ప్రొమోట్ చేయడానికి, మోనిటర్ చేయడానికి ఇంటరాక్టివ్ పోర్టల్ అవసరం. సాధారణంగా ప్రతి డాక్టర్ వెనుక నలుగురు నర్సులు, నలుగురు టెక్నీషియన్లు, అయిదుగురు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది ఉండాలి. వీరంతా ప్రాక్టీస్ పెట్టడానికి లైసెన్సు కావాలి. అమెరికా బ్యూరో ఆఫ్ లేబర్‌స్టాటిస్టిక్స్ ప్రకారం వేగంగా అభివృద్ధిచెందుతున్న 20 వృత్తుల్లో 9 ఆరోగ్య భద్రతకు చెందినవే. దురదృష్టవశాత్తు భారతదేశంలో ఆ తొమ్మిది ఆరోగ్య భద్రతకు చెందిన వృత్తుల్లో ఏ ఒక్కదానికి శిక్షణ కానీ, లైసెన్సింగ్ వ్యవస్థ కానీ లేదు. నైపుణ్యం పెంపొందించుకోడానికి చట్టప్రకార వ్యవస్థ ఏర్పాటు కావడం ముఖ్యం. గ్రామీణ పేదలు శిక్షణ పొందాలంటే ఖర్చు అన్నది పెద్దసవాలు. దేశంమొత్తం మీద గృహవైద్యసహాయం లో శిక్షణ ఇచ్చేసామర్థ్యం కలిగిన కనీసం ఐదువేల ఆస్పత్రులు ఉంటాయి. కానీ ఇందులో గ్రామీణ పేద ప్రజలు శిక్షణ పొందడానికి వీలుగా ప్రభుత్వం కానీ దాతలుకానీ గ్రాంట్ల ద్వారా లేదా రుణాల ద్వారా ఆర్థికసాయం అందించవలసి ఉంటుంది. భారతదేశంలో రెండు మిలియన్ నర్సులు అవసరం కాగా మిగతా ప్రపంచానికి 9 మిలియన్ నర్సులు కావలసి వస్తారు. దేశంలో నర్సింగ్ ప్రొఫెషన్ ఆకర్షించే ప్రతిభావంతమైనదికాదు. ఎందుకంటే కెరీర్ ప్రగతి లేదు. అమెరికాలో రోగికి మత్తు ఇచ్చే అనస్థెటిక్ ప్రక్రియల్లో 67 శాతం అనెస్థెటిక్ నర్సులే చేస్తుంటారు. భారతదేశంలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో 20 ఏళ్లుగా పనిచేసే నర్సయినా కనీసం నొప్పిని నివారించే మందునైనా రోగులకు చీటిపై రాయడానికి చట్టపరంగా వీలులేదు. దేశంలో 25 ఏళ్ల వయసున్న ఇంటెన్సిలిస్ట్ నెలకు లక్ష రూపాయలు సులువుగా సంపాదించగలుగుతాడు. ఆరోగ్యభద్రతా సేవలు క్రమబద్ధీకరించడం తప్పనిసరి. ప్రపంచబ్యాంకు అంచనాల ప్రకారం ప్రపంచం మొత్తం మీద గత 13 ఏళ్లుగా 80.2 మిలియన్ హెల్త్ వర్కర్లకు డిమాండ్ ఉంటోంది. సంపన్న దేశాల్లో హెల్త్‌కేర్ ఉద్యోగాలు అంత ఆకర్షణీయమైనవి కావు. అందువల్ల గ్రామీణ యువతనే డాక్టర్లుగా నర్సులుగా పారామెడిక్స్‌గా తయారు చేయడానికి మనం శిక్షణ ఇవ్వాలి. క్యూబాకు చెందిన 45వేల డాక్టర్లు, నర్సులు మధ్య అమెరికాలో పనిచేస్తూ ఏటా ఎనిమిది బిలియన్ డాలర్లకు పైగా ఆర్జిస్తున్నారు. ఫిలిప్పైన్స్ 1,50,000నర్సులు, 18 వేల ఫిజిషియన్ల నుంచి 29.7 బిలియన్ డాలర్లను పొందగలుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా అవసరాలకు తగినట్టు 5మిలియన్ డాక్టర్లు, నర్సులు, పారామెడిక్స్‌కు శిక్షణ ఇవ్వడానికి 600 జిల్లా ఆస్పత్రుల ను మెడికల్ నర్సింగ్, పారామెడికల్ స్కూళ్లుగా మార్పు చేయాలి. వీరు ప్రతి సంవత్సరం కొంత వ్యవధిలో 100 బిలియన్ డాలర్ల విలువైన విదేశీ కరెన్సీని చెల్లించగలుగుతారు. ఆధునిక వైద్యపాఠశా లలను నిర్మించాలంటే రూ. 400 కోట్ల కన్నా ఎక్కువ వ్యయం కావు. అమెరికా దేశం కోసం డాక్టర్లకు శిక్షణ ఇవ్వడానికి కరేబియన్ రీజియన్‌లో 35 మెడికల్ స్కూళ్లు నడుస్తున్నాయి. ఈ మెడికల్ స్కూళ్లు షాపింగ్‌మాల్స్‌లో 50వేల చదరపు అడుగుల అద్దెస్థలంలో ఉంటున్నాయి. అక్కడ బోధించేవారిలో ఎక్కువ మంది భారతీయులే కావడం విశేషం.నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో60 జిల్లా ఆస్పత్రులను 50 కోట్ల పెట్టుబడితో మెడికల్ స్కూళ్లుగా మార్పు చేసి డాక్టర్లు, నర్సులు, పారామెడిక్స్‌కు శిక్షణ ఇవ్వవచ్చు. అయితే అమెరికా, బ్రిటన్, ఎంట్రెన్స్‌పరీక్షల్లో ఉత్తీర్ణత పొందడానికి ప్రాథమికంగా శిక్షణ పొందవలసి ఉంటుంది. ఈ నేపథ్యంలో పేద కుటుంబాలకు చెందిన వారికి డాక్టర్లుగా శిక్షణ ఇవ్వడం అవసరం. దురదృష్టవశాత్తు భారతీయ వైద్యవిద్య మేధావుల వ్యవహారంగా తయారయింది. పాశ్చాత్యదేశాల మార్కెట్‌ను అధిగమించేలా సమాంతర వైద్య విద్యను సృష్టిస్తూ ఎక్కువ నాణ్యత, సమర్థత కలిగిన వైద్యవిద్యను ప్రదర్శించవచ్చు.అదే సమయంలో మన గ్రామీణ ఆర్థిక స్థితిని బాగా ప్రభావితం చేయవచ్చు. చైనా ఏ విధంగా తయారు చేస్తుందో అదే రీతిలో ప్రపంచానికి సేవా ఉత్పాదక రంగంగా భారత్‌ను రూపొందించవలసి ఉంది.విదేశీ హెల్త్ వర్కర్లకు మిగతా ప్రొఫెషన్స్‌కన్నా వేతనం ఎక్కువ. కేమన్ దీవుల్లోని ఆస్పత్రి లో పనిచేసే 24 ఏళ్ల కేరళ నర్సు ఇటీవలనే తన తల్లిదండ్రులను డిస్నీలాండ్‌కు హాలీడేటూర్‌లో తీసుకెళ్లడం గమనించవలసిన విషయం.రెండు మిలియన్ పడకలుకన్నా ఎక్కువగా ఉన్న భారతదేశంలో ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన హెల్త్ వర్కర్లుగా సులువుగా శిక్షణ ఇవ్వవచ్చు. అయితే వైద్యవిద్యలోనూ, నర్సింగ్ ఎడ్యుకేషన్‌లోనూ ప్రస్తుతం ఉన్న విధానాలను కొంచెం మార్పు చేయకతప్పదు. మేక్ ఇన్ ఇండియా మాదిరిగానే 'సెర్వెడ్ బై ఇండియన్స్' అన్నది మన నినాదం కావాలి. పారిశ్రామిక విప్లవాన్ని మనం కోల్పోయాం. కానీ ఆరోగ్యభద్రత విప్లవాన్ని మనం విడిచి పెట్టకూడదు. దీనికి ధనం అవసరం లేదు. దయ,కనికరం ఉన్న యువత అవసరం. అటువంటి యువశక్తి మనకు పుష్కలంగా ఉంది.

రెండు వేల గ్రామాలలో రూ. 6 వేల కోట్ల

ఉపాధి బిల్లుల పంపిణీ



మీడియాతో మాట్లాడుతున్న చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్

- ఏప్రిల్ నుంచి అందుబాటులోకి 24 పేమెంట్ పోస్టాఫీసు బ్యాంకులు
- పాస్‌పోర్టు కేంద్రాలు ఏర్పాటు
- ప్రజల్లోనికి తపాలా జీవితబీమా పాలసీలు
- చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ సుబ్రమణియన్

బొబ్బిలి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: రాష్ట్రంలో రెండు వేల గ్రామాల పరిధిలో 60 లక్షల మంది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డుదారులకు ఆరు వేల కోట్ల రూపాయలను పోస్టాఫీసుల ద్వారా చెల్లింపులు జరిపినట్లు ఏపీ సర్కిల చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కె.సుబ్రమణియన్ తెలిపారు. శుక్రవారం బొబ్బిలి పట్టణంలో మొదటి సారిగా తపాలాశాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి తపాలా శాఖ నిర్వహిస్తున్న పలు పథకాలపై నిర్వహించిన రోడ్డు షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీసూర్య రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 40 లక్షల మంది జాబ్‌కార్డుదారులకు సంబంధించిన 18 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 120 పోస్టాఫీసులకు భవనాల నిర్మించేందుకు గాను స్థలాలు సిద్ధంగా ఉన్నాయని, వాటికి ప్రభుత్వ పరంగా నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. సంబంధిత ఎంపీలు ఇందుకోసం కృషి చేయాలన్నారు. ప్రతీ ఇంటికి తపాలా బీమా పథకాలు, ఇతరత్రా పథకాలు చేరాలన్న లక్ష్యంతో ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తపాలా శాఖ ద్వారా ప్రజలకు వినూత్నమైన సేవలందిస్తున్నామన్నారు. ఏప్రిల్ నుంచి 24 పేమెంట్ పోస్టాఫీసు బ్యాంకుల సేవలు ప్రారంభమవుతాయన్నారు. కర్నూలు, తిరుపతి, నెల్లూరు, కడపలలో పాస్‌పోర్టు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అనంతపురం, చిత్తూరు, ఒంగోలు, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, రాజమండ్రిలలో త్వరలో పాస్‌పోర్టు సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. స్పోర్ట్స్ కోటాలో 32 పోస్టులను ఇటీవల భర్తీ చేశామని, అలాగే 130 పోస్టల్ అసిస్టెంట్ పోస్టులను కూడా భర్తీ చేశామన్నారు. రాష్ట్రంలో గల 570 పోస్టాఫీసులలో ఆధార్ అప్‌డేటింగ్‌తో పాటు, ఆధార్ జారీ సేవలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని రకాల బ్యాంకులకు చెందిన ఏటీఎం కార్డులను వినియోగించుకునే వీలుగా 67 ఏటీఎంలను ఏర్పాటు చేశామన్నారు. దేశవ్యాప్తంగా మొట్టమొదటి సారిగా పోస్టాఫీసులను ఆధునీకరించిన ఘనత మన రాష్ట్రానికి దక్కుతుందన్నారు. తపాలా బీమా పథకాలతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను తమ సిబ్బంది ద్వారా విస్తృతస్థాయిలో ప్రచారం గావిస్తున్నామన్నారు. ఇతర బీమా సంస్థల కన్నా తపాలా శాఖ బీమా పాలసీలకు 40 శాతం వరకు అదనంగా లాభాలను ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబరు 8 నుంచి ఇంతవరకు పార్వతీపురం డివిజన్‌లో 1800 పాలసీలను విక్రయించి మొదటి ప్రీమియం కింద 1.55 కోట్ల రూపాయలను వసూలు చేసి రికార్డు సృష్టించారని చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ తెలిపారు. ఆయన వెంట పార్వతీపురం పోస్టల్ సూపరింటెండెంట్ జనపాల ప్రసాదబాబు ఉన్నారు.

ఆధార్‌వల్ల ఎన్నో ప్రయోజనాలు

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఉంగుటూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: మన దేశంలో ఆధార్‌కార్డు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడు స్పష్టం చేసారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలీస్‌స్టేషన్,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం శిలాఫలకాలను శుక్రవారం సాయంత్రం స్వర్ణ భారత్‌ట్రస్ట్ ఆవరణలో ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వెంకయ్య నాయుడు ప్రసంగిస్తూ మన దేశంలో ఆధార్‌ను సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయటం వల్ల అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించేందుకు మార్గం సగమం అయ్యిందన్నారు. అదేవిధంగా సంక్షేమపథకాల్లో అనర్హులను గుర్తించటానికి వీలు కలుగుతుందన్నారు. దేశంలోని ప్రతివ్యక్తి పూర్తి వివరాలు ఆధార్‌తో అనుసంధానం చేయటం వల్ల పలు అక్రమాలను నివారించవచ్చన్నారు. ఆధార్ ద్వారా నేరస్తులను గుర్తిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో పోలీస్‌స్టేషన్, పిహెచ్‌సిలు ఏర్పాటుచేయాలని సియం చంద్రబాబును కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన పోలీస్‌స్టేషన్‌కు రూ.2.20 కోట్లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి రూ.1.24కోట్లు నిదులు మంజూరుచేసినట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లాను అభివృద్ధి చేస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతంను ఉపరాష్ట్రపతి ఈసందర్భంగా అభినందించారు.

ఆత్కూరు గ్రామ అభివృద్ధిపై కలెక్టర్ రూపొందించిన అభివృద్ధి పథంలో ఆత్కూరు పుస్తకాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మంత్రులు కామినేని శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, విజయవాడ సిపి గౌతమ్ సవాంగ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లేరులో విదేశీపక్షుల కోలాహలం

(కొల్లేటి నుంచి ఘంటా విజయకుమార్)

సెలికాన్ ఫెస్టివల్‌కా అన్నట్లు భారీగా తరలివస్తున్న పక్షులు


కొల్లేటికి వచ్చిన విదేశీపక్షులు

కొల్లేరు (నందిగామ), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లోని కోల్లేరు సరస్సు విదేశీపక్షులతో కలకలాడుతుంది.వివిధ దేశాలనుంచి భారీగా ఇక్కడకు అందమయిన విహంగాలు వలస వచ్చి సందడి చేస్తున్నాయి.మొట్టమొదటి సారిగా ఇక్కడ కృష్ణాజిల్లా యంత్రాంగం ఈ నెల4న పెలికాన్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తుంది.కైకలూరు సమీపంలోని ఆటపాక పెలికాన్ ప్యారడైజ్(పక్షుల స్వర్గం,పిట్టల దొడ్డి) వద్ద ఈ ఏడాది పక్షులపండుగను కృష్ణాజిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం చొరవతో నిర్వహిస్తున్నారు. పక్షులు సరోవరం పేరొందిన దక్షిణాదిలోని అత్యంత పెద్ద సరస్సుకు తరతరాలుగా విశ్వవ్యాపిత గుర్తింపు ఉంది.అయితే ప్రభుత్వాల అశ్రద్ధ, పర్యాటక శాఖ నిర్లక్ష్యం కారణంగా కొన్నేళ్ళుగా ఈ చెరువు కబ్జాదారులకు కోరల్లో చిక్కి తరిగిపోయింది. కృష్ణాజిల్లా సరిహద్దులనుంచి పశ్చిమగోదావరి జిల్లా సరిహద్దుల వరకు వందలఎకరాల్లో విస్తరించిన ఈ చెరువును అవినీతినిఇట్టే రూపుమాపుతామన్న మహానేతలు సైతం అక్రమించుకుని అభాసు పాలయ్యారు.ఎక్కడో వేలమైళ్ళ దూరంలో వున్న పరదేశాలనుంచి రెక్కలను వేగంగా జలిపిస్తూ,రివ్వున ఎగురుతూ ఇక్కడకు పక్షులు వచ్చిచేరుతూ అందరికి కనువిందు చేస్తున్నాయి.అందాలకే అసూయను పుట్టించే ఈ పక్షులు అతిధులని తెలిసినా వేటాడి చంపే ప్రబుద్దులకు కొదవలేదు. పరిస్దితులు అనుకూలమయిన రీతిలో లేకున్నా పక్షులు ప్రతి ఏటా ఓ తరుణంలో ఇక్కడకు రావటం కొన్ని నెలలు మకాం చేసి తిరిగి స్వదేశాలకు వెళ్ళటం ఆనావాయితీ మారింది.వలస పక్షుల్లో 80జాతుల పక్షులున్నా,కొల్లేరు గూడకొంగ(పెలికాన్)కు అనువుగా ఉండటంతో అవి ఇక్కడ ఈ తరుణంలో మకాం చేస్తాయి సైబీరియా,ఆస్ట్రేలియా తదితర దేశాలనుంచి సీజన్‌లో పక్షులు తరలివస్తాయి .సాధారణంగా పక్షులు వలస ఆగస్టునుంచి ఆరంభమయి 10నెలలు రమారమీ అంటే మే మొదటి వారం వరకు అవి ఇక్కడ ఉంటాయి.అయితే గతంలో కొన్ని ఏండ్లగా కొల్లేరులో ఈ విదేశీ విహంగాలకు ఆవాసాలు లేక ఇబ్బందులు పడుతున్నాయి. రాత్రి సమయాల్లో ఎక్కడెక్కడో ఆశ్రితం చేసుకుని పగటిపూట చెరువుకు చేరుతున్నాయి. వేటగాళ్ళు వీటిని చంపుకుతిన్న దాఖలాలున్నాయి. గతంలో ఈ పక్షులు సరస్సు తీర చెట్లపైన ఆశ్రితం పొంది,చెరువులో చేపలు తింటూ హాయిగా బతుకు సాగించేవి.అవి ప్రభుత్వాల అసమర్థత కారణంగా చెరువు కబ్జా అయ్యింది.చెరువును ఉప చెరువులుగా మార్చి చేపల పెంపకాన్ని కబ్జాదారులు ఆరంభించారు.పక్షులు ఆవాసముండే చెట్లను నరికేసి,అవి వస్తే టపాసులు పెల్చి తరిమేసేవారు. ఈ పరిస్దితుల నడుమ పక్షుల రాక తగ్గింది. పక్షులు నందిగామ,పెనుగంచిప్రోలు, కంచికచర్ల ,నవాబుపేట వంటి చిన్నపాటి చెరువులు, మున్నేరుల్లోను ఆవాసాలు వెతుక్కుంటూ వస్తున్నాయి, పర్యాటక ప్రదేశంగా కొల్లేరు మార్చాలన్న ప్రతిపాదనలు గాలికలిసిపోతూ వచ్చాయి,ఈ పరిసితుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరి ప్రభుత్వం చివరి దశలో అధికారంలో వున్న ప్రభుత్వాలు కొల్లేరు అభివృద్ధిపై దృష్టి పెట్టాయి,దాంతో ఆక్రమణదారుల గుట్టురట్టాయ్యాయి.ఉహించిన వ్యక్తులు,నేతలు ఇక్కడ భూములు కబ్జాచేసిన నేతల్లో వున్న విషయం వెలుగులోకి వచ్చింది.ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఇక్కడకు తిరిగి పక్షులను రప్పించేందుకు వీలుగా ఆటపాక వద్ద సుమారు 300 ఎకరాల చెరువును తవ్వించింది.దానిలో పక్షులకు ఆవాసాలుగా చిన్న,చిన్న దీవుల తరహాలో నిర్మాణాలు చేసి,టవరులు ఏర్పాటు చేసింది.దాంతో పెలికాన్ పక్షులు పెద్ద సంఖ్యలో సరస్సుకు తిరిగి చేరుకన్నాయి.ప్రస్తుతం పక్షుల సంఖ్య సరస్సులో భారీగా ఉంది.పక్షుల ఆవాసంగా ప్రభుత్వం నిర్మించిన సరస్సును పెలికాన్ ప్యారడైజ్‌గా ప్రభుత్వం అధికారికంగా పిలుస్తుంది.పక్షుల రాకతో సందడిగా మారిన ఈ సరస్సులో ప్రతి ఏటా పెలికాన్ పండుగను నిర్వహించాలనే నిర్ణయం జిల్లా కలెక్టరు తీసుకున్నారు.అందుకు ప్రభుత్వ అనుమతి లభించింది.మరో రెండు రోజుల్లో నిర్వహించే ఈ పండుగ కోసం అనేక ఏర్పాట్లు చేస్తున్నారు .ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ తీర్థానికి హాజరయ్యే అవకాశాలున్నాయని అధికారులు అంటున్నారు. అయితే గతంలో వున్న కొల్లేరు సరస్సు అభివృద్ధి సంస్థను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. ఐఎఎస్ అధికారిని ఈ సంస్థ చైర్మన్‌గా నిర్మించి ఆక్రమణలకు గురయిన మొత్తం చెరువును స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సేవాదృక్పథంతో వైద్య సేవలందించండి

ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

అమరావతి (విజయవాడ సిటీ), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: పవిత్రమైన వైద్యాన్ని లాభార్జనతో కాకుండా సేవా దృక్పథంతో చేపట్టి సామాజిక సేవ చేస్తున్నామన్న భావంతో వైద్యానందిస్తే పేరు ప్రఖ్యాతులతోపాటు వారి జీవితాలకు ఒక సార్ధకత వస్తుదని భారత ఉపరాష్ట్రపతి ముప్పురపు వెంకయ్య నాయుడు అన్నారు. శుక్రవారం విజయవాడ బెంజ్‌సర్కిల్ వద్ద శంకర నేత్ర చికిత్సాలయ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన శిలా ఫలకాని ్న ప్రారంభించి మాట్లాడుతూ ఆధునిక పద్ధతుల్లో కంటి పరీక్షలు, చికిత్సలు చేసే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం నేడు అందుబాటులోకి వచ్చిందన్నారు. శంకర నేత్ర చికిత్సాలయం ప్రజలకు సేవలందించే పెద్ద శిబిరంగా మారాలన్నారు. మనిషికి శ్వాసతో సమానంగా చూపుకూడా ముఖ్యమన్నారు. ఎన్నేళ్ళు బ్రతికామన్నది ముఖ్యం కాదని ఎంత ఆరోగ్యంగా బతికామన్నదే ముఖ్యమన్నారు. అన్ని పనులు ప్రభుత్వం చేయలేదని, ప్రైవేటు రంగంలో వైద్యసేవలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ఏపి నుండి ఎక్కువమంది వైద్య చికిత్స కోసం హైదరాబాద్, మద్రాస్, మధురైకి వెళుతున్నారన్నారు. నేత్రచికిత్సలు జిల్లా, డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా వెంకయ్య నాయుడు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాలను పరిశీలించారు. రిమోట్ కంట్రోల్‌తో ఏలూరులోని శంకర నేత్రాలయ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు డా కామినేని శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ బి లక్ష్మీకాంతం, పోలీస్ కమీషనర్ గౌతం సవాంగ్, జాయింట్ కలెక్టర్ బాబూరావు, శంకర నేత్రాలయ వైద్య బృందం నాదెండ్ల విష్ణువర్ధన్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఎపికి అన్యాయం

చంద్రబాబు స్వార్థపూరిత ధోరణివల్లే రాష్ట్రం నష్టపోయింది: బొత్స



హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని వైఎస్సార్‌పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇన్నాళ్ల ఒట్టి మాటలతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎపికి బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టక పోవడంతో టిడిపి మొసలి కన్నీరు కారుస్తోందన్నారు. ప్రత్యేక హోదా విషయంలో ఇలాగే వ్యవహరించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు వల్లే బడ్జెట్‌లో ఏమాత్రం లాభం చేకూరలేదన్నారు. చంద్రబాబు నాయుడు స్వార్థ పూరిత ఆలోచన వల్లే అవినీతివల్ల రాష్ట్రం నష్టపోతోందని బొత్స తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు స్వప్రయోజనాల కోసం పాటు పడుతూ కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తున్నా నోరు విప్పడం లేదన్నారు. టిడిపి కేసుల భయంతో ఉందని ఆరోపించారు. రాష్ట్రం నష్టపోతోందని తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని అన్నారు. రాష్ట్రానికి నష్టం కలుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను కాపాడుకోవాలని చెప్పామని, ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్ కోసం తమ పార్టీ ఉద్యమాలు చేసిందన్నారు. ప్రభుత్వం వాటిని అణగదొక్కడానికి ప్రయత్నించిందన్నారు. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత ్వం తీరు ఉందన్నారు.

బిజెపి అధిష్ఠానం టిడిపిపై కాలు దువ్వుతున్నట్లేనా?

- మైండ్ గేమ్‌లో కీలకపాత్ర ఎవరిది?
- టిడిపిపై పురందేశ్వరి, మాణిక్యాలరావు ఫైర్
- డిపిఆర్‌ల పేరుతో ప్రభుత్వంపై నిందలు
- నాలుగేళ్లుగా ఇదేతంతు
- కేంద్రంపై ఆగ్రహంతో సిఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త, ప్రధాన ప్రతినిధి: మిత్రపక్షాలైన టిడిపి, బిజెపి మధ్య కొన్ని నెలలుగా చోటుచేసుకున్న పరిణామాలు, వివాదాలు గురువారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి పెద్దగా కేటాయింపులు లేకపోవడంతో తెదేపా నేతలు కేంద్రంపై మండిపడుతూ ఇక ఎవరి దారి వారిదే అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షనేత,వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కేంద్రం,రా ష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పిస్తే బిజేపితో దోస్తానా అని పదిరోజుల క్రితం ప్రకటనతోను, ఇటివల జరిగిన పార్లమెంట్ సమావేశాలనుంచి వైసీపీ ఎంపిలతో బిజేపి అధిష్టానం చట్టాపట్టాలేసుకొని తిరగడంతో బిజేపి అగ్రనేతలు తెదేపా నేతలతో అంటీఅంటన్నట్లు వ్యవహరిస్తున్నారనేది జగమెరిగిన సత్యం.నాలుగురోజులుగా ఆపార్టీ అధినేత అమిత్‌షా రాష్ట్ర బిజేపి ఎంపి,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతోపాటు పలువురు నేతలతో సమావేశమైయ్యారు.తెదేపా నేతలతో సమావేశమౌ తానని అమిత్‌షా ప్రకటించి అనంతరం ఆ ఊసే లేదు. దీంతో అమిత్‌సా రాష్ట్ర నేతలకు ఇచ్చిన సంకేతాలతో రాష్ట్రనేతలు రాష్ట్ర ప్రభుత్వంపై కాలుదువ్వుతున్నారు.కేంద్ర బడ్జెట్‌పై రాష్ట్రప్రజలు, తెలుగు దేశం నేతలు,రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు కేంద్రంపై పెదవి విరుస్తుండడంతో బిజేపి జాతీయ నాయకులు,కేంద్ర మాజీమంత్రి దగ్గుపాటి పురంధేశ్వరీ,రాష్ట్ర మంత్రి వర్గంలో కొనసాగుతున్న పి.మాణిక్యాలరావు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వంపై కౌంటర్ ఇచ్చారు.బిజేపి అధినేత అమిత్‌షా రాష్ట్ర నేతలను స్వరం పెంచాలని చెప్పినట్లు పలువురు నేతలనుంచి తెలియవచ్చింది.తొలినుంచి పలువురు బిజేపీ రాష్ట్రనేతల తెదేపా ప్రభుత్వంపై ఒంటికాలి మీద కయాయనికి వస్తునన నేతల స్వరం పెంచి రెండు రోజులుగా కేంద్ర బడ్జెట్‌పై ప్రశంసిస్తూ రాష్ట్రంపై నెపం నెట్టేందుకు అమరావతి నిర్మాణానికి డిపిఆర్‌లు,పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చు చేసిన వాటి వివరాలు పంపలేదని శుక్రవారం రాష్ట్ర మంత్రి,బిజేపి ఎమ్మెల్యేమ పి.మాణిక్యాలరావు, డి.పురంధేశ్వరీలు ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమరావతి రాజధాని నిర్మాణానికి ఐదులక్షల కోట్లతో డిపిఆర్‌లు పంపారని,తాత్కాలికంగా ఐదువేల కోట్లు అడగగా కేవలం రూ.2500కోట్లు కేటాయంచినట్లు వివరణ ఇచ్చారు.తాజాగా అమిత్‌షా శుక్రవారం రాత్రి రాష్ట్రానికి కావాల్సిన నిధులిస్తామని,బడ్జెట్‌తో పనిలేకుండా తన మాటల్లో ప్రకటించారు. వైసీపీనేతలు బిజేపితో దోస్తుకు రంగం సిద్దం అయ్యిందని వినికిడి.అయితే బిజేపీ పెద్దలు ఇటు తెదేపాతో అటు వైసీపీతో మైండ్ గేమ్ ఆడుతున్నారనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.నూతన రాష్ట్రం ఏర్పాటై నాలుగేళ్ళు అయినా ప్రతి బడ్జెట్‌లో కేటాయింపులపై ఈమారు కేటాయించిన తంతే కొనసాగించారు.తెలుగుదేశం ఎంపిలు మిత్రపక్షంతో తెగదెంపులు ప్రతిపాదనలు పెట్టిన నేపథ్యంలో ఇంకాపూర్తిస్థాయిలో వైసీపీ ఒప్పం దాలు జరగని కారణంగా తెదేపాతో మైత్రిని కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.రైల్వే జోన్,స్టీల్‌ప్లాంట్,పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులపై తెదేపానే ఒక అడుగు ముందుకేసి బిజేపితో తెగదెంపులు చేసుకునే లోపే వైసీపీతో పొత్తులపై చర్చలు కొనసాగిస్తున్నట్లు తెలిసింది.బిజేపీలో ఒకవర్గం నేతలు తెదేపాతోనే పొత్తు కొనసాగించాలని ఆపార్టీ అధిష్టానంపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది.ముఖ్యమంత్రి బాబు తనకున్న అపర చాణక్యంతో నింపాదిగా ఆచీ తూచీ అడుగులు వేస్తూ కేంద్రం ఈబడ్జెట్‌లో కేటాయించిన నిధులపై మోదీ కొంతకాలంగా బాబుతో అంటీఅంటనట్లు వ్యవహారశైలిపై కేంద్రంపై బాబు అగ్రహంగానే ఉన్నట్లు తెలిసింది.అయినా బాబు రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని చివరి ప్రయత్నం వరకు కేంద్రంతో ప్రయాణించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు.ఈ పొత్తులను కాలమే నిర్ణయించాల్సి ఉంది.

పోరాటానికి సమయం ఆసన్నమైంది: టిడిపి ఎంపి వెంకటేష్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: కేంద్రంపై పోరాటానికి సమయం ఆసన్నమైందని..టిడిపి రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు. కేంద్రంలో సొంతంగా మెజార్టీ ఉందన్న పొగరుతో బిజెపి ఇలా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబును ఎవరూ తక్కువ అంచనా వేయొద్దన్నారు. బిజెపిపై..టిడిపి అంచెలంచెలుగా పోరాటం చేస్తుందని..పోరాటాల్లో చివరి అస్త్రంగా తెగతెంపులు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇన్నాళ్లు స్నేహంగా ఉన్నామని..ఆదివారం జరుగనున్న పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం తమ కార్యాచరణను చంద్రబాబు ప్రకటిస్తారని టీజీ చెప్పారు. హోదా అడిగితే ప్రత్యేక పా ్యకేజీ ఇస్తామన్నారనీ..కానీ దానిపై కూడా స్పష్టత ఇవ్వలేదన్నారు. మరోసారి తాము ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికే నాలుగేళ్ల అయిందని ఇక సహించేది లేదన్నారు. హామీల అమలు చేసేది బిజెపినే అని చెప్పడానికి తాము వెనుకాడబోమని ఆయన వ్యాఖ్యానించారు. జీఎస్టీ అమలు చేసిన దేశాల్లో ప్రభుత్వాలు కూలిపోయాయని వెంకటేష్ గుర్తు చేశారు.

బాబు బలహీనతే ఎపికి శాపం: రఘువీరా

హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రపదేశ్‌కు అన్యాయం జరిగిందని ఎపిసిసి అధ్యక్షులు డాక్టర ఎన్.రఘువీరారెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బలహీనత ఆంధ్రప్రదేశ్‌కు శాపంగా మారిందన్నారు. తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపిలు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, చివరి బడ్జెట్‌లో కూడా ఎపికి ఎలాంటి ప్రత్యేక నిధులు కేటాయించలేదన్నారు. ఇదే బిజెపి, టిడిపి ప్రభుత్వాలకు చివరి బడ్జెట్ కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు మద్దతు ఇచ్చే విషయంలో కనీసం మాట్లాడితే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. మన్మోహన్‌సింగ్ పాలనలో జిడిపి 8శాతం ఉంటే నేడు మోడీ పాలనలో 6.3 శాతానికి పడిపోయిందని విమర్శించారు. గత నాలుగున్నర ఏళ్లలో వ్యవసాయ పురోగాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి తగ్గిందన్నారు. నల్లధనం వెలికితీయడంలో, రెండుకోట్ల ఉద్యోగాల కల్పనలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 8రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టిందన్నారు. ఎన్నికల ముందు స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తానని చెప్పి నేటికీ అమలు చేయలేదని, మద్దతు ధర ఒకటిన్నర శాతం పెంచుతానని చెప్పి దేన్నీ మలు చేయలేదన్నారు. రైతులకు అయ్యే వాస్తవ ఖర్చు కంటే మద్దతు ధర చాలా తక్కువగా ఉందన్నాఉ. ఆరోగ్య బీమా పథకం 2016-17 బడ్జెట్‌లో పెట్టిన కేంద్రం ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు, కొత్తగా పెంచుతామనడం విడ్డూరంగా ఉందని రఘువీరారెడ్డి పిట్టకథను ఉదాహరణగా చెప్పారు. విభజనకు సంబంధించి ఏఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. నాలుగేళ్లుగా ఇదే అన్యాయాన్ని ద్రోహాన్ని కొనసాగించిందన్నారు. ప్రత్యేక హోదా, రాజధానికి నిధులు, రెవిన్యూలోటు భర్తీ,రైల్వే జోను పోలవరం నిధులపై స్పష్టత లేదని దుగ్గరాజపట్నం ఓడరేవు, కడప ఉక్కు పరిశ్రమ ఇలా అన్నింటికీ తీవ్ర అన్యాయమే జరిగిందన్నారు.

రైస్‌మిల్లింగ్ రేట్లను పెంచేందుకు కృషి

మంత్రి ఈటల



శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర రైస్ మిల్లర్స్ సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి ఈటల

హైదరాబాద్ (ఎల్బీనగర్), జనవరి 2, ప్రభాతవార్త: రైస్‌మిల్లర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని మిల్లింగ్‌రేట్లను పెంచేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో శుక్రవారం నాగోల్ శుభం కన్వెన్షన్ సెంటర్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించగా మంత్రి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్‌మిల్లులు మూతపడకుండా ప్రభుత్వం బ్యాంకర్లతో చర్చలు జరుపుతుందన్నారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల రుణాలు తీసుకునేవిధంగా అవ్వుగానే ఉన్నాయని తెలిపారు. మిల్లర్లకు ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు విద్యుత్ సరఫరాచేస్తున్నమని తెలిపారు. నిత్యం, నిజాయితీగా వ్యాపారం చేయాలని గౌరవం బతకాలని, కొత్త వ్యాపారం చేస్తున్న మిల్లర్లు రిస్కెడ్యుల్‌చేస్తే కఠినచర్యలు తప్పవన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని నమ్మకం, విశ్వాసం కలిగేలా పనిచేయాలన్నారు. 5శాతం మంది మిల్లర్లు తప్పుచేస్తే 95శాతం మిల్లర్లకు కూడా ఆదేపేరు వస్తుందని గుర్తించుకోవాలన్నారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ మిల్లర్లు డిమాండ్లపై మరోసారి ఆలోచన చేయాలని లేకుంటే ప్రభుత్వంపై తీవ్రభారం పడుతుందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా బలపడేందుకు సహకరించాలని కోరారు. ఆవశ్యకతలకు పల్లాడే వారిని నియంత్రించాల్సిన బాధ్యత అసోసియేషన్ ప్రతినిధులపైనే ఉందన్నారు. మీరు వ్యాపారం చేస్తున్నారని, ప్రభుత్వం సేవలందిస్తుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. పౌరసరఫరాల బియ్యం పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరిగిన సహించేదిలేదన్నారు. కాగా అసోసియేషన్ ప్రతినిధులు సుమారు 12 డిమాండ్లను మంత్రి, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్‌గుప్త, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, కోశాధికారి చంద్రపాల్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వజ్జా బాలయ్య, గౌరవ అధ్యక్షుడు బచ్చు జనార్దన్, ప్రధాన కార్యదర్శి పరుపల్లి దయాకర్‌రెడ్డి, ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు యోగేష్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శులు సుశీల్‌కుమార్‌చౌదరి, విజయ్‌కుమార్ ఆగర్వాల్, ప్రతినిధులు నక్కశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


శుక్రవారం సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి రక్షిత మంచి నీరు

మంత్రి హరీష్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి / సంగారెడ్డి

మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటిరి సురక్షిత మంచి నీరు అందించే కార్యాక్రమ పనులు రాష్ట్రవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర నీటి పారుదల మంత్రి టి.హరీష్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం పద్దారెడ్డిపల్లి మిషన్ భగీరథ శుద్ధి కేంద్రన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మెదక్ మిషన్ భగీరథ పనులు పురోగమనలో ఉన్నాయని అన్నారు. ఈనెల 5వరకు తడమ నూరుకు మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచి నీటి సరఫరా చేస్తామని అన్నారు. ఈనెల చివరి నాటికి రాష్ట్రంలోని 10జిల్లాలకు నీటి సరఫరా చేస్తామని మంత్రి వెల్లడించారు. మార్చి 15నాటికల్లా మెదక్, నారాయణఖేడ్ నియోజకవార్గలకు, మిగిలిన నియోజకవర్గాలకు మార్చి 25నాటికి మంచి నీటి పరఫరా చేస్తామని తెలిపారు. 60ఏళ్ల తరువాత కల నిజమైందని, రాజకీయాలకు అతీతంగా మిషన్ భగీరథ పనులు చేపడుతున్నామని మంత్రి అన్నారు. మిషన్ భగీరథ పనులతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని మంత్రి హర్షటం వ్యక్తం చేశారు. మార్చి 15 నాటికి బల్క్ నీటి సరఫరాచేయనున్నట్లు మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ పనులువేగవంతం జరగుతున్నట్లు తెలిపారు. వేసవి కాలంలో వచ్చే నీటి ఎద్దడిని ఎదుర్కోనేందుకు త్వరితగతిన చేపడుతున్నామని మంత్రి తెలిపారు. సింగూర్ కెనాల్ కింద ఉన్న పంట భూములకు 3 పంటలకు నీటి సరఫరా అందిస్తామన్నారు. 8ఏళ్లుగా ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదని ప్రభుత్వం చొరవ తీసుకుని త్వరతగతిన పూరిత చేసిందన్నారు. 24 గంటల విద్యుత్తు సరఫరా తో కరెంట్ కోతల సమస్య తగ్గిందని, రాష్ట్రలోరి అన్ని గ్రామాల అభివృది కేంద్ర బిందువు అవుతున్నాయని మంత్రి అన్నారు. మిషన్‌కాకతీయ పనులు కింద చేపట్టిన చెరువుల పూడికతీత పనులతో ఆయకట్టు పెరిగిందన్నారు. సింగూరు ప్రాజెక్టు కింద కామారెడ్డి, బాన్స్‌బాడ, భోధన్ జూకల్ నియోజక వర్గాలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించనున్నట్లు, అందుకు ట్రాయిల్ రన్ ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మిషన్‌భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో అన్ని గ్రామాలకు రక్షిత మంచి నీటి సౌకర్యం జరుగుతున్నదని అన్నారు. రాష్ట్రంలోని 31 జిల్లాలలోని ప్రతి కుటుంభానికి మంచి నీటి సరఫరాచేస్తామన్నారు. గడువుకు ముందే మిషన్ భగీరథ పనులు పూర్తి అయ్యోందుకు చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈనెల 21 నాటికి గ్రామాలకు బల్క్ వాటర్ చేరుతుందన్నారు. ఈ తదుపరి ఇంట్రాపైప్ లైన్లు వేయనున్నట్లు తెలిపారు. దీంతో 1645 గ్రామాలకు రక్షిత మంచి నీటి సరఫరా జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రులు టి.హరీష్‌రావు, పి.శ్రీనివాస రెడ్డిలు నీటి సరఫరా మోటర్ల స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. సింగూరు రిజర్వాయర్ నుండి నీటిని తీసుకునే ఇంటెక్‌వెల్‌ను, పెద్దారెడ్డిపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన శుద్ధి కేంద్రం నుండి నీటి పంపింగ్‌ను మంత్రులు ప్రారంభించారు. మంత్రుల వెంట జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుల పాటిల్, నారాయణఖేడ్, ఎల్లారెడ్డి, జూకల్ నియోజక వర్గాల శాసన సభ్యులు భూపాల్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, హణ్మంత్ షిండే, కామరెడ్డి కలెక్టర్‌ఎన్. సత్య నారాయణ, సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, సంగారెడ్డి ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిద శాఖల అధికారులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణను కోటి రత్నాల మాగాణిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు


ప్రాజెక్టును సందర్శిస్తున్న కెప్టెన్ లక్ష్మీకాంతరావు, తదితరులు

పెద్దపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణను కోటి రత్నాల మాగానిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మికాంతరావు అన్నారు. శుక్రవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో నిర్మాణ దశ, వాటి నిర్వహణలో ఐడీసీ భాగస్వామ్యం అవగాహన కొరకు కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, సూర్యాపేట, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల నుండి ఇంజనీర్లతో సుందిళ్ల బ్యారేజి ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డితో సందర్శించారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈ వెంకటేశ్వరరావుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, లిఫ్టుల నిర్వహణ పై తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. మేడిగడ్డ వద్ద నుండి నీటిని రోజుకు 2టీఎంసీల చొప్పున 90రోజులకు 180టీఎంసీలు లిఫ్టు చేసే విధంగా ప్రాజెక్టు డిజైన్ చేయడం జరిగిందని, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ నుండి నీటిని మూడు పంపింగ్ స్టేషన్ల ద్వారా మిడ్‌మానేర్‌కు చేరవేయడం జరుగుతుందని తెలిపారు. వీటి పనులు జరుగుతున్నాయని, ప్యాకేజీ-6లో మేడిగడ్డ పంపు హౌజ్, అన్నారం పంపుహౌజ్, సుందిళ్ల పంపుహౌజ్ ద్వారా నీటిని లిఫ్టు చేయడం జరుగుతుందని, మేడిగడ్డ వద్ద 11పంపులు, సుందిళ్ల వద్ద 9, అన్నారం వద్ద 8 పంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి పంపు 40మెగావాట్ల సామర్థ్యంతో ఉంటుందని తెలిపారు. ప్రతి పంపింగ్ స్టేషన్ వద్ద జూన్-2018 నాటికి 2పంపులు ఏర్పాటు చేసి 1టీఎంసీ నీటిని ఎతుక్కొస్తామని డిసెంబర్ చివరినాటికి 2టీఎంసీల నీరు ఎత్తిపోసేలా పంప్‌హౌజ్ నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. అనంతరం ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి మాట్లాడుతూ గోదావరి నది ప్రవహంలో 700కి.మీ రాష్ట్ర భూబాగంలో ఉన్నప్పటికీ రాష్ట్రానికి 900టీఎంసీల నీటికి కేటాయింపు ఉన్నప్పటికీ, 250 టీఎంసీలకు మించి ఎప్పుడు వాడుకోలేదని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించడంతో పాటు భాగ్యనగరానికి, గ్రామాలకు త్రాగునీరు, పరిశ్రమలకు కూడా నీరందించే బహుళ సార్థక ప్రాజెక్టు అని ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కలిసి కృషి చేసి పూర్తి చేయాలని, ప్రాజెక్టు సీఈ నిరంతరం కృషి చేసి అనేక అవంతరాలను అదిగమించి ప్రాజెక్టును శరవేగంగా నిర్మిస్తున్నారని ప్రతి అధికారి ప్రాజెక్టు పై సంపూర్ణ అవగాహన పెంచుకొని నిబద్ధతతో పనిచేసి ప్రాజెక్టు పూర్తి చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నారదసు లక్ష్మణరావు, డీఈ మధుసూధన్, ఈఈ విష్ణుప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

4 వేల కి.మీ. పిఆర్ రోడ్లు ఆర్‌అండ్‌బికి బదలీ చేయాలి

సమీక్షించిన మంత్రులు తుమ్మల, జూపల్లి


శుక్రవారం హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రులు జూపల్లి, తుమ్మల

హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: రాష్ట్రంలో రోడ్డు భవనాల శాఖ పరిధిలోని సుమారు 13 వేల కి.మీ. పరిధిలో పెద్దఎత్తున రోడ్ల అభివృద్ధి కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా దాదాపు 4 వేల కి.మీ. పొడవు గల పంచాయతీరాజ్ రహదారులను అర్‌అండ్‌బి శాఖకు బదిలీ చేయాల్సిన అవసరం ఏర్పడిందని, అందులో భాగంగా ఇప్పటి వరకు 2200 కి.మీ పొడవు గల రోడ్లను పంచాయతీరాజ్ నుండి ఆర్‌అండ్‌బి శాఖకు మార్చామని అర్‌అండ్‌బి శామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇంకా సుమారు 1800 కిమీ పొడవు గల రోడ్లను మార్పు చేయాల్సి ఉన్నందున పనులు ఆలస్యం చెందే అవకాశం ఉండటంతో తుమ్మల ఎంతో శ్రద్ద తీసుకొని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావును అభ్యర్థించి తమ తమ విభాగాల కార్యదర్శులతో, ఉన్నతాధికారులతో శుక్రవారం ఎర్రమంజిల్ ఇఎన్‌సి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రధానంగా గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న పంచాయతీరాజ్ రహదారుల మార్పిడి విషయంపై సమీక్ష చేశారు. ప్రధానంగా ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న సుమారు 600 కి.మీ. పొడవు గల రహదారుల వివరాలు అందించారు. ఈమార్పిడి తక్షణమే జరుగాల్సిందిగా జూపల్లి కూడా అధికారులను ఆదేశించారు. త్వరలో మిగతా జిల్లాల పరిధిలో గల రోడ్ల వివరాలు పంచాయతీరాజ్ శాఖకు అందించగలరని, రోడ్ల అభివృద్ధి విషయంలో ఆలసత్వం లేకుండా సత్వరమే తగు చర్యలు తీసుకుంటామని తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సమీక్ష సమావేశంలో అర్‌అండ్‌బి శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ, ఈఎన్‌సిలు రవీందర్‌రావు (ఆర్‌అండ్‌బి), సత్యనారాయణరెడ్డి (పంచాయతీరాజ్), లింగయ్య, ఆషారాణి, సతీష్‌లు పాల్గొన్నారు.

సింగరేణి పెట్టుబడి ఖర్చు రూ. 2వేల కోట్లకు బడ్జెట్‌లో ఆమోదం



సెంటినరికాలనీ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: సింగరేణి సంస్థకు 2018-19 ఆర్థిక సంవత్సరానికి పెట్టుబడి ఖర్చు (క్యాపిటల్ ఎక్స్‌పన్‌డేచర్) కింద రూ॥2వేల కోట్ల నిధులకు కేంద్ర బడ్జెట్‌లో ఆమోదం ఇచ్చింది. గురువారం ఢిల్లీలో బడ్జెట్‌లో సింగరేణి సంస్థకు సంబంధించిన బడ్జెట్‌ను ఆమోదిస్తు కేంద్రం ప్రకటనను జారీ చేసింది. సింగరేణి సంస్థలో ప్రస్తుతం 17 ఓపెన్‌కాస్టులు, 28 భూగర్భగనులు ఉన్నాయి. 66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నారు. రాబోయే ఐదేళ్లలో మరో 13 నూతన గనులను ప్రవేశపెట్టడం, 100 మిలియన్ టన్నుల బొగ్గు సాధించాలనే ధృక్పథంతో సిఅండ్‌ఎండి నడిమెట్ల శ్రీధర్, డైరెక్టరులు సావాల్గే చంద్రశేఖర్ (ఆపరేషన్స్), భట్టిప్రోలు భాస్కరావు (ఈఅండ్‌ఎం)లు ఉన్నారు. ఈ క్రమంలో సింగరేణి సంస్థలో జైపూర్ పవర్ ప్లాంటులో రూ. 8250 కోట్లతో 1200 మెగావాట్ల విద్యుత్ కేంద్రం విజయవంతం అయ్యింది. రూ. 2500 కోట్ల ప్రణాళికతో మరో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. దీనికి ఇప్పటికే బిఎస్‌ఈఎల్ టెండరులు కైవసం చేసుకుంది. ఈ క్రమంలో 2018-19వ ఆర్థిక సంవత్సరానికి క్యాపిటల్ ఎక్స్‌పన్‌డేచర్‌లో పవర్ హౌజ్‌లు (విద్యుత్ కేంద్రాలకు) రూ.900 కోట్లు కేటాయించడం విశేషం. ఆర్‌అండ్‌ఆర్ భూసేకరణ కోరకు రూ.103.20 కోట్లు కేటాయించారు. బిల్డింగ్, ఇతర కట్టడాలకు రూ.200 కోట్లు కేటాయించారు. భూసేకరణకు రూ॥316 కోట్లు, గనుల డెవలప్‌మెంట్‌కు రూ.69.08 కోట్లు, ఇతర ఖర్చులకు రూ.62.60 కోట్లు, ప్లాంట్ అండ్ మెషినరీ కోనుగోలు పనులకు రూ.450 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ విషయంపై సంస్థ ఆపరేషన్స్ డైరెక్టరు సావాల్గే చంద్రశేఖర్ వివరణ కోరగా కేంద్ర బడ్జెట్‌లో ఈ నిధులకు ఆమోదం లభించిందనీ తెలిపారు. సిఅండ్‌ఎండి నడిమెట్ల శ్రీధర్ సహకారంతో బొగ్గు ఉత్పత్తే కాదు విద్యుత్ ఉత్పత్తి సాధిస్తారనీ తెలిపారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో సర్కార్ విఫలం: కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ విమర్శ

బిజెపి మహిళామోర్చా ఆధ్వర్యంలో 'మహిళా యుద్ధభేరిసభ'


శుక్రవారం హైదరాబాద్‌లో బిజెపి మహిళామోర్చా 'మహిళా యుద్ధభేరి సభ'లో అభివాదం చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి దత్తాత్రేయ, లక్ష్మణ్, తదితరులు

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ కేంద్రమంత్రి దత్తాత్రేయ తీవ్రస్థాయిలో విమర్శించారు. మహిళలను ముక్కముక్కలుగా నరకడం లాంటి ఘటనలు హైదరాబాద్‌లో జరగడం దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసేలా ఉందన్నారు. గురువారం నగరంలోని ఆర్టీసికళాభవన్‌లో జరిగిన భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ అధ్యక్షత 'మహిళా యుద్ధభేరి సభ' జరిగింది. ఈ సభలో మాజీ ఎంపి పి.కరుణ, బిజెపి మహిళామోర్చ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ విజయలక్ష్మి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గసభ్యురాలు ఛాయాదేవి, బిజెపి మహిళా నాయకులుఅరుణజ్యోతి, మాధవి తదితరులు పాల్గొన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు, మహిళలకు వడ్డీలేని రుణాలు' డిమాండ్ చేస్తూ జరిగిన సభలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో మహిళామోర్చ కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయ యని, హత్యలు, అత్యాచారాలు చేస్తే జైలుశిక్షలు కాదు, ఉరిశిక్షలు విధించాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం మహిళా పొదుపుసంఘాలకు రూ.75వేల కోట్లు కేటాయించడం చరిత్ర అని అన్నారు. రైతు సమస్యలపై బిజెపి అవిశ్రాంతంగా పోరాటం చేస్తుందని, ప్రభుత్వం మెడలు వంచైనా సరే సమస్యలను పరిష్కరించుకుంటామన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సరోజ్‌పాండే మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వని వారికి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఎప్పటికీ లేదని, ఇళ్ళను నిర్మించలేని ముఖ్యమంత్రికెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రిని చెయ్యొద్దన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన నిధులు కేంద్రం ఇస్తున్నా...ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఖైరతాబాద్ శాసనసభ సభ్యుడు చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ డబుల్‌బుడ్ ఇళ్ల గురించి కెసిఆర్ కలలు చూపించారని, రాష్ట్రంలో ఎందుకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళను నిర్మించలేదని ప్రశ్నించారు. శాసనమండలి సభ్యులు, బిజెపి నగర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకివచ్చిన నాటి నుంచి మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్‌క్రైమ్ నేరాలు కూడా విపరీతంగా పెరిగిపోయాయని, అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లలో కేంద్ర డబ్బులున్నా రాష్ట్రం ఆ విషయాన్ని చెప్పకపోవడం సిగ్గుచేటని, ఇందుకోసమే ఈప్రభుత్వంపై యుద్ధభేరి మోగించాలని పిలుపునిచ్చారు.

భద్రాచలం ఆలయ అభివృద్ధికి శ్రీరామనవమి నుంచి పనులు ప్రారంభం: మంత్రి తుమ్మల



హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: శ్రీరామ నవమిలోపు కొన్ని అభివృద్ధి పనులను మొదలు పెట్టి వచ్చే శ్రీరామనవమికి ఆలయ అభివృద్ధికి తుదిరూపు కల్పిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శుక్రవారం తన నివాసంలో అనందసాయి అర్కిటెక్ బృందంతో భద్రాద్రి ఆలయ నమూనాలు పరిశీలించిన మంత్రి రాబోయే రెండురోజుల్లో ముఖ్యమంత్రితో తుది నిర్ణయం ప్రకటిస్తామన్నారు. గతంలో ముఖ్యమంత్రి ప్రకటించిన భద్రాచలం ఉన్న శ్రీసీతారామస్వామి వారి ఆలయ అభివృద్ధి పథకంలో భాగంగా అర్కిటెక్ట్ ఆనందసాయి సారథ్యంలో మూడు నమూనాలు తయారు చేయించారు. ఆధ్యాత్మిక గురు శ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి దివ్య ఆశిస్సులతో ఈ మూడు నమూనాలు చక్కగా కుదిరాయని, వాటి సాధ్యాసాధ్యాలను పరిశీలించి.. ముఖ్యమంత్రి సమక్షంలో తుదినిర్ణయం తీసుకుంటామని నాగేశ్వరావు తెలిపారు.

సీతారామ ఫేస్1కు అటవీ శాఖ అనుమతులు మంజురు చేసిన కేంద్రం!

హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలోని సీతారామ ఫేస్ 1 ప్రాజెక్టుకు అటవీశాఖ అనుమతులను కేంద్ర ప్రభుత్వం తాజాగా మంజూరు చేసింది. ఈ అనుమతుల మంజూరును త్వరగా ఇప్పించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు..కృషి చేసిన హరీష్‌రావుకు, ఇరిగేషన్ శాఖ అధికారులకు, రాష్ట్ర అటవీ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరావు ధన్యవాదాలు తెలిపారు.

నగదు కొరతను పరిష్కరించండి


ఆర్‌బిఐ ముందు కాంగ్రెస్ నేతల నిరసన ప్రదర్శన


శుక్రవారం హైదరాబాద్‌లో ఆర్‌బిఐ ముందు నిరసన ప్రదర్శన చేస్తున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: నగదు కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్య పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్‌నేతలు వినూత్న రీతలో నోటికి నల్లవస్త్రాలు, చెవిలో పువ్వు పెట్టుకొని ఆర్‌బిఐ ముందు మౌన ప్రదర్శన చేశారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన చేసి అనంతరం ప్రతినిధి బృంధం రిజర్వుబ్యాంకు ప్రాంతీయ అధికారి సుబ్రహ్మణ్యన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల్లో, ఎటిఎంలలో నగదు లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారులు, తమ వ్యాపార అవసరాల కోసం చిల్లర నగదు నిల్వ ఉంచిన చీకటి వ్యాపారస్తులపై ఆధారపడడం, అదే విధంగా రూ.10వడ్డీకి తీసుకోవాల్సి వస్తుందన్నారు. రోజంతా వ్యాపారం చేసినా వారి వడ్డీకి తమ ఆదాయం సరిపోకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేద మధ్య తరగతి కుటుంబాల వాళ్ల తమ అవసరాల కోసం బ్యాంకులకు వెళితే నగదు నిల్వలు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా ఎటిఎంలలో నగదు లేదక పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో నగదు సమస్యను పరిష్కారించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీమంత్రి ప్రసాద్‌కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యామ మల్లేష్, కూన శ్రీశైలంగౌడ్, బిక్షపతి యాదవ్, కాంగ్రెస్ నేతలు బండారు లక్ష్మారెడ్డి, నందికంటి శ్రీధర్ తదితరుల పాల్గొన్నారు.

కాళేశ్వరానికి జాతీయ హోదా కల్పించాలి


బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం: మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి


శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శశీధర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: తెలంగాణ సిఎంపైనే నేరుగా ఆరోపణలు చేస్తున్నాద వ్యుమంటే నన్ను అరెస్టు చేయండని మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ప్రాణహిత చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలని టిఆర్ఎస్ ఎంపిలు, మంత్రులు కోరారని, నేడు కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు కోరడం లేదని టిఆర్ఎస్ సర్కార్‌ను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల సొమ్ము తినడానికే రీడిజైన్ చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంపై తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితెచ్చి ఇప్పటికైనాకాళేశ్వరానికి జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ హోదా వస్తే కేంద్ర ప్రభుత్వం 90శాతం నిధులు ఇస్తుందన్నారు. అలా కోరకపోవడం వల్లే తెలంగాణ ప్రజలపై పెద్దఎత్తున భారం పడుతోందన్నారు. ఇప్పటికైనా కాళేశ్వరానికి జాతీయ హోదా కల్పించాలని దీనిపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని విమర్శించారు. తెలంగాణపై కేంద్రానికి చిన్న చూపు తగదన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష పదవి ఖాళీగా ఉండ డం పార్టీకి మంచిది కాదన్నారు. దానంను కొనసాగినా ఫరవాలేదని కానీ ఇది పిసిసి స్పష్టం చేయాలన్నారు.



వారంలో 5రోజులు చేస్తే చాలు.



దీపికా చందన్ అందమైన అమ్మాయి మాత్రమే కాదు, కష్టపడి పనిచేసే తత్వం గలది. నిరంతరం యోగా చేస్తుంటుంది. వయసు 22 సంవత్సరాలు. మంచి పొందికైన శరీరం కావడం వల్ల మోడల్ కావాలనే తపన ఆమెలో ఉండేది. కానీ దురదృష్టవశాత్తు ఇంతవరకు ఆమెకి ఇలాంటి అవకాశమేదీ రాలేదు. యోగలో శిక్షణ పొంది ఉండటం చేత యోగ గురువుగా పనిచేయాలని అనుకుంది. అయినా మోడల్ కావాలనే కోరికను మరిచిపోలేక పోయింది.

ఎప్పుడూ తనకి ఎంతో ఇష్టమైన మోడల్స్ గురించి డిజైనర్ల గురించి మాట్లాడటం, తనకి వాళ్లంటే ఇంత ఇష్టం ఉండటానికి కారణాలేమిటో చెప్పటం, ఇదే పని ఆమెకి ఒక్కోసారి ఆమె ఏదో పోగొట్టుకున్నదానిలా విచారంగా కనిపించేది. ఆమెలో ఇంకో లోపం ఉండేది. త్వరగా అలిసిపోతూ కాలేజీ క్లాసులు ఎగ్గొట్టేది. తన పనిమీద శ్రద్ధ లేకపోవటం, బద్ధకం మాత్రమే ఆమె ధోరణికి కారణాలు కావు. ఆమెకి తను చేసే పనిలో ఆనందంకరవైంది. మనం చేసే పని మనకి తృప్తినీ, ఆనం దాన్ని ఇవ్వటం చాలా అవసరం. అలా లేనప్పుడు మీకు ఎంతో అలసిపోయినట్లు అనిపిస్తుంది. పని చాలా కష్టంగా ఉందనిపిస్తుంది. కానీ అదే మీరు చేసే పని మీకు ఆహ్లాదాన్ని కలిగిస్తూ దాన్ని మీరు విపరీతంగా ప్రేమిస్తే మీకు ఎంతో ఉత్సాహంగాను కొత్త శక్తి వచ్చినట్టుగాను అనిపిస్తుంది. ఉదాహరణకి ఈ వయసులో కూడా అమితాబ్ బచ్చన్ తనకన్నా వయస్సులో చిన్నవాళ్లయినా చిన్న నటుల కన్నా ఎక్కువ కష్టపడుతూ సూపర్‌స్టార్ అనే పేరు సంపాదించుకున్నాక, ఇప్పుడు ఆయన కావాలనుకుంటే అంత ఖచ్చితంగా పనిచేయక్కర లేదు. కానీ తన పని పట్ల ఆయనకున్న ప్రేమ, శ్రద్ధ ఇంకా ఎక్కువ సేపు ఇంకా కష్టపడి పనిచేసే శక్తి సామర్థ్యాలన్ని ఆయనకి కలగజేస్తాయి. సమయాన్ని చక్కగా ఉపయోగించుకోవాలి . నేడు లోకం ఉన్న తీరులో సమయపాలన చాలా కీలమైనది. ఉద్యోగం, ప్రేమ, స్నేహితులు, వ్యాపకాలు, తల్లిదండ్రులు మొదలైనవి. వీటిని సరిగా ముందుగా ప్లాన్ చేసుకోకపోతే సులభంగా అలసిపోతాం. తన సమయాన్ని చక్కగా ఉపయోగించుకుంటారని, సినీ పరిశ్రమలో ఐశ్వర్యరాయ్‌కి మంచి పేరుంది. ఎంతో బిజిగా ఉంటుంది. గడియారం ముల్లలాగా ఆమె పనితీరు ఒక పద్ధతిలో నడుస్తుంది. సమయం ఆమె ఆధీనంలో ఉంటుంది. ఇలా అన్ని పనుల్నీ బ్యాలన్స్ చేయగలగటం వల్లే ఆమెకు పని చేసేందుకు సరదాగా గడిపేందుకు సమయం దొరకటమే కాకుండా ఎప్పుడు ఉత్సాహంతో తుళ్లుతూ ఉండగలుగుతుంది. నిషామల్హోత్రా వయస్సు 25, సన్నగా ఉంటుంది. ఒక రెస్టారెంట్ నడుపుతుంది. ఎప్పుడు అవతలివారితో అన్నిటికీ పోటీ పడుతూ ఉంటుంది. అన్ని విషయాలలోను తగ్గాల్సిన అవసరం లేదు. బరువు తగ్గాలన్న కోరిక ఒక వెర్రిలా తయారై అవసరమైనదానికన్నా ఎక్కువ వ్యాయామాలు చేస్తుంది. దీని వల్ల ఎప్పుడు నీరసంగా, అలసిపోయినట్లు ఉంటుంది. నిషా గ్రహించని విషయం ఎమిటంటే మన మనసుకీ, శరీరానికీ కూడా విశ్రాంతి అవసరం. విపరీతంగా వ్యాయామాలు చేయటం, ఎప్పుడు ఇంకొకరి గురించి ఆలోచించటం మానేసి, నిషా విశ్రాంతి తీసుకునే తీరిక సంపాదించుకోవాలి. ఆమెకి శక్తి సామర్థ్యాలు తక్కువగా ఉండటానికి కారణం, ఆమె ఎప్పుడు పని మీదే ధ్యాస పెట్టి సరదాగా గడపటానికి ప్రయత్నం చేయకపోవటమే.

శక్తివంతంగా అనిపించాలంటే దాన్ని ఖర్చు చేయండి: అవంతి అనే 36 ఏళ్ళ గృహిణి, ఎప్పుడు అలసటగా ఉంటోందని ఆందోళన పడుతూ ఉంటుంది. ఆమె ఉండాల్సిన బరువుకన్నా కేవలం మూడు కిలోలు ఎక్కువ బరు వుంది. అయినా అలసిపోయినట్లుగా కనిపిస్తుంది. ఆమె శక్తిని అంత భయంకరంగా హరించేందుకు ఆమెకి ఇంతవరకూ ఎటువంటి సీరియస్ జబ్బులు, లేదా తాత్కాలికంగా ఆరోగ్యం పాడవటం వంటివి లేవు. ఆమె జీవిన విధానమే సరిగ్గా లేదనిపిస్తుంది. అవంతి వద్ద నౌకర్లు, చాకర్లు బోలేడంత మంది ఉన్నారు. ఇద్దరు ఇంట్లోనే ఉంటారు. కానీ ఆమె స్వయంగా శారీరక శ్రమ అంతగా చేసేది కాదు. పిల్లల్నీ ఆయా చూసుకునేది. సాయంత్రాలు టివి చూస్తునే స్నేహితులని కలుస్తునో గడిపేది. అందుకని అవంతి అలా ఉండటం పెద్ద అశ్చర్యమేమీ కాదనిపిస్తుంది. ఆమె తన శరీరానికి ఎటువంటి శ్రమ కల్పించలేదు. క్రమం తప్పకుండా వ్యాయామా లేవీ చేయ్యలేదు. ఆమెకి ఎప్పుడు బద్ధకం, అలసటా అనిపించటానికి ఇవే అసలు కారణాలు. శక్తి, ఉత్సాహం కలగాలంటే శరీరానికి పని కల్పించటం ఎంత అవసరమో అందరూ గ్రహించారు. అధిక శక్తి సామర్థ్యాలు ఉన్న వాళ్లందరూ అది ఉదయం లేక సాయంత్రం నడవటమే అయినా సరే క్రమం తప్ప కుండా శరీరానికి ఏదో ఒక వ్యాయామం కల్పించే వాళ్ళే. మనం శరీరం ఒక యంత్రం లాంటిది. అది పాతబడిపోకుండా తుప్పు పట్టకుండా ఉండాలంటే దాన్ని మనం ఉపయోగిస్తూ ఉండాలి. మీకు వచ్చిన ఏదైనా వ్యాయామం చేయండి. జిమ్‌కి వెళ్లటం, ఏరోబిక్స్, యోగా లేదా కేవలం జాగింగ్, పరిగెత్తడం లాంటివి. టెన్నిస్, స్విమ్మింగ్, స్క్వాష్, కిక్ బాక్సింగ్, సైకిల్ తొక్కటం వంటివి మీకిష్టమైన ఆటలు కూడా కూడా ఆడవచ్చు. మనం వ్యాయామం చేసేటప్పుడు మనకి చెమటపట్టి చర్మం మీది రంధ్రాలు తెరుచుకుంటాయి. అప్పుడు శరీరంలోని విష పదార్థాలు బయటికి పోతాయి. రక్తప్రసరణ మెరుగై విభిన్న అవయావాలనకి ప్రాణ వాయువు అందుతుంది. రెండు నెలలు వ్యాయామం చేశాకా అవంతి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. కౌన్సెలింగ్ ద్వారా రోజూ తప్పని సరిగా గంటసేపు వ్యాయామం చేసేలా ఆమె తన జీవనవిధా నాన్ని మార్చుకుంది. వారానికి ఐదు రోజులు వాటిని చేసింది. ఇప్పటికి చేస్తూనే ఉంది. బలం శరీర దారుఢ్యానికి సంబంధించి మనం చివరన మాట్లాడ బోయే అంశం. బలం, బలమంటే ఏమిటి? మీరు శరీరాన్ని ఎంత వరకూ శ్రమకి గురిచేయ్యగలరు అనేదాన్ని కొలిచేదే బలమంటే. అంటే మీరొక ట్రాలీ (బండి)ని తోసేప్పుడు, సరుకులను నిండిన బరువైన సంచులు ఎత్తేట ప్పుడు, ఆఖరికి ఒక సీసా మూత తీయాల్సి వచ్చిన ప్పుడు కూడా మీరు బలాన్ని ప్రదర్శిస్తారు. నీ పనులన్నీ చేసేందుకు మీరు శక్తిని వినియోగించాల్సి ఉంటుంది. కీళ్ళ విషయంలో వంగే గుణం ఎంతో ముఖ్యమైనప్పటికీ మన కండరాలకి బలమే ముఖ్యం. జబ్బలకి వ్యాయామాన్నిచ్చేందుకు పర్వతాసనం. లేదా కొండ భంగిమ వేయమని సలహా ఇస్తారు.కాళ్ళకి బలం చేకూరాలంటే ఉత్కటాసనం వేయాలి. అది కాలి వేళ్ళకి, కీళ్ళకి, పాదాల లోని కండరాలకి కూడా మంచిది. బలాన్ని పుంజుకునేందుకు రకరకాల భంగిమల్లో సంతోలనాసనం వేయవచ్చు. పొట్ట భాగానికి నౌకాసాన్ని మించింది లేదని బల్లగుద్ది చెప్పగలను. మీరు నౌకాసనం వేసేటప్పుడు పొట్టలోని కండరాలు ఒత్తిడికి గురవుతాయి. దాని వల్ల ఇన్సులిన్ వెలువడి, జీర్ణక్రియకి దోహదం చేస్తుంది. నౌకాసనం క్రమం తప్పకుండా వేస్తే మీ పొట్టలోని కండరాలకి బలం వస్తుంది. అప్పుడు మీరు ఇతరుల కన్నా త్వరగా సిక్స్ ప్యాక్‌ని సంపాదించు కోగలుగుతారు.



ఆధ్యాత్మికం

బాష్పాభిషేకం

నీటితో నేల మెత్తబడుతుంది. కన్నీటితో హృదయసీమ మెత్తబడుతుంది. కష్టాలు, దుఃఖాలు, కఠోర కర్మఫలాలు తారసిల్లినపుడు మనసుకు పదునెక్కుతుంది. భావనా ప్రవాహం అడ్డులేకుండా ప్రవహిస్తుంది. లేమిలో లేనితనమే కాదు: మరేదో కూడా ఉంది. ఉన్నవారికి లేనిదేదో లేనివారి కది ఉంది. నెలసరి స్వల్ప జీతాన్ని తీసుకొని ఒక పేదవాడు ఇంటికొస్తాడు. "త్వరలో దసరా వస్తూ ఉంది. నా జీతంలో నువ్వొక చీర కొనుక్కో" అంటాడు భార్యని. నాకెందుకండి. ఇంట్లో ఉండేదాన్ని. ఎవరు చూడొస్తారు! మీరు పదిమందిలో తిరిగేవారు. ఈసారికి మీరే ఒక జత బట్టలు తీసుకోండి" అంటుంది ఆమె తన భర్తతో. నీకంటే నీకంటూ ఇద్దరూ వాదించుకుంటారు. ఇక్కడ ఎంతో భావపుష్టి ఉంది. ప్రేమ పుష్టి ఉంది. ఆ తియ్యని వాదంలో ఏదో అవ్యక్త వాదం ఉంది. లేకపోతే వాళ్ళిద్దరి కళ్లు ఎందుకు చెమ్మగిల్లుతున్నాయి? బీరువాల నిండా బట్టలు కుక్కిన ఇంట్లో ఇలాంటి మధుర సన్నివేశాన్ని ఊహించలేము. ఎవరికెన్ని బట్టలున్నాయో ఎవరికీ తెలీదు. చాకలికి తప్ప. రుచి ఎలా వస్తుంది ఆకలుంటే తప్ప! భక్తుని హృదయ సౌందర్య బాధల్లో వ్యక్తమౌతుంది. బాల్యంలో తల్లిపై ఎనలేని ప్రేమ ఉంటుంది. పెరిగే కొద్దీ అది తగ్గిపోతూ ఉంటుంది. పైగా తల్లిలో మనకు నచ్చనివి చాలా కన్పిస్తాయి. పెరిగింది ఏమిటో! ఎందుకో! తేలికగా అర్థమయ్యే విషయం కాదది. అంత ఎత్తు ఎదిగాక తల్లి అవసరం లేకపోవచ్చు గాని, దుర్భర చింతలు, దుఃఖాలు చుట్టుముట్టినపుడు మాత్రం ఆ తల్లి ఒడిలో తల పెట్టుకొని ఏడవాలనిపిస్తుంది. తెగిన ప్రేగు అతుక్కునేదిక్కడే. ఆ ఓదార్పు మరొకచోట రాదు. ఆ పలకరింపు మరో నోటి నుండి వినపడదు. అంతే జగత్పిత విషయంలో కూడా. భగవంతుడు మనకు నోరిచ్చాడు. అన్నం పెట్టాడు. కళ్ళిచ్చాడు. సౌందర్యాలను సృష్టించి పెట్టాడు. చెవులి చ్చాడు. శ్రావ్యమైన శబ్దాల్ని వినిపించాడు. ప్రాణమిచ్చాడు, మనసిచ్చాడు, హృదయమిచ్చాడు, ప్రేమను పంచాడు. ఇంత చేసినవాణ్ణి ప్రేమించేందుకు ముందు, వెనుకలాడుతున్నాం. పలకరించేందుకు తీరికలేదంటున్నాం. మాటిచ్చిన వాణ్ణి గూర్చి ఒక్కమాట చెప్పడానికి మన అంతస్తులు అడ్డొస్తున్నాయి. కళ్ళిచ్చిన వాణ్ణి చూచేందుకు కాళ్లు కదలనంటాయి. చేతులిచ్చిన వాడికి రెండు చేతులను జోడించి నమస్కరించడానికి మన గౌరవాలు అడ్డుగోడలై నిలిచాయి. నేడు గౌరవాలు చేరువయ్యాయని అతనిని తప్పు పడితే ఎలా? మన తప్పును మనం తెలుసుకోవాలి. పశ్చాత్తాపంతో కుమిలిపోవాలి. ప్రాయశ్చిత్తంగా కన్నీటిని పారించాలి. నా అవగుణాలను మనసులో పెట్టుకోకు తండ్రీ! అని ఆర్తితో అర్థించాలి. ప్రార్థించాలి.

అని పరమాత్మ సమస్థితిని అద్భుతంగా వర్ణించింది భగవద్గీత. చేసినవన్నీ చెదిరిపోనీ. కానివన్నీ కాలిపోనీ. మాలిన్యాలన్నీ మండిపోనీ. మాయ అన్నీ మాసిపోనీ. సముడు నిన్ను సమంగా చూసుకుంటాడు. తనపేరును తాను కాపాడుకుంటాడు. పరుసవేది ఏది పట్టినా, ముట్టినా అది పసిడిగా మారుతుంది. లోహము ఉండే ప్రదేశము లోపభూయిష్టం కావచ్చు. బంగారు బుద్ధి ఎందుకు మారుతుంది? అగ్ని దేన్నయినా సమమంగా దహింపచేస్తుంది. అందుకే పవిత్ర విభూతిగా వెలుగుతోంది. సమత్వం గలవాడు వెలిగేవారే. వెలిగించేవారే. ఆర్పే బుద్ధి వారికుండదు. పరమాత్మ కూడా అంతే. **అభేద దర్శనం జ్ఞానం** "అభేద దృష్టి కలిగియుండుటయే జ్ఞానము" అన్నది స్కందోపనిషత్తు.

- చైతన్యానంద

కష్టంతో కాదు ఇష్టంతో చేయాలి



మనస్విని

నమస్కారం మేడమ్, నా పేరు తపస్వి. నేను ఒక గవర్నమెంటు ఆఫీసులో పనిచేస్తున్నాను. ఈ మధ్య నాపై అధికారి నాకు సంబంధం లేని పనులను నాకు తరచుగా అప్పచెబుతున్నారు. దీంతో పనిఒత్తిడి పెరగడం వల్ల చిరాకు, విసుగుతో నాకు సంబంధం లేని ఇతర పనులను చేయలేను అని కరాఖండిగా చెప్పాను. దాంతో నాపై అధికారి నాకు 'మెమో' ఇచ్చారు. మెమో ఇస్తారని నేను అసలు ఊహించలేదు. మెమో తీసుకోవడం కూడా నాకు ఇష్టం లేదు. నేను ఏమైనా తప్పుగా నాపై అధికారితో ప్రవర్తించా నంటారా? నాదికాని పని నేనెందుకు చేయాలి? నా పనులు అన్నింటిని పక్కనపెట్టి ఆవిడ పనులు చేస్తూపోతే నా పనులను నేను ఎప్పుడు ముగించాలి? ఎందుకు నాపై అధికారి నా బాధను అర్థం చేసుకోరు. ఈరకమైన ఆలోచనలతో నా మనసు ఆందోళన చెందుతుంది. దయచేసి నా సమస్యకు సరైన పరిష్కారాన్ని తెలియచేయగలరని ఆశిస్తున్నాను.

- తపస్వి, ఘట్‌కేసర్



డా॥ శారద
సైకాలజీ ప్రొఫెసర్

ముందుగా మీరు ఈ వ్యతిరేక ఆలోచనల నుండి బయటపడాలి. ముందుగా మీరు సానుకూలంగా ఆలోచించటం అలవర్చుకోవాలి. మీకు ఆ పని సంబంధం లేదని మీరు అనుకోవచ్చు. కానీ మీ బాస్ అలా అనుకోవటం లేదు. అందువల్లనే ఆమె మీకు పని ఇస్తుండవచ్చు. ఏదిఏమైనా, మీరు మీపై అధికారిని మెప్పించవలసిందే. సానుకూలంగా సంబంధాలు ఉంటే, పని చేసే ఆఫీసు వాతావరణం బాగుంటుంది. ఇలా మనఃస్పర్ధలతో ఉంటే, ఎన్నో చిక్కులు. అందువల్ల మీరు ఇష్టంగా పని చేసుకొని పోవాలి. ఆనందంగా పనిచేసుకొనిపోవాలి. సత్సంబంధాలు కొనసాగించాలి. సానుకూల దృక్పధాన్ని పెంపొందిచుకోవాలి. అలా మీ వల్ల కాకపోతే, మీకిష్టమైన మరొక ఉద్యోగం చూసుకోవచ్చు. ఏదిఏమైనా శారీరకంగా, మానసికంగా ఆనందంగా ఉండాలి. ప్రతిదినం, దినచర్య ఉత్సాహంతో నింపుకోవాలి. ఏ విషయంలోనూ మనసును కష్టపెట్టు కోరాదు. ప్రతి పనిలోనూ ఆనందాన్ని ఆస్వాదించాలి. అలాం టి పనిని ఎంచుకోవాలి. ఇది తప్పక చేయవలసిన పని.

అత్తగారి ఆంక్షలతో విసుగు

నమస్కారం మేడమ్, నాపేరు సృజన. నాకు ఈ మధ్యనే పెళ్లి అయింది. నేను ఇంట్లో ఏపని చేయాలన్నా అత్తగారిని సంప్రదించి ఆవిడ దానికి సరే అంటేనే నేను చేయాలి. లేదంటే చేయకూడదు. అత్తగారికి వ్యతిరేకంగా ఏమీ చేయకూడదు. మా అత్తగారికి నా ఇష్టాలతో అస్సలు పనిలేదు. నేను, నా భర్త సరదాగా అమెరికాకు వెళ్దామని నిర్ణయించుకున్నాం. కానీ మా అత్తగారు కొద్ది నెలల తర్వాత వెళ్లమని చెబుతున్నారు. మా అమెరికా ప్రయాణానికి మా అత్తగారు డబ్బులు సాయం చేస్తారు కాబట్టి, ఆవిడ ఒప్పందం తప్పనిసరిగా తీసుకోవాలని నా భర్త అంటున్నారు. పెళ్లైన కొత్తలోనే ఈ రకంగా మామీద ఆంక్షలు పెడుతుంటే, ముందుముందు నా పరిస్థితి, నా సంసారం ఎలా ఉంటుందో అని భయంగా ఉంది. నా మనసు స్థిమితంగా ఆలోచించలేకపోతోంది. సరిగా నిద్రపట్టడం లేదు. దయచేసి నా సమస్యకు సరైన పరిష్కారమార్గాన్ని తెలియచేయగలరని ఆశిస్తున్నాను.

- సృజన, హైదరాబాద్

మీరు మీ సమస్యను చక్కగా పరిష్కరించుకోగలరు. ఏదిఏమైనా గృహవాతావరణం ఆహ్లాదంగా ఉంచుకోవాలి. అత్తాకోడళ్ల మధ్య ప్రేమానుబంధాలు ఉండాలి. ఆజ్ఞలు, ఆంక్షలు కాదు. మీరు మీ అత్తగారి వనరుల మీద ఆధారపడితే, ఆమె మాటలు మీరు తప్పక వినవలసిందే.

అలా ఆధారపడకపోతే మీరు మీ సొంత నిర్ణయాలు తీసుకోవచ్చు. ఏదిఏమైనా ఇలాంటి నిర్ణయాలు, కుటుంబ పరస్పర ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఉద్వేగపరంగా, ఇరువురూ, ఆనందంగా ఉండాలి. పరస్పరం, అభియోగాలు వేసుకుంటూ ఉంటే, సంబంధ బాంధ్యవ్యాలు ఆరోగ్యంగా ఉండవు. అందువల్ల చక్కగా చర్చించుకొని, ప్రేమ, ఆప్యాయతలుంచుకోవాలి. కుటుంబం సభ్యులు ఆనందంగా పంచుకోవాలి. ప్రేమానుబంధాలు పంచుకోవాలి. అప్పుడు ఏపని చేసినా ఆనందభరితంగా ఉంటుంది. పరస్పరం ఐకమత్యంగా ఉంటారు.

స్వల్పనిద్రతో జ్ఞాపకశక్తి మెరుగు

పగటిపూట పని మధ్యలో చిన్న కునుకు తీయడానికి ఎంతో ఇష్టాన్ని ప్రదర్శించేవాళ్లను చూస్తాం. ఈ మాత్రం కునుకుపాట్లు ఏం ఆనందాన్ని ఇస్తాయని! అని పెదవి విరిచేవాళ్లు కూడా ఉంటారు. అయితే కేవలం ఆరునిమిషాల నిద్ర కూడా పెద్ద మేలు చేస్తుందని తాజా పరిశోధనల్లో వెల్లడైంది. ఆ మేలు కూడా చిన్నదేం కాదు...జ్ఞాపకశక్తిని పెంచుతుందట ..జర్మన్ పరిశోధకులు వెల్లడించిన వివరాల ప్రకారం పగటిపూట పనుల గందరగోళం మధ్య చిన్నపాటి కునుకు తీసినా అది జ్ఞాపక శక్తి, మానసిక ప్రవర్తనలపై ప్రభావం చూపగలదు. కొంతమంది వాలంటీర్లతో నిర్వహించిన ఈ పరిశోధనలో మొదట 30 పదాలలిస్టును వారికి వినిపించి తరువాత మెమరీ టెస్ట్ నిర్వహించారు. అయితే పదాలు చెప్పిన తరువాత కొన్ని గంటలు వ్యవధి ఇచ్చి ఆ వ్యవధిలో కొంతమందిని మాత్రమే ఆరు నిమిషాలు నిద్రపో వడానికి అనుమతించారు. మిగతావారు మేలుకొనే ఉన్నారు. ఎక్కువ పదాలను గుర్తుంచుకోగలిగారు.





శ్రీమతిగారు నిద్రపోలేదు

రీసెంట్‌గా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తనసతీమణి ఉపాసనతో కలిసి భాగమతి స్పెషల్‌షో చూశారట.. ఆ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు.. రాత్రంతా మా శ్రీమతిగారు నిద్రపోలేదు. అంటూ చరణ్ చెప్పటం భలే సరదాగా ఉందంటూ మెగా అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇంకా చరణ్ ఏమన్నారంటే..సినిమా నిజంగా చాలా బాగుంది.. ముఖ్యంగా అనుష్క నటన అయితే మైండ్ బ్లోయింగ్ గ్రేట్ టెక్నికల్ అండ్ ప్రొడక్షన్ వాల్యూస్ టీం. అందరూ బాగా వర్క్ చేశారు. అందరికీ శుభా కాంక్షలు అంటూ మా శ్రీమతి గారు రాత్రి నిద్రపోలేదు.. థ్యాంక్యూ మూవీ అని సరదాగా స్పందించారు. దీంతో నెటిజన్లు కూడ ఎవరి స్టైల్‌లోవారు చాలా పాజిటివ్‌గా కామెంట్స్ చేస్తూ పోస్టని షేర్ చేస్తున్నారు.





మల్టీస్టారర్ అప్‌డేట్స్

తెలుగులో మరో ఆసక్తికమైన మల్టీస్టారర్ రానుంది. అదేదో కాదు నాగార్జున , నాని మల్టీస్టారర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈసినిమాను వైజయంతీ మూవీస్ పతాకంపై ఉండొచ్చని టాక్.. అశ్వనీదత్ నిర్మించబోతున్నారు.. ఫిబ్రవరి 24న ఈసినిమా ప్రారంభం కానుంది.. కామిడీ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమా తెరకెక్కబోతోంది. ఫ్యామలీ అంతా కలిసి చూడదగ్గ సినిమాగా ఈమూవీని తీయబోతున్నారు.. ఈ చిత్రంలో నాగార్జున డాన్‌గా కన్పించగా, నాని డాక్టర్ రోల్‌లో దర్శనం ఇవ్వబోతున్నారు.. ప్రస్తుతం ఈసినిమాలో నటించబోయే హీరోయిన్ల కోసం ఎంపిక జరుగుతోంది.. త్వరలో ఆ వివరాలు తెలియనున్నాయ..



ఆయనకు గొప్పపాత్రలు రాయాలంతే

మంచు మోహన్‌బాబు ప్రధానపాత్రలో రూపొందిన చిత్రం గాయత్రి. మదన్ రామిగాని దర్శకుడు. ఈనెల 9న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు..



ఈసినిమాకు గాయత్రి అని పేరెందుకు పెట్టారు?
చాలా విషయాలు కష్టమైనవి ఉంటాయి. ఇష్టమైనవి ఉంటాయి. అలా రెండు ముడిపడి ఉండేదే గాయత్రి అలాంటి విభిన్నమైన అంశం ఈసినిమాలో ఉంటుంది.

ఈ సినిమా కథేంటి?
ఇది తండ్రి కూతుళ్ల సినిమా.. పూర్తిగా వారి మధ్యన నడిచే కథ.. ఇందులో గాయత్రిగా నిఖిల విమల్ నటించింది.

మరి గాయిత్రి పటేల్ పాత్రేమిటి?
మోహన్‌బాబుగారు చేసిన ఆ పాత్ర సినిమాలో సర్ ప్రైజింగ్‌గా ఉంటుంది. ఇప్పుడే దాన్ని రిలీల్ చేయకూడదు.. ఇంకో పాత్ర పేరు శివాజీ.

మరి విష్ణు పాత్ర ఎలా ఉండబోతోంది?
విష్ణుపాత్ర ఇద్దరు మోహన్‌బాబుల్ల ఒకరికి యంగర్ వెర్షన్.. అది ఎవరికి అనేది సినిమా చూసే తెలుసుకోవాలి

మోహన్‌బాబు సీనియర్ హీరో. ఎలా డీల్ చేశారు?
ఆయన మహానటుడు..అంతటి నటుడ్ని ఎలా హ్యాండిల్ చేయగలనా అన్పించేది.. ఎస్వీ రంగారావు, ఎన్టీఆర్, ఎఎన్నార్, శివాజీ గణేశన్ లాంటి మహానటుల జాబితాలో ఆయనుంటారు.. ఆయనకు గొప్ప పాత్రలు రాయాలంతే..

మోహన్‌బాబు కథలో ఇన్‌వాల్వ్ అయ్యారా?
అంటే ఆయనకిది రీలాంచ్ లాంటిది.. ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు.. ఉపయోపడే సలహాలు ఎన్నో ఇస్తారు.. మోహన్‌బాబు ఎవరు ఏ సలహా చెప్పినా ఒకటికి నాలుగుసార్లు ఆలోచిస్తారు.. అదే ఆయనలోని గొప్ప క్వాలిటీ.

సినిమా చూస్తుంటే కొంత పాతదిగా ఉందనిపిస్తోంది?
ఫ్యామిలీ డ్రామాల్లో కొత్త పాత ఉండదు.. అన్నిటిలోనూ ఎమోషన్ ఉంటుంది.. అవి ఎప్పుడైనా పండుతుంది. ఇక సినిమాలో ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్ ఉండటం వలన మేకింగ్ కొంత పాతగా అన్పిస్తుంది.

చాలా తక్కువ సినిమాలే చేశారు. కారణం?
ప్రత్యేక కారణం అంటూ ఏం లేదు.. నేనెప్పుడూ రేసులో లేను.. ఎందుకో అలా కుదిరేసింది.

మీ తదుపరి ప్రాజెక్టులు?
అంటే ఇంకా స్క్రిప్టు రాసుకుంటున్నాను.. ఏమీ ఫిక్స్ కాలేదు.. కానీ ఈ ఏడాది మాత్రం ఒక సినిమా తప్పకుండా చేస్తాను.. అది ఎవరితో అనేది ఇపుడే చెప్పలేను.

చిన్నచిత్రాలకూ పెద్ద అండగా

ఇండస్ట్రీకి వచ్చి దాదాపు 17 సంవత్సరాలు పూర్తికావచ్చాయి.. కానీ వాటి నాజూకు తనం , ఫిట్‌నెస్ అదే చిరునవ్వు ఆమెలో ఇప్పటికీ తొణికిసలాడుతంటాయి.. చిరంజీవి నుంచి శర్వానంద్ , ఆనంద్‌రాజా వరకు ఈమె నటించని హీరో లేరు. ఇక ఈమె చేతిలో ఇప్పటికి అరడజను సినిమాలు ఉన్నాయి.. సీనియర్ స్టార్స్ సరసన కూడ అవకాశాలు దక్కించుకుంటోంది.. ఇక కొన్నిచిత్రాల్లో కీలకపాత్రలు వస్తే ఓ పదిపదిహేను రోజుల కాల్షీట్లు కేటాయించి నిర్మాతలకు అందుబాటులో ఉంటూ చిన్న చిత్రాలకు కూడ పెద్ద అండగా, ఎస్సెట్‌గా మారటంతో ఈమెకి వరుస అవకాశాలు లభిస్తున్నాయి.. కాగా ప్రస్తుతం కల్యాణ్‌రామ్, వీరభోగవసంతరాయులు, నరగాసురన్‌లో నటిస్తోంది..



చరణ్, ఎన్టీఆర్ మూవీలో

బాహుబలి తర్వాత జక్కన్న రాజమౌళి స్టార్ హీరోలు రామ్‌చరణ్, ఎన్టీఆర్‌లతో కలిసి మల్టీస్టారర్ చేస్తున్న సంగతి తెలిసిందే.. ప్రస్తుతం ఈసినిమాకు సంబంధించిన స్క్రిప్టు వర్క్ జరుగుతోంది.. ఈ సినిమా గురించి విన్పిస్తున్న రకరకాల కథనాల మేరకు ఈసినిమా చరణ్, తారక్‌లతోపాటే మరొక ముఖ్య పాత్రలో ఇంకో స్టార్ హీరో కన్పిస్తారని తెలుస్తోంది.. ఇపుడు ఆపాత్రలో బన్నీ నటిస్తారని కూడ అంటున్నారు.. మరి ఈ విషయంపై పూర్తిక్లారిటీ రావాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే మరి.. కాగా ఎన్టీఆర్ త్రివిక్రమ్ సినిమాతోను, చరణ్ రంగస్థలం, బోయపాటి శ్రీను చిత్రాలతో బిజీగా ఉన్నారు.



'గున్న' లోగో ఆవిష్కరణ



సాలగ్రామ్ సినిమా పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం గున్న.. విప్లవ్ కె.దర్శకత్వం వహిస్తున్నారు.. నేపథ్యాన్ని , పాత్రల స్వభావాన్ని తెలిపేందుకు రూపొందించిన ప్రీపోస్టర్‌ను, లోగోను సీనియర్ దర్శకుడు కె.రాఘవేంద్రరావు శుక్రవారం విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, లోగో డిజైన్ చాలా బాగుందని అన్నారు . సినిమా చక్కని విజయాన్ని అందుకుని టీమ్‌కు మంచి పేరు, నిర్మాతకు లాభాలు రావాలన్నారు.. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, 16 ఏళ్ల వయసులా నిత్యనూతనంఆ ఆలోచించే రాఘవేంద్ర రావుగారి చేతులమీదుగా పోస్టర్ విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. పసి వయసుకు, యుక్త వయసుకు మధ్య 'గున్న' ప్రాయంలో ఉన్న కొందరు స్నేహితుల కథతో తెరకెక్కుతున్న చిత్రమిదని అన్నారు.. సామ్రాట్, ప్రజ్ఞాత, నిఖిల్, ఆర్మాన్, మెహక్. ఐశ్వర్యలను ఎంపిక చేశామన్నారు.. మార్చిలో షూటింగ్ ప్రారంభించనున్నామని అన్నారు. కెఎస్వీ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.

సాయిధరమ్ తేజ్ సాయం



సూర్యాపేట జిల్లాకు రంగుల నరేష్ యాదవ్ దివ్యాంగుడు.. అంతర్జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత్ జట్టుకు ఎంపికైనా అక్కడికి వెళ్లేందుకు డబ్బులు లేక పారా అథ్లెట్ నరేష్ అనేక ఇక్కట్లు పడుతున్నారు.. ఈనెల 31న ఓప్రముఖ పత్రికలో వచ్చిన కథం చదివి వెంటనే హీరో సాయిధరమ్‌తేజ్ స్పందించారు.. గురువారం నరేష్‌యాదవ్‌కు రూ.లక్ష నగదు చెక్కును స్వయంగా అందజేశారు.. అనంతరం నరేష్ గురించిన వివరాలు , వాలీబాల్ ప్రాక్టీస్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించాలని కోరుతూ నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

పెళ్లిపై క్లారిటీ

కమల్‌హాసన్ కూతురిగా ఇండస్ట్రీకి పరిచయం అయిన హీరోయిన్ శృతి హాసన్.. ఈమె సంగీత దర్శకురాలే కాదు మంచి సింగర్ కడ ఇక ఈమెకి తన ట్రూప్‌లో భాగంగా లండన్‌కు చెందిన మైఖేల్ కోర్స్‌లేతో ఎఫైర్ ఉందని ఎప్పటి నుంచో వార్తలు వస్తు న్నాయి. అఅయినా తన ప్రేమగురించి ఆమె మాటల్లో ఎక్కడా చెప్పకపోయినా. తన చేతల్లో మాత్రం అన్నింటిని చూపించేస్తోంది.. తాను తరచూ తన బోయ్‌ఫ్రెండ్ కోసం లండన్‌కి వెళ్లటం.. వీలున్నపుడు అతను ముంబైకి రావటం కూడ జరుగుతోందనే వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే అనుకున్నట్టునేగా సంఘమిత్ర నుంచి బయటకు వచ్చింది. ఇక ఈ ఏడాది తాను మూడు ఆల్బమ్స్‌ని విడుదల చేయాలని భావిస్తున్నానని, తన జీవితం అంటే కేవలం నటనే కాదని ఆమె సెలవిచ్చింది.. బర్త్‌డే ఫొటోస్‌తో తన ప్రియుడితో ఎంతో అన్యోన్యంగా ఉన్న ఫొటోలు, సషల్ మీడియాలో పోస్ట్‌చేసిన ఆమె నేను పెళ్లి చేసుకోవటం లేదు. అంటూసెలవిచ్చింది

2.5 మిలియన్ డిజిటల్ వ్యూస్



థియేట్రికల్ ట్రైలర్‌కు అనూహ్య స్పందనఅందాల రాక్షసి, అలా ఎలా సినిమాలతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్న రాహుల్ రవీంద్రన్ హీరోగా, ఎంస్వేర్ బ్యానర్‌పై రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా దృష్టి. రీసెంట్‌గా రిలీజ్ చేసిన థియేట్రికల్ ట్రైలర్‌కు అనూహ్య స్పందన లభిస్తోంది.. 2.5 మిలియన్ డిజిటల్ వ్యూస్ సాధించి చిన్న సినిమా గా మొదలై పెద్ద బజ్‌ని క్రియేట్ చేసింది.. అవుట్ ఆఫ్ బాక్స్ ఐడియాస్ బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలను రాబడుతున్నాయి.. దర్శక నిర్మాతలు మాట్లాడుతూ, ట్రైలర్‌కి వచ్చిన స్పందన చూశాక చాలా వరకు రిలీఫ్ అయ్యాందని అన్నారు.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్, పూర్తవుతోందని, ఫిబ్రవరి రెండో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. హీరో రాహులతో పాటు వెన్నెల కిషోర్ పాత్ర సినిమాకు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌గా మారబోతుందన్నారు. రాహుల్ రవీంద్రన్ హీరోగా , పవని గంగిరెడ్డి హీరోయిన్‌గా నటిస్తున్నారు.

సోడా గోలీ సోడా గ్యాస్

ఎస్‌బి క్రియేషన్స్ పతాకంపై చక్రసీద్ సమర్పించు చిత్రం 'సోడా గోలీ సోడా'. ఈచిత్రానికి నిర్మాత భువనగిరి సత్యసింధూజ, దర్శకుడు మల్లూరి హరిబాబు.. మావన్, నిత్యనరేష్, కారుణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం అతి త్వరలో విడుదల కానున్న సందర్భంగా మీడియాతో మాట్లాడారు.. నిర్మాత



సత్యసింధూజ మాట్లాడుతూ, క్లీన్ యు సర్టిఫికెట్ వచ్చిన సోడా గోలి సోడా అంతా గ్యాసే.. చిత్రం అతి త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతోందన్నారు.. పూర్తిస్థాయి వినోదాతమకం చిత్రంగా ఉండబోతోం దన్నారు.. దర్శకుడు హరిబాబు మాట్లాడుతూ, వినోదాత్మక చిత్రాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతోనే ఈచిత్రాన్ని నిర్మించటం జరిగిందన్నారు.

కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్, నిఫ్టీల్లో అపారనష్టాలు

ముంబయి,ఫిబ్రవరి 2: ఇన్వెస్టర్ల పెట్టుబడులపై దీర్ఘకాలిక మూలధన లబ్ధిపన్ను విధించేందుకు కేంద్రం నిర్ణయించడంతో స్టాక్‌మార్కెట్లు ఒక్కసారిగా కుప్ప కూలాయి. 30షేర్ బిఎస్ఇ సెన్సెక్స్ 839 పాయింట్లు దిగువన ముగిస్తే నిఫ్టీ 10,760 పాయింట్లవద్ద స్థిరపడింది. సెన్సెక్స్ ఒక్కసారిగా 839.91 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ కూడా 256.30 పాయింట్లు దిగజారింది. మొత్తంట్రేడర్లు ఇన్వెస్టర్లు తమతమ పెట్టుబడులను వెనువెంటనే విక్రయించుకోవడం ప్రారంభించడంతో మార్కెట్లకు అపారనష్టం వాటిల్లింది. దీర్ఘవ్యవధి మూలధనం లబ్ధిపై పన్ను పదిశాతం విధిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉటంకించడంతో దేశీయ విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపించారు. మూలధనంపై లబ్ధి లక్ష రూపాయలు దాటితే పదిశాతం పన్నుగా విధించారు. ఇన్వెస్టర్లు ఈ పన్నుపైనే ఎంతో కలవరం వ్యక్తం చేసారు. అంతేకాకుండా ఆర్థికలోటు 3.3శాతంగా ఉంటుందని, వచ్చే ఏడాది 3.5శాతానికి పెరిగే వీలుందన్న అంచనాలు కూడా వెల్లడి కావడంతో రెండుసూచీలు కూడా 2.7శాతం చొప్పున నష్ట పోయాయి. బిఎస్ఇ ఈ వారంలోనే సుమారు వెయ్యి పాయింట్లు దిగజారినట్లు తేలింది. బిఎస్ఇలోని అన్ని విభాగ సూచీలు నష్టాల్లోనే ముగిసాయి. రియాల్టీ, యుటిలిటీ, విద్యుత్ రంగాలకు భారీ నష్టాలు వాటిల్లాయి. బజాజ్ ఆటో, భారతి ఎయిర్‌టెల్, యాక్సిస్‌బ్యాంకు మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి మేజర్ కంపెనీల షేర్లు కూడా నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి. ఇక మిడ్‌క్యాప్ సూచీలు కూడా 4.03శాతం చొప్పున దిగజారితే స్మాల్ క్యాప్‌సూచీ 4.65శాతం క్షీణించింది. శుక్రవారం ప్రారంభంలోనే 52వారాల కనిష్టం నుంచి ప్రారంభం అయింది. అంతకుముందురోజు 52 వారాల గరిష్టానికి వెళ్లింది. బడ్జెట్‌రోజు అయితే 52 వారాల అత్యంత కనిష్ట స్థాయి నమోదుచేసుకోవడం గమనార్హం. ఇక భారతీయరూపాయి కూడా నష్టాల్లోనే నడిచింది. అమెరికా డాలర్‌తో భారతీయరూపాయి క్షీణించింది. పదేళ్ల బాండ్ల రాబడులు ఉదయం నష్టాల నుంచి రికవరీ అయ్యాయి. రూపాయి మారకం 63.82 రూపాయలుగా నడిచింది. అంతకుముందు రోజు 64.03 కంటే .016శాతం నష్టపోయింది. దేశీయంగా రూపాయి



64.12వద్ద ప్రారంభం అయి ఒకదశలో డాలరుకు 64.20గా నడిచింది. పదేళ్ల బాండ్ల రాబడులుసైతం 7.529శాతంగా రాబడులు వచ్చాయి.అయితే అంతకు ముందురోజు రాబడులతో పోలిస్తే ఏడు బేసిస్ పాయింట్లు తగ్గాయి.మార్కెట్ల పరంగా యూరోపియన్ మేజర్ స్టాక్ మార్కెట్లు అమెరికా ఉపాధి గణాంకాల ఆధారంగా నడిచాయి. లండన్ బెంచ్‌మార్క్ ఎఫ్‌టిఎస్ఇ 100 0.1శాతం దిగజారితే యూరోజోన్లో ప్యారిస్ సిఎసి 0.4శాతం నష్టపోయింది. జర్మనీడిఏక్స్ 30 సుమారు 0.4 శాతం దిగజారింది. ఇక ఎలాంటి క్రిప్టోకరెన్సీలకు అనుమతిలేదన్న కేంద్రమంత్రి జైట్లీ ప్రకటనతో బిట్ కాయిన్‌మార్కెట్ 15శాతం దిగజారింది. రికార్డు స్థాయి 19,511 డాలర్లకు పెరిగినతర్వాత క్రమేపీ తగ్గుముఖం పట్టింది. అంతర్జాతీయంగాప్రభుత్వాలు ఈ క్రిప్టోకరెన్సీగ్గ్‌పై దృష్టిసారించడం, ఆంక్షలు ప్రకటించడంతో ఒక్కసారిగా పతనం ప్రారంభం అయింది. ధరల్లో అవకతవకల లోపాలున్నాయని, ఎక్స్ఛేంజీల్లో హ్యాకింగ్ వంటి ఆందోళన కరపరిణామాలు పోటుచేసుకోవడంతో క్రిప్టో కరెన్సీలో కీలకమయిన బిట్‌కాయిన్ భారీ పతనం చవిచూసింది. ఈవారంలోనే ఫేస్‌బుక్ క్రిప్టోకరెన్సీ యాడ్స్‌పై నిషేధం ప్రకటించింది. ఇది కేవలం ఒక బబుల్ మాత్రమేనని ఇన్వెస్టర్ నిపుణులుసైతం అంగీకరిస్తున్నారు. ఫిచ్‌రేటింగ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ ఎక్కువ రుణభారం వల్ల భారతరేటింగ్ అప్‌గ్రేడేషన్‌కు ఆటంకాలు వస్తున్నట్లు వెల్లడించింది. మొత్తం మీద ఇన్వెస్టర్లు అందరూ ఎల్‌టిసిజి పన్నును విధించడంపైనే తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నారు. బజాజ్ ఆటో, భారతి ఎయిర్‌టెల్, యాక్సిస్‌బ్యాంకు, మారుతిసుజుకి ఇండియా టాటాస్టీల్ వంటి కంపెనీలు నాలుగుశాతం చొప్పున నష్టపోయాయి. సెన్సెక్స్ 2015ఆగస్టు 24వ తేదీ ఒక్కరోజే 1624.51 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీకూడా ఆరోజు10,800 పాయింట్లు దిగువకు వచ్చింది. భారత్ ఈక్విటీ మార్కెట్లపరంగా బడ్జెట్‌ప్రభావం మెండుగా ఉన్నట్లు తేటతెల్లం అయింది. బడ్జెట్‌రోజు కూడా భారత్ మార్కెట్లు ఆసాంతం అనిశ్చితితోనే నడిచాయి. చివరకు స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. సెక్యూరిటీ లావాదేవీలపన్నుకు ఎలాంటి మార్పులు లేకుండా ఈక్విటీ పెట్టుబడులపైనే దీర్ఘవ్యవధి మూలధన లబ్ధిపన్నును ప్రయోగించింది. దీనివల్లమార్కెట్లు కొంత మేర దెబ్బతిన్నాయని బాయ్ ఆక్సా మ్యూచువల్‌ఫండ్ సూ అలోకింగ్ వెల్లడించారు. బిఎస్ఇలో జాబితా అయిన కంపెనీల మార్కెట్ విలువలు ఒక్కోటి 48 లక్షల 54వేల 452 కోట్లుగా ఉన్నట్లు సమాచారం. ఇక ఎస్‌అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 839.91పాయింట్లు నష్టపోయింది. ప్రభుత్వరంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా ఈనెల తొమ్మిదవ తేదీ సమావేశంలో ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వానికి షేర్ల కేటాయింపుపై అంశంపై దృష్టిపెడుతుంది. బ్యాంకుకు మూలధననిధులు 5375 కోట్లు అందుతాయి. ప్రస్తుత పన్నువిధానం వల్ల విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక మూలధన లబ్ధిపన్నుకు గురవుతారు. వీటిపైపదిశాతం పన్నువిధిస్తారు. ఈక్విటీ లేదా ఈక్విటీ ఆధారిత నిధులు లేదా ఒక బిజినెస్ యూనిట్ వంటివాటివిలువలు పెరిగేవీలుంటే మాత్రమే ఈపన్ను పడుతుంది. బిజినెస్‌ట్రస్టులు ఆదాయపు పన్ను మినహాయింపులో ఉన్నాయి. బడ్జెట్‌పరంగా మార్చి దేవినెస్టర్ల ఎఫ్ఐఐలు ఈ పన్ను చెల్లించాల్సి ఉంటుందని లక్షరూపాయల లబ్ధికి పైబడితే పన్ను పదిశాతంగా ఉంటుందని స్పష్టం చేయడంతో ఎఫ్ఐఐలకు ఈ ప్రతిపాదనలు నచ్చలేదని తెలుస్తోంది.

లాభాలు / నష్టాలు

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
టెక్‌మహీంద్రా	616.95	1.05
కోరమండల్	548.05	0.60
టిసిఎస్	3149.15	0.33
గ్లెన్‌మార్క్	590.85	0.31
ఎంఎఫ్ఎస్ఎల్	543.60	0.34
హిందుస్తాన్‌యూనిలీవర్	1372.70	0.10
హెచ్‌సిఎల్	988.25	0.26
సనోఫీ	4974.40	0.24
ఫినోలెక్స్ ఇండియా	652.55	0.87
బ్యాంక్‌ఆఫ్‌బరోడా	153.05	0.49
గోద్రెజ్ సిపి	1048.85	0.08

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

భెల్	93.30	-6.98
జెట్‌ఎయిర్‌వేస్	685.60	-10.78
డిఎల్ఎఫ్	223.15	-8.83
రిలయన్‌ఫ్రా	449.70	-8.72
ఐడిబిఐ	58.80	-7.62
ఐడిఎఫ్‌సిబ్యాంకు	52.75	-5.97
జెకెటైర్స్	174.35	-7.21
జిఎమ్ఆర్ ఇన్‌ఫ్రా	19.25	-15.38
ఎన్ఎండిసి	132.70	-6.35
ఎంఆర్‌పిఎల్	117.35	-8.82
ఆర్‌టిఎన్‌పవర్	6.63	-6.22

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	70
డ్రెస్స్‌డ్	(Dressed)	92
విత్ స్కిన్	(with skin)	133
స్కిన్‌లెస్	(Skinless)	152

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (3 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60		(Retail Price Rs.4.60)
విజయవాడ	412	Vijayawada
గోదావరి	412	Godavari
విశాఖపట్నం	412	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	447	Mumbai
న్యూఢిల్లీ	425	New Delhi
కోల్‌కతా	464	Kolkata
బెంగళూరు	408	Bangalore
నమక్కల్	390	Namakkal

బులియన్ ధరలు

	2 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30830	30860
22 క్యారెట్లు (10గ్రా)99.5	28950	28980
వెండి .999 (కేజి)	42441	42459
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30800	30830
22 క్యారెట్లు (10గ్రా)99.5	28920	28950
వెండి .999 (కేజి)	42436	42452
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30810	30880
22 క్యారెట్లు	28930	28900
వెండి బార్ (కేజి)	42425	42466
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30820	30840
22 క్యారెట్లు (10గ్రా)	28940	28960
వెండి (కేజి)	42452	42470
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30810	30880
22 క్యారెట్లు (10గ్రా)99.5	28930	28900
వెండి .999 (కేజి)	42441	42459
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30810	30880
22 క్యారెట్లు	28930	28900
వెండి బార్ (కేజి)	42441	42459

కేటాయింపులు సరే..నిధులేవీ?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: దేశంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ రంగం పరిస్థితులు అంతగా బాగాలేవని, ఈ రంగాల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించాలనే ఉద్దేశంతో కేంద్ర బడ్జెట్‌కు రూపకల్పన చేశామని చెపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ మాటలకు వాస్తవ కేటాయింపులకు ఎక్కడా పొంతన లేదు. కొత్తగా ప్రకటించిన కొన్ని పథకాలకు నిధులే కేటాయించకపోగా, కొన్ని పథకాలకు కొసరు నిధులను మాత్రమే కేటాయించారు. ఇక వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ సంక్షేమాభివృద్ధి పథకాలకు గతేడాది కేటాయింపుల్లో పెంచిన శాతం కన్నా తక్కువశాతంలో కేటాయింపులను పెంచారు. మరికొన్ని పథకాలకు తగ్గించారు. ఉదాహరణకు వ్యవసాయరంగానికి కేటాయింపులను మొత్తం ఈ ఏడాది 12.8శాతం పెంచారు. అందులో గ్రామీణ రంగానికి పెంచినది 1.8శాతం. అంతకుముందు బడ్జెట్‌లో ఈ పెంపు 19శాతంగా ఉంది. అలాగే సామాజిక రంగానికి సంబంధించిన స్కీములకు కేటాయింపులు 14.5శాతం పెంచారు. అదే 2016-17 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఈ కేటాయింపుల పెంపు 21.4శాతంగా ఉంది. ఆరోగ్య రంగానికి కూడా కేటాయింపుల పెంపు 2.8శాతం మాత్రమే ఉంది. అంతకుముందు బడ్జెట్‌లో ఈ పెంపు ఏకంగా 36.5శాతంగా ఉంది. గ్రామీణ వ్యవసాయ, మత్స్యకారుల అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ అట్టహాసంగా ఫిషరీస్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను పదివేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఈ నిధికి ప్రస్తుత బడ్జెట్‌లో 47కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారు. పదివేల కోట్లు కావాలంటే కేంద్రానికి ఎన్ని వాయిదాలు కావాలి, ఎన్ని బడ్జెట్‌లు కావాలి? అలాగే ప్రస్తుతం దేశంలో ఉన్న 585 వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీల యార్డులను అభివృద్ధి చేయడంతో పాటు కొత్తగా 22వేల గ్రామీణ మార్కెట్ యార్డులను ఏర్పాటుకు మార్కెట్ మౌలిక సౌకర్యాల అభివృద్ధి నిధికి రెండు వేల కోట్ల రూపాలయను ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈ నిధుల కేటాయింపుల



గురించి జైట్లీ ప్రసంగంలోని, బడ్జెట్ ప్రతిపాదనల్లో గానీ ప్రస్తావనే లేదు. ఈ నిధులను ఎక్కడి నుంచి తీసుకొస్తారు? గ్రామీణుల ఇళ్లల్లో విద్యుత్ వెలుగులు నింపేందుకు తీసుకొచ్చిన ప్రధాన మంత్రి సౌభాగ్య యోజన కోసం 16000కోట్ల రూపాయలను కేటాయించిన విషయం తెలిసిందేనని జైట్లీ చెప్పారు. వాస్తవానికి 2017-19సంవత్సరం వరకు అంటే, రెండేళ్లకు కేంద్రం ఇప్పటికే 16,320కోట్ల రూపాయలు మంజూరుకు అనుమతి తెలిపింది. ఆ మొత్తంలో 12,320కోట్ల రూపాయలు కేంద్రం వాటా కాగా, మిగతా సొమ్మును ఆయా రాష్ట్రాలు చెల్లించాల్సి ఉంది. ఆ మొత్తంలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం 3,600 కోట్లరూపాయలను విడుదల చేయాల్సి ఉండగా, కేవలం రెండు వేల కోట్ల రూపాయలను విడుదల చేసింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి 8,720కోట్ల రూపాయలను విడుదల చేయాల్సి ఉండగా, బడ్జెట్‌లో 3,500 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించింది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం కోసం అమలు చేస్తున్న దీన్ దయాల్ ఉపాధ్యాయ్ గ్రామ్ జ్యోతి యోజన అనే మరో కేంద్ర విద్యుత్ పథకానికి ఈసారి 30శాతం నిధులను తగ్గించారు. గ్రామీణ ప్రాంతాల్లో వెదురు పంటను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 1290 కోట్ల రూపాయలతో జాతీయ వెదురు మిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. అయితే బడ్జెట్‌లో మాత్రం అందుకు 300 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారు. పేద ప్రజల సొంతింటి కలను పరిపూర్ణం చేసేందుకు ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 51లక్షల ఇళ్లను నిర్మించేందుకు కేటాయింపులను గతేడాదికన్నా తగ్గించారు. గతేడాది 23వేల కోట్ల రూపాయలను కేటాయించగా, ఈ సారి 21వేల కోట్ల రూపాయలతో సరిపెట్టారు. ఇక కేంద్ర ప్రభుత్వం బృహత్తర పథకమైన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ గ్యారంటీ పథకం కు కూడా ఈ సారి కేయింపులను పెంచలేదు. గతంలో లాగానే 56,000కోట్లకు పరిమితం చేశారు. ఇలా ఏ పథకాన్ని తీసుకున్నా గతంకంటే కేటాయింపులు ఎక్కువగా లేవు. బడ్జెట్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిపై ఎలాంటి ఫోకస్ లేదు. ఆర్థిక మంత్రి, ప్రధాన మంత్రి మాటల్లో మాత్రం ఫోకస్ బలంగా ఉంది.

అమెజాన్‌కు 200కోట్ల డాలర్ల లాభం

ముంబై, ఫిబ్రవరి 2: ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ రికార్డు సృష్టించింది. కంపెనీ చరిత్రలోనే తొలిసారి 2 బిలియన్ డాలర్ల లాభాలను (రూ.12,100 కోట్లు) ఆర్జించినట్లు అమెజాన్ రిపోర్టు చేసింది. హాలిడే సీజన్ నేపథ్యంలో తన ప్రైమ్ ఫాస్ట్-షిప్పింగ్ క్లబ్ ద్వారా మిలియన్ కొద్దీ కస్టమర్లను చేర్చుకోవడం, అమెరికా పన్నుచట్టం మార్పులు అమెజాన్‌కు సహకరించాయి. కంపెనీ రికార్డులు సృష్టించడంతో, షేర్లు సైతం లాభాల వర్షం కురిపిస్తున్నాయి. గతేడాది కొనుగోలు చేసిన హోల్ ఫుడ్స్ మార్కెట్లో ధరలు కోత, గ్రోసరీ విక్రయాలకు సహకరించనట్లు కూడా కంపెనీ పేర్కొంది. త్వరగా రవాణా, వెబ్‌సైట్ యూజర్లకు ఎక్స్‌క్లూజివ్‌గా టెలివిజన్ షోలు, కొత్త టెక్నాలజీలు, ప్రైమ్ మెంబర్లను ఎక్కువ వెచ్చింపులకు ఆకర్షించడం వంటివి కంపెనీకి సహకరించాయి. అలెక్సా డిజిటల్ అసిస్టెంట్ ప్రదర్శన అద్భుతంగా ఉందని కంపెనీ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ తెలిపారు. ఇతర కంపెనీలు, డెవలపర్లు అలెక్సాను స్వీకరించడం పెంచి తాము ఒక ముఖ్యమైన స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. కంపెనీ నికర ఆదాయం కూడా రెండింతలు పెరిగింది. డిసెంబరు 31తో ముగిసిన నాలుగో క్వార్టర్‌లో 1.86 బిలియన్ డాలర్ల నికర ఆదాయం ఆర్జించినట్లు అమెజాన్ తెలిపింది. అమెజాన్‌కు ఇది మరో సంచలన క్వార్టర్ అని జిబిహెచ్ ఇన్‌సైట్స్ విశ్లేషకుడు డేనియల్ ఐవ్‌స చెప్పారు. అన్ని ఇ-కామర్స్ హాలిడే సీజన్ సేల్స్‌లో సుమారు 50శాతం సంపాదించినట్లు పేర్కొన్నారు. విక్రయాలు కూడా అంచనాలను బీట్ చేసి 38శాతం పెరిగి 60.5 బిలియన్ డాలర్ల (రూ3.8 లక్షల కోట్లు)కు పెరిగాయి. రెవెన్యూల పరంగా కూడా ఈ క్వార్టరే అత్యధికమని కంపెనీ తెలిపింది. ప్రైమ్‌కు క్వార్టర్‌లో వారంలో 4 మిలియన్లకు పైగా సైన్-అప్స్ వచ్చాయని, చందాదారుల ఫీజులు కూడా 49శాతం పెరిగి 3.2బిలియన్ డాలర్లు (రూ.20,516కోట్లు) వచ్చినట్లు అమెజాన్ పేర్కొంది. ఈ క్వార్టర్‌లో ఈ మొత్తం మరింత పెరుగు



తుందని భావిస్తున్నామని, ఇటీవలే నెలవారీ ప్రైమ్ ప్లాన్స్ ఫీజులను అమెజాన్ పెంచిందని ఓ అనా లిస్ట్ చెప్పారు. 60 మిలియన్‌లకు పైగా అమెరికన్ ప్రజలు ప్రైమ్ చందాదారులను కలిగి ఉన్నట్లు అంచనా వేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ప్రకటనలు, ఇతర రెవెన్యూలు కూడా 62 శాతం పెరిగి 1.74బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. కంపెనీ లాభాల మార్జిన్ పెరగడానికి ప్రధాన కారణం అడ్వర్‌టైజింగ్‌లేనని అమెజాన్ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ బ్రియాన్ ఒల్సావ్స్కి అన్నారు.

టాప్ జ్యుయెలరీ షేర్ భారీ పతనం

ముంబై, ఫిబ్రవరి 2: భారీగా పతనమవుతున్న ప్రస్తుత స్టాక్‌మార్కెట్‌లో దేశంలోని అతిపెద్ద జ్యుయెలరీ రంగం కూడా కుదేలైంది. ఢిల్లీకి చెందిన ప్రముఖ జ్యుయెలరీ సంస్థ పిసి జ్యుయెలర్స్ లిమిటెడ్ షేర్లు గత కొన్ని సెషన్లుగా భారీ నష్టాలతో నిలిచింది. అయితే దీనికి కారణం ప్రముఖ ఫైనాన్షియల్ సంస్థ వక్రంజీ పిసి జ్యుయెలర్స్‌లో భారీ వాటా కొనుగోలు చేసిందన్న వార్త మార్కెట్లో హాల్‌చల్



చేయడమే. జనవరి 25న 20లక్షల రూపాయల విలువైన షేర్లను అంటే సంస్థలో దాదాపు సగం వాటాను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఈ వార్తలే ఈ రెండు కౌంటర్లలోనూ భారీ అమ్మకాలకు కారణమయ్యాయి. మరోవైపు వక్రంజీ కౌంటర్‌లో అక్రమ లావాదేవీలు జరిగిన అభియోగాలతో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి దర్యాప్తును చేపట్టిన్లు వార్తలు వెలువడ్డాయి. దీంతో ఇన్వెస్టర్ల ఆందోళన పెరిగింది. అటు వరుసగా ఐదోరోజు టెక్నాలజీ సేవల సంస్థ వక్రంజీ లిమిటెడ్ కౌంటర్లో అమ్మకాలు ఊపందుకున్నాయి. సెబి దర్యాప్తు వార్తలతో ఈ భారీ అమ్మకాలు మరింత జోరందుకున్నాయి. ఈ కౌంటర్ శుక్రవారం మరోసారి 10 శాతం నష్టపోయి లోయర్ సర్క్యూట్‌ను తాకింది. వెరసి గత ఐదు రోజుల్లో 73శాతం కుప్పకూలింది. పిసి జ్యుయెలర్స్ కౌంటర్లోనూ ఇన్వెస్టర్లు అమ్మకాలకు క్యూ కట్టారు. ఇవాల్టి ట్రేడింగ్‌లో 60శాతం పతనమైంది. అనంతరం కొద్దిగా పుంజుకున ఆన, నెగిటివ్ జోన్‌లోనే కొనసాగుతోంది. కాగా ఇటీవల వక్రంజీ లిమిటెడ్ షేరు భారీ లాభాలను గడించింది. 2015లో రూ.65వద్ద ఉన్న ఈ షేరు ఈ ఏడాది జనవరి కల్లా రూ.500కి దాటేయడం అనేక అనుమానలకు తావిచ్చింది. దీనికితోడు గత ఏడాది 2016 జనవరి-జూన్ మధ్య తిరిగి 2016 సెప్టెంబరు మొదలు 2017 జూన్-15వరకూ వక్రంజీ కౌంటర్లో అక్రమ ట్రేడింగ్ చోటు చేసుకుందనీ, దీన్నిసెబి పరిశీలిస్తోందని ముంబై మీడియా పేర్కొంది. మరోవైపు పిసి జ్యుయెలరీ ఆర్థిక అధికారి సంజీవ్ భాటియా ఈ వార్తలను ఖండించారు. తమ మధ్య ఎలాంటి వ్యాపార ఒప్పందం చోటు చేసుకోలేదని స్పష్టంచేశారు. ఇది చాలా ఆందోళన కలిగిస్తున్న వార్త అని పేర్కొన్నారు. అయితే తమ సంస్థ ఇప్పటికీ ఫండమెంటల్‌గా చాలా ధృడంగా ఉందనీ, విస్తరణ యోచనలో తామున్నామని ప్రకటించారు.

బజాజ్ ఆటో షేర్ల పతనం

ముంబై, ఫిబ్రవరి 2: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో సాధించినఫలితాలు అంచనాలను చేరకపోవడంతో ద్విచక్ర వాహన దిగ్గజం బజాజ్‌ఆటో లిమిటెడ్ కౌంటర్లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెరతీశారు. దీంతో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో



ఈ షేరు 5.4శాతం పతనమై 3231 దిగువన ట్రేడవుతోంది. మొదట రూ.3225 వరకూ దిగజారింది. కాన్సాలిడేటెడ్ ప్రాతిపదికన మూడవ త్రైమాసికం అక్టోబర్-డిసెంబర్‌లో బజాజ్ ఆటో నికరలాభం 4శాతంపుంజుకుని రూ.1013 కోట్లను తాకింది. మొత్తం ఆదాయం రూ.6369 కోట్లను అధిగమించింది. నిర్వహణ లాభం రూ.1231కోట్లను తాకింది. పన్నుల చెల్లింపులకు ముందు మార్జిన్లు 19.3శాతానికి చేరాయి.

కొత్త కంపెనీలకు భరోసా!

ముంబయి,ఫిబ్రవరి 2: స్టాక్ మార్కెట్లలో కొత్తగా జాబితా అయిన కంపెనీల స్టాక్ బడ్జెట్‌ప్రభావం లేకుండా బైటపడ్డాయి. ఎన్ఎస్ఇలోని నిఫ్టీ 50 సూచీలో సగానికిపైగా కంపెనీలు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీలు నష్టాల్లో ముగిస్తే కొత్తగా జాబితా అయిన స్టాక్స్ మాత్రం ఈ నష్టాల నుంచి తప్పించుకోగలిగాయి. ఎర్నెస్ట్ అండ్ యంగ్ విశ్లేషణప్రకారంచూస్తే ఆర్థిక మంత్రి జైట్లీ ప్రసంగంతో కొన్ని కొత్తగా జాబితాకు వచ్చినస్టాక్స్‌కు ఎలాంటిప్రమాదం లేకుండా కొనసాగాయి. హెచ్‌డిఎఫ్‌సి స్టాండర్డ్ లైఫ్ కంపెనీ తన అంచనాలప్రకారంచూస్తే విద్యాసెస్ 3నుంచి నాలుగుశాతం, ఎల్‌టిసిజి లక్షకుపైబడిన పక్షంలో పదిశాతం పన్ను వంటివి లాభపడతాయని అంచనా. నిఫ్టీలో పది స్టాక్స్ కొత్తగ ఆ జాబితా అయ్యాయి. హెచ్‌డిఎఫ్‌సి స్టాండర్డ్ లైఫ్, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ, రిలయన్స్ నిప్పన్ లైఫ్‌అసెట్ మేనేజ్‌మెంట్, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎంఎఎస్ ఫైనాన్షియల్ సర్వీసెస్,గోద్రెజ్ ఆగ్రోవెట్, ఖాదిమ్ ఇండియా, ప్రతాప్ స్నాక్స్,ఫ్యూచర్ సప్లయిచైన్ సొల్యూషన్స్,మహీంద్ర లాజిస్టిక్స్ వంటివి భారీ లాభాలతో ముగిసాయి. ఇక ఇలాంటే బడ్జెట్‌ప్రభావం వల్ల మిడ్‌క్యాప్, స్మాల్‌కాప్ విభాగాల్లో మంచి రోజులు పోయాయని కొందరు నిపుణులు పేర్కొంటున్నారు. భారత్ స్టాక్ మార్కెట్లపరంగాచూస్తే




ప్రపంచమార్కెట్లతోపోలిస్తే ఒత్తిడికి గురవుతాయని ఇదే తీరుమరికొంతకాలం కొనసాగుతుందని అంచనా. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సెగ్మెంట్ల మంచి రోజులు పోయాయని కొందరు స్టాక్‌మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. స్టాక్ మార్కెట్ నిపుణులు ఇచ్చే సిఫారసులు అంత తొందరగా మార్పులకు లోనుకావని, ప్రైవేటు రంగ బ్యాంకులు, వినియోగ రంగ ఉత్పత్తుల కంపెనీలు, కొన్ని ఇన్‌ఫ్రారంగ కంపెనీల స్టాక్స్ కొంతమేర పెరిగే అవకాశం ఉంది.

సీలింగ్‌డ్రైవ్‌పై మూతపడిన మార్కెట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ఈ వీకెండ్‌లో షాపింగ్ చేయాలని ఏమైనా ప్లాన్స్ వేసుకున్నారా? అయితే అవన్నీ ఫ్లాపే. ఢిల్లీలో కన్నాట్ ప్లేస్, ఖాన్ మార్కెట్ వంటి ముఖ్యమైన మార్కెట్లన్నీ మూతపడ్డాయి. మున్సిపల్ కార్పొరేషన్ చేపడుతున్న సీలింగ్ డ్రైవ్‌ను నిరసిస్తూ నేడు, రేపు ఢిల్లీలో మార్కెట్లను మూసివేస్తున్నట్లు ఆల్ ఇండియా ట్రేడర్‌స కాన్ఫడరేషన్ ప్రకటించింది. రెండు రోజుల పాటు తాము ఈ బంద్‌ను చేపడతామని తెలిపింది. 2వేల మంది ట్రేడర్స్ అసోసియేషన్స్ ఈ బంద్‌కు మద్దతు తెలుపుతున్నాయి. మరోవైపు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి హార్‌దీప్ పురీ ఆందోళనలను పరిగణలోకి తీసుకుంటామని మట ఇచ్చినప్పటికీ ట్రేడర్లు బాడీ మాత్రం నిరసనను పాటించాలనే నిర్ణయించింది. ఈ విషయంపై బిజెపి ఢిల్లీ లీడర్లు, రాజధాని పరిధిలో ఉన్న మూడు మున్సిపల్ కార్పొరేషన్స్ కమిషనర్లు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌లు సమావేశమయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్ చేపడుతున్న ఈ సీలింగ్ డ్రైవ్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయనుందని కాన్ఫడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రవీణ్ ఖండేల్ వాల తెలిపారు. మొత్తంగా 25వేల మార్కెట్లను మూసివేయనున్నట్లు చెప్పారు.500మార్కెట్లలో ఆందోళనలు చేపడుతున్నారు. సిపి, ఖాన్ మార్కెట్ తో పాటు ఛాందినీ చౌక్, కరోల్ భాగ్, కమలా నగర్, సౌత్ ఎక్స్‌టెన్షన్, గ్రేటర్ కౌలాష్, లజపత్ నగర్, డిఫెన్స్ కాలనీ, గ్రీన్‌పార్క్, రాజౌరి గార్డెన్, తిలక్‌నగర్ మార్కెట్లు మూతపడ్డాయి.

బిఎస్ఇలో 2706 కంపెనీలకు పన్నురాయితీ మేలు

ముంబయి,ఫిబ్రవరి 2: కేంద్ర బడ్జెట్‌లో 250 కోట్ల టర్నోవర్ లోపు ఉన్న కంపెనీలకు కార్పొరేట్ పన్ను 25శాతం మాత్రమేనని ప్రకటించడంతో బిఎస్ఇలో జాబితా అయిన కంపెనీల్లో 2706 కంపెనీలకు మేలు జరుగుతున్నది. ప్రస్తుతం ఉన్న 30శాతం కార్పొరేట్‌పన్ను ఈ కంపెనీలకు 25శాతం చొప్పున మాత్రమే అమలవుతుండటంతో ఈకంపెనీలు భారీ లాభాలు ఆర్జించాయి. రూ.250 కోట్లకు లోపు అమ్మకాలున్న కంపెనీలకు ఈ పన్ను ప్రయోజనం కలుగుతుంది. వీటిలో కొన్ని కంపెనీలపరంగా ఎంటి ఎడ్యుకేర్,యూనిటీ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు, సోమ్ డిస్టిలరీస్, ఎవరెస్ట్ కాంటో సిలిండర్, యాడ్ ల్యాబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్, తిరు అరూరన్ సుగర్స్, జైడస్ వెల్‌నెస్ ఇక్రా, లిమిటెడ్, జైకామ్ ఎలక్ట్రానిక్ సెక్యూరిటీ, ఆర్కీస్, మెజిస్టిక్ ఆటో, బినాని ఇండస్ట్రీస్ వంటివి ఉన్నాయి. మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలకు తగ్గించిన కార్పొరేషన్ పన్ను మంచి లాభదాయకంగా ఉంటుంది. వారివద్ద ఉన్న పెట్టుబడుల మిగులును మరింతగా పెట్టుబడుల్లోనికి మళ్లించే అవకాశం ఉంది. దీనివల్ల మరి కొంత మందికి ఉపాధిపెరుగుతుందని అంచనా.




మొత్తం 99శాతం ఎంఎస్ఎంఇ కంపెనీలు తమ మిగులు ధనాన్ని పెట్టుబడులగా మళ్లించడం వల్ల మరింత ఉపాధి లభిస్తుందని జైట్లీ తనబడ్జెట్‌ప్రసంగంలోనే వెల్లడించారు. గ్రామీణాభివృద్ధిపై దృష్టివల్ల సామాన్య మానవుడు భారీస్థాయిలో ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తాడు. కొత్త ఖర్చుతోకూడిన ఫార్ములాను ప్రకటించారు. కనీసమద్దతుధరలు, మెగా ఇన్వెస్టర్లపై ఎల్‌టిసిజి పన్ను వంటివి ప్రతికూలంగా మారినసంగతి తెలిసిందే. ఇతరత్రాచూస్తే కార్పొరేట్‌పన్ను పరంగానే కొంతమధ్యస్థాయి, చిన్న పరిశ్రమలకుమేలు కులుగుతందని నోమురా ఇండియా ముఖ్య ఆర్థికవేత్త సోనాల్‌వర్మ వెల్లడించారు. ఈ చర్యవల్ల నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలకు సైతం మేలు కలుగుతుందని ఐఐఎఫ్ఎల్ భాగస్వామి అమర్ అంబానీ వెల్లడించారు. ఇకపై ఈ సంస్థలు చిన్నపరిశ్రమలకు రుణాలివ్వడంపై కూడా దృష్టిపెడతాయి. ఎంఎస్ఎంఇలు, వ్యవసాయరంగానికి ఎక్కువ ప్రాధాన్యతిచ్చినట్లు కనిపిస్తున్నా వాస్తవానికి కార్పొరేట్‌లలో అతితక్కువ మంది మాత్రమే ప్రయోజనం పొందుతారు. 99 శాతం ఎంఎస్ఎంఇల్లో 250 కోట్ల టర్నోవర్‌లోపే ఉన్నాయని డెల్లాయిట్ ఇండియా వెల్లడించింది.

భారీగా దిగజారిన బిట్‌కాయిన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: భారత్‌లో బిట్‌కాయిన్ సహా ఏ క్రిప్టో కరెన్సీకి చట్టబద్ధత లేదని, వాటిని ఎవరూ వినియోగించకుండా అన్ని చర్యలూ తీసుకుంటామని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజే భారత్‌లో బిట్‌కాయిన్ విలువ పడిపోవడం గమనార్హం. శుక్రవారం మధ్యాహ్నం 1.05గంటలకు బిట్‌కాయిన్ విలువ రూ.5,44,735వద్ద ట్రేడవుతోంది. బిట్‌కాయిన్ విలువ 15శాతం పడిపోయి రెండు నెలల కనిష్టానికి చేరినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. గతంలో దీని విలువ రూ.6,44,042ఉంది. బిట్‌సాచ్ క్రిప్టో కరెన్సీఎక్ఛేంజ్ వ్యవస్థాపకుడు ఆశిష్ అగర్వాల్ దీనిపై స్పందించారు. బిట్‌కాయిన్ చట్టబద్ధం కాదని జైట్లీ చెప్పడం వల్ల పెట్టుబడిదారుల్లో భయం నెలకొందని ఆయన తెలిపారు. గురువారం బడ్జెట్ ప్రసంగంలో జైట్లీ మాట్లాడుతూ భారత్‌లో వూహాజనిత కరెన్సీలను నిర్వహించేందుకు ఆర్‌బిఐ ఎలాంటి లైసెన్సులు ఇవ్వలేదని తెలిపారు. ఇటీవలకాలంలో దేశంలో బిట్‌కాయిన్ ట్రేడింగ్ విపరీతంగా పెరిగిపోయింది.

ఆపిల్‌కు లాభాల త్రైమాసికం

కాలిఫోర్నియా, ఫిబ్రవరి 2: టెక్ దిగ్గజం ఆపిల్ రికార్డు సృష్టించింది. గతేడాది చివరి మూడు నెలల కాలంలో 20 బిలియన్ డాలర్ల లాభాలు వచ్చాయని, అంచనావేసిన దానికంటే అధికంగా కొత్త స్మార్ట్‌ఫోన్ ఐఫోన్ ఎక్స్ విక్రయాలను నమోదు చేసినట్లు తెలిపింది. రెవెన్యూలు సైతం 13శాతం పెరిగి 88.3 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. ఆపిల్ చరిత్రలోనే ఇది అతిపెద్ద క్వార్టర్ అని, తామే ఆశ్చర్య పోయినట్లు ఆపిల్ ఎగ్జిక్యూటివ్ టిమ్ కూక్ తెలిపారు. కొత్త ఐఫోన్ లైనప్‌లో ఎక్కువ మొత్తంలో రెవెన్యూ ఆర్జించినట్లు పేర్కొన్నారు. తమ అంచనాలకు మించి ఐఫోన్ ఎక్స్ దూసుకుపోయిందని, నవంబర్ నెలలో తాము సరకు రవాణా ప్రారంభించినప్పటి నుంచి ప్రతి వారం టాప్



సెల్లింగ్ ఐఫోన్‌గా ఇదే నిలిచినట్లు ఆపిల్ పేర్కొంది. 10వ వార్షికోత్సవం సందర్భంగా ఈఐకానిక్ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేశారు. అత్యంత ఖరీదైన ఈ ఐఫోన్‌కు బలహీనమైన డిమాండ్ ఉందని వార్తలు వచ్చినప్పటికీ, రెవెన్యూలను ఈ ఫోన్ బాగానే సొంతం చేసుకుంది. ఈ క్వార్టర్‌లో మొత్తంగా ఐఫోన్ విక్రయాలు 77.3 మిలియన్లుగా ఉన్నాయని రిపోర్టు చేసింది. ఇటీవల వచ్చిన ఆదాయాలు అన్ని ప్రాంతాల నుంచి వచ్చాయని, సవాళ్లను ఎదుర్కొంటున్న గ్రేటర్ చైనా నుంచి కూడా తాము భారీగా ఆదాయాలు ఆర్జించినట్లు కంపెనీ తెలిపింది. ఆపిల్ టివి, ఆపిల్ వాచ్‌ల నుంచి కంపెనీ రెవెన్యూలు 36శాతం పెరిగి 5.5 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

రీయింబర్స్‌మెంట్ కాదు, పూర్తి నగదురహితమే

మోడీ కేర్‌పై ఆర్థిక మంత్రి జైట్లీ స్పష్టీకరణ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించిన కొత్త ఆయుష్మాన్‌భవ ఆరోగ్య బీమా పథకం వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ వెల్లడించారు. ఇది ఎంతమాత్రం రీయింబర్స్‌మెంట్ స్కీం కాదని, కేవలం నగదురహిత బీమా పథకం మాత్రమేనని పేర్కొన్నారు. అంతేకాకుండా స్కీం ప్రారంభించిన తర్వాత అవసరమైన నిధులను ఖచ్చితంగా కేటాయిస్తామని వెల్లడించారు. జాతీయ ఆరోగ్యపరిరక్షణ పథకం (ఎన్‌హెచ్‌పిఎస్)ను మోడీకేర్‌గా బిజెపి నేతలు అభివర్ణిస్తున్న సంగతి తెలిసిందే. ఈ స్కీం కింద ఐదులక్షలవరకూ సాలీనా వైద్య చికిత్సలు అందుతాయి. అంతేకాకుండా పది కోట్ల మంది పేదలు, ఆర్థిక అనిశ్చితి ఉన్న కుటుంబాలకు న్యాయం జరుగుతుంది. మొత్తం జనాభాలో 40 శాతం మందికి న్యాయం జరుగుతుందని అన్నారు. సెకండరీ, టెరిటరీ దశల్లో ఆసుపత్రి ఖర్చులు అవసరం అవుతాయని, ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను అన్నింటినీ వీటిలో చేరుస్తున్నట్లు తెలిపారు. బీమా పథకం తరహాలో ఉంటుంది. రీయింబర్స్‌మెంట్ మోడల్‌పై అనేక ఫిర్యాదులు వచ్చాయని, ఈ పథకంమాత్రం కేవలం నగదు రహిత పథకమని అన్నారు. నీతి ఆయోగ్, ఆరోగ్య మంత్రిత్వశాఖలు సంయుక్తంగా ఈ పథకానికి మార్గదర్శకాలు రూపొందిస్తారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పథకం ప్రారంభిస్తామని జైట్లీ వెల్లడించారు. అదే ప్రీమియం విధానంలో అయితే బీమా కంపెనీల్లో పలువురు కొనసాగిస్తున్న పథకాలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. ఈ స్కీంను అనేకమంది నిపుణులుసైతం ప్రశంసించారు. ప్రాథమికంగా ఈ పథకానికి రూ.2 వేల కోట్లు కేటాయించింది. ఈ స్కీం మొత్తం నిర్వహణ కేంద్రం భరిస్తుందని, ఎంతమొత్తమైనా కేటాయిస్తామని, పథకం అమలులోకి వచ్చిన తర్వాతనే నిధుల వెసులుబాటు వ్యక్తమవుతుందన్నారు. వచ్చే ఏడాది రాబడులపరంగా మరింత పెరుగుదల ఉంటుందని, ప్రత్యక్ష పన్నులు సత్వర వసూళ్లు పెరిగాయని అన్నారు. పెద్ద నోట్ల రద్దు కారణంగాను, జిఎస్‌టి అమలువల్ల ప్రత్యక్ష పన్నుల అస్సెస్సీలు పెరిగారన్నారు. పన్నుల ఎగవేతను అరికట్టిన తర్వాత ప్రత్యక్ష పన్నుల వసూళ్లు పెరిగాయన్నారు. ఇక భవిష్యత్తులో పన్నుల వసూళ్లలో ఎలాంటి సవాళ్లు ఉండబోవని ఆయన స్పష్టం చేసారు. కొన్ని లక్షల కుటుంబాలు ఆసుపత్రుల్లో చికిత్సలకోసం ఆస్తులుసైతం అమ్ముకున్నారని ఈ విధానంపై ప్రభుత్వం తీవ్రంగా అధ్యయనంచేసి పేద, మధ్యతరగతి ఆర్థిక అందుబాటులోని కుటుంబాలను ఆదుకునేందుకు నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం ఆర్‌ఎస్‌బిఐ సాలీనా కేవలం 30 వేల రూపాయలు మాత్రమే నిరుపేదలకు అందిస్తుందన్నారు. అనేకరాష్ట్ర ప్రభుత్వాలుసైతం ప్రత్యామ్నాయ ఆరోగ్య పరిరక్షణ పథకాలు ప్రవేశపెట్టాయని ఆయన గుర్తుచేసారు. మంచి సమర్ధవంతమైన సేవలందించేందుకు కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. గ్రామీణప్రాంతాల్లో మంచినైపుణ్యమైన ఆసుపత్రులు ఏర్పాటుకావాలని, మొదటి, రెండోతరం నగరాల్లో ఇప్పటికే మంచి ఆసుపత్రులున్నాయన్నారు. వివిధ జిల్లాల్లో ఆసుపత్రుల ఏర్పాటనేది సమాఖ్యతత్వంలోనే ఇమిడి ఉంటుందని, అంటే కేంద్ర, రాష్ట్రాల సంయుక్త సహకారం ఎంతైనా అవసరమని నిర్ణయించారు.

కస్‌గంజ్ అల్లర్లపై అట్టుడికిన రాజ్యసభ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ అల్లర్లపై సమాజ్‌వాదిపార్టీ సభ్యులు భారీఎత్తున నిరసన కొనసాగించడంతో రాజ్యసభ శుక్రవారం 50 నిమిషాలపాటు వాయిదాపడింది. కస్‌గంజ్‌లో మతపరమైన ఘర్షనలతో అట్టుడికిపోతుంటే ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సభ్యులు పట్టుపట్టారు. కొత్తగా ఆమ్ ఆద్మీపార్టీనుంచి ఎన్నికైన సభ్యులు కూడా దేశరాజధానిలో సీలింగ్‌డ్రైవ్ నిర్ణయం పట్ల నిరసన వ్యక్తంచేస్తూ రాజ్యసభ వెల్‌లోకి దూసుకువచ్చారు. సమాజ్‌వాదీపార్టీ సభ్యులతో వారుకూడా గొంతు కలిపారు. కాంగ్రెస్‌సభ్యులు కెవిపి రామచంద్రరావు కూడా వెల్‌లోకి వచ్చి ప్లకార్డు చేతపూని ఆంధ్రప్రదేశ్‌కు సాయం చేయండి అంటూ నినాదాలు రాసిన బ్యానర్‌ను పట్టుకుని నిరసన తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారికి సంతాపం ప్రకటించిన వెంటనే సమాజ్‌వాదీపార్టీకి చెందిన రామ్ గోపాల్ యాదవ్ కస్‌గంజ్ అంశాన్ని లేవనెత్తారు. మైనార్టీలపై కస్‌గంజ్‌లో దాడులు చేస్తున్నారని, అరాచకం సృష్టిస్తున్నారని యాదవ్ దుయ్యబట్టారు. ఆయన పార్టీ సహచరులు కూడా నినాదాలతో ఆయనకు మద్దతుగా నిలతిచారు. డిప్యూటీ ఛైర్మన్ పిజె కురియన్ మాట్లాడుతూ పార్టీ ఈ అంశంపై నోటీసు ఇచ్చి లేవనెత్తాలని కోరారు. అయినప్పటికీ ఎస్‌పి సభ్యులు ఈ అంశంపై చర్చ జరపాలని పట్టుబట్టారు. అంతేకాకుండా వెల్‌లోకి దూసుకువచ్చారు. ప్రతిపక్ష నాయకుడు గులాం నబీ ఆజాద్‌ను ఒక దశలో కెవిపిని తన సీటుకు పంపించాలని కురియన్ ఆదేశించారు. రావు ఏంచేస్తున్నారు? ఎవరైనా ఇలాగే చేస్తారా? ఆయన ఏమైనా మతిభ్రమించి వ్యవహరిస్తున్నారా? ఆయన్ను వెంటనే తన సీటుకు పిలవండి అని కురియన్ స్పష్టం చేస్తూ చర్యలు తీసుకుంటామనిసైతం హెచ్చరించారు. కస్‌గంజ్ ఘర్షణలపై నోటీసివ్వాలని, ఐతే తాను ఈ విషయమై ప్రభుత్వాన్ని స్పందించాలని కోరలేనని అన్నారు. సమాజ్‌వాదీపార్టీ, ఆప్ సభ్యులు వెల్‌లోనే నిలుచుని నిరసనలు ప్రకటించడంతో నోటీసు ఇవ్వకుండా సభ్యులు ఇలా వ్యవహరించడం మంచి సాంప్రదాయం కాదని అన్నారు. దీనితో రాజ్యసభను ఆయన మధ్యాహ్నం వరకూ వాయిదా వేసారు.

గత నెల 26 నుంచి కస్‌గంజ్‌లో హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఒక వ్యక్తి చనిపోయినట్లు ప్రభుత్వంసైతం ప్రకటించింది. బడ్జెట్ సమావేశాల్లో శుక్రవారం మూడో రోజు కావడం, జనవరి 29న ఈ సమావేశాలు ప్రారంభించిన తర్వాత ఆర్థిక సర్వే ప్రకటించిన అనంతరం వాయిదా పడింది. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత గురువారం కూడా సభ వాయిదా పడింది. మరోసారి కస్‌గంజ్ అల్లర్లపై చర్చ జరగాలన్న నేపథ్యంలో రాజ్యసభ అనివార్యంగా వాయిదా పడింది.

26 మంది ఐపిఎస్ అధికారుల బదలీ



యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

లక్నో, ఫిబ్రవరి 2: ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం 26 మంది ఐపిఎస్ అధికారులను బదలీ చేసింది. అదనపు డైరెక్టర్ జనరల్‌తోపాటు జోన్, ఐజిరేంజ్ లక్నో అధికారులనుసైతం బదలీ చేసింది. లక్నోజోన్ అదనపు డిజి అభయ్‌కుమార్‌ప్రసాద్‌ను ఆర్థిక నేరాల విభాగానికి పంపించారు. అదనపు డిజి బిఆర్ అంబ్కేర్‌ను మొరాదాబాద్ పోలీస్ అకాడమీకి, రాజీవ్‌క్రిషన్‌ను కొత్త లక్నో అదనపు డిజిగాను నియమించారు. రేంజి ఐజి జెఎన్‌సింగ్ స్థానంలో సుజీత్‌పాండేను నియమించారు. ఇప్పటివరకూ ఆయన ఐజి టెలికాం విభాగంలో పనిచేసారు. ఇక బదలీ అయిన వారిలో పివి రామశాస్త్రి ఇప్పటివరకూ వారణాసి జోన్‌లో ఉన్నారు. ఆయన్ను వెయిటింగ్‌కు పంపించారు. సిబిసిఐడి దావా షెర్పా ఎడిజిని ఎడిజి గోరఖ్‌పూర్ జోన్‌కు పంపించారు. ఇప్పటివరకూ వెయింటింగ్‌లో ఉన్న ఎడిజి డికె ఠాకూర్‌ను బరేలి ఐజిగా నియమించారు. డిఐజి పిఎసి ప్రవీణ్‌కుమార్‌ను శాంతిభద్రతల విభాగం డిఐజిగా నియమించినట్లు పోలీస్‌వర్గాలు వెల్లడించాయి. బరేలిలో ఉన్న ఐజి ఎస్‌కెభగత్‌ను శాంతిభద్రతా విభాగం ఐజిగా నియమించారు.

మధ్యతరగతిని విస్మరించిన కేంద్రం: కమల్‌హాసన్



చెన్నై, ఫిబ్రవరి 2: తమిళనాట రాజకీయ అరంగేట్రంచేస్తున్న ప్రముఖ నటుడు కమల్‌హాసన్ కేంద్ర బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేసారు. మధ్యతరగతి ప్రజలను విస్మరించిందని, అయితే రైతులు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యతను పెంచిందని అన్నారు. మధ్యతరగతి ప్రజలను విస్మరించినట్లు భావిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం దృష్టి అంతా రైతులు, గ్రామీణ ప్రాంతాలపైనే ఉందని మధ్యతరగతిని విస్మరించడం కొంత బాధకలిగించే అంశమేనన్నారు. మధ్యతరగతిప్రజలను పరిగణనలోనికి తీసుకుంటే వారంతా విభిన్నకేటగిరీకి చెందినవారని వారిపట్ల బడ్జెట్‌లో కరుణచూపాల్సిన అవసరం ఉందన్నారు. అయితే రైతులు, గ్రామీణ ప్రాంతాలపై కరుణ చూపించడంవల్ల కేంద్ర బడ్జెట్ కొంత సంతోషం నింపిందని కమల్ హాసన్ అన్నారు.

త్రిపుర ఎన్నికల్లో 13 నామినేషన్ల తిరస్కృతి



అగర్తలా, ఫిబ్రవరి 2: త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారులు 307 మంది అభ్యర్ధుల నామినేషన్లను ఆమోదించారు. 18న ఎన్నికలకు వస్తున్న త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 13 నామినేషన్లను తిరస్కరించారు. బిజెపి, దాని మిత్రపక్షం స్వదేశీ పీపుల్స్‌ఫ్రంట్ ఆఫ్ త్రిపుర, ఇతర పార్టీలకు చెందిన అభ్యర్ధుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. బిజెపి, ఐపిఎఫ్‌టి మరికొన్ని చిన్న పార్టీలు డమ్మీ అభ్యర్ధులను అధికంగా నామినేషన్లు దాఖలుచేసాయి. కొన్ని దరఖాస్తుల్లో తప్పులు అధికంగా ఉన్నాయని, అందువల్లనే వాటిని తిరస్కరించినట్లు ముఖ్యఎన్నికల అధికారి దేబశీష్ మోదక్ వెల్లడించారు. శనివారమే నామినేషన్ల ఉపసంహారణకు తుదిగడువు. మొత్తం 307 నామినేషన్లలో లెఫ్ట్‌ఫ్రంట్, కాంగ్రెస్ 60 మంది అఈభ్యర్ధులున్నారు. బిజెపిననుంచి 51మంది, ఆపార్టీతో ఐపిఎఫ్ఇ పార్టీకి చెందినవారు తొమ్మిది మంది ఉన్నారు. శనివారం మధ్యాహ్నం తర్వాత అభ్యర్ధుల తుదిజాబితా వెల్లడిస్తామని మోదక్ తెలిపారు. 18వ తేదీ పోలింగ్, మార్చి3వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది.

భారత్-నేపాల్ ద్వైపాక్షిక బంధం మరింత పటిష్టం

నేపాల్ ప్రతినిధివర్గం చర్చల్లో కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్



ఖాట్మండులో పుష్పకమల్ దాహల్ ప్రచండతో చర్చలు జరుపుతున్న విదేశాంగమంత్రి సుష్మా స్వరాజ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: భారత్ సరిహద్దుల్లోనే ఉన్న నేపాల్‌లో ఇటీవలే పార్లమెంటరీ, ప్రాదేశిక ఎన్నికలు పూర్తిచేసుకుని శక్తిమంతమైన దేశంగా ఆవిర్భవించడంపట్ల విదేశాంగమంత్రి సుష్మా స్వరాజ్ అభినందించారు. పొరుగుదేశం ప్రజాస్వామ్యపరంగా మరింత పటిష్టం కావాలని ఆమె ఆకాంక్షించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం నేపాల్‌కు వచ్చిన స్వరాజ్ ఖాట్మండులో పుష్పకమల్ దాహల్ ప్రచండతో చర్చలు జరిపారు. సిపిఎన్ మావోయిస్ట్ సెంటర్ నేపాల్‌లో అత్యధిక ఆధిక్యత ఉన్న పార్టీగా అవతరించింది. సిపిఎన్ ఎంసి కెపి ఓలితో కలిసి సిపిఎన్ యుఎంఎల్ కూటమిని ఏర్పాటుచేసి పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అధికార ప్రతినిధి రవీష్‌కుమార్ వివరాల ప్రకారం స్వరాజ్ ప్రచండ పార్టీని ఎన్నికల్లో విజయం సాధించడంపట్ల అభినందనలు తెలిపారు. అంతేకాకుండా రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు పటిష్టతపై చర్చలు జరిపారని అన్నారు. చర్చల్లో ప్రచండ మాట్లాడుతూ పొరుగు దేశాల నుంచి రాజకీయ స్థిరత్వం, అభివృద్ధిపరంగా సహకారం కోరుతున్నట్లు సుష్మాస్వరాజ్‌కు తెలియజేశామన్నారు. చర్చల్లో స్వరాజ్‌కూడా భారత్ పొరుగుదేశం నేపాల్‌కు సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారని ప్రచండ వెల్లడించారు. ప్రచండతో సమావేశం అనంతరం సుష్మా స్వరాజ్ నేపాల్ అధ్యక్షుడు బిద్యాదేవి భండారి, ప్రధానమంత్రి షేర్ బహదూర్ ద్యూబాను కూడా కలుసుకున్నారు. ముందురోజు సుష్మా స్వరాజ్ సిపిఎన్ యుఎంఎల్ ఛైర్మన్ కెపి శర్మ ఓలితోను, కమ్యూనిస్టు పార్టీ టాప్ నేతలతో చర్చలు జరిపారు. నేపాల్‌లో తదుపరి ప్రభుత్వ ఏర్పాటుకు ఈ కూటమి విశేష కృషిచేస్తుందని చర్చల్లో ఓలి స్పష్టం చేసారు. భారత్ నేపాల్‌లమధ్య ప్రత్యేకమైత్రీ సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు దోహదం చేస్తాయని రవీష్‌కుమార్ వెల్లడించారు. రాష్ట్రీయ జనతా పార్టీ నేపాల్ నాయకులను కూడా ఆమె కలుసుకున్నారు. మాధేష్ నియోజకవర్గానికి సంబంధించి పలువురితో చర్చలు జరిపారు. ఇక రాజ్యాంగ సవరణలు, కొత్త రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియ అనేది నేపాల్ అంతర్గత విషయమని ఆయన అన్నారు. కూటమిగా ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటి భారతీయసీనియర్ మంత్రిగా సుష్మాస్వరాజ్ నేపాల్‌లో పర్యటించారు. చైనాతో ఈ కూటమికి మంచి సంబంధాలున్నాయి. చైనాకు సానుకూలంగా వ్యవహరించడంతో ఓలిని 2016 ఎన్నికల్లో నేపాల్‌లో ఓడించారు. ఈ ఓటమికి వెనుక భారత్ కుట్ర అధికంగా ఉందని అప్పట్లో ఓలి విమర్శించారు. గత చేదు అనుభవాలను మరిచిపోవాలని చర్చల్లో స్పష్టమైనట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడించారు. భారత్ నేపాల్ సరిహద్దులను కొత్త రాజ్యాంగ ప్రక్రియ సందర్భంగా మూసివేయాలని నిర్ణయించారు. అంతేకాకుండా కొత్త ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పాటుచేసుకోవడంద్వారా పొరుగు దేశాలతో మైత్రిబంధం పటిష్టం చేసుకోవాలని నేపాల్ భావిస్తోంది.

సెబీ నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో రూ. కోటి వరకూ జరిమానా



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారులు, పరిశోధక విశ్లేషకులు వంటివారు సెబీ నిబంధనలను ఉల్లంఘించినపక్షంలో సుమారు రూ. కోటి వరకూ జరిమానా చెల్లించే ప్రమాదాలు ఎదురవుతున్నాయి. బడ్జెట్‌లో ఈ అంశాలను ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పొందుపరిచారు. వ్యక్తులు ప్రత్యామ్నాయ పెట్టుబడుల నిధులు, ఇన్‌ఫ్రా పెట్టుబడుల ట్రస్టులు, రియల్‌ఎస్టేట్ పెట్టుబడుల ట్రస్టులు అంటే ఎఐఎఫ్, ఇన్విట్స్, రీట్స్‌వంటి వాటిలో నిబంధనల ఉల్లంఘన జరిగితే సుమారు కోటి రూపాయలకు పైబడికూడా జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. సెక్యూరిటీస్ ఎక్ఛేంజిబోర్డు ఆఫ్ ఇండియా, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్(క్రమబద్ధీకరణ) చట్టం, డిపాజిటరీస్ చట్టాలకు సవరణలు ప్రతిపాదించినట్లు జైట్లీ వెల్లడించారు. సెబీ చట్టంలో వచ్చిన మార్పులకారణంగా ఒక పెట్టుబడి సలహాదారు లేదా పరిశోధనాత్మక విశ్లేషకులు నిబంధనలు ఉల్లంఘించినట్లు రుజువైతే కనీసం లక్ష రూపాయలు జరిమానా చెల్లించాలి. ఈ మొత్తం అవసరమైతే రోజుకు లక్ష రూపాయలచొప్పున పొడిగించే అవకాశం ఉంటుంది. గరిష్టంగా రూ. కోటి వరకూ జరిమానాను పెంచుతారు. ఇదేతరహా ప్రత్యామ్నాయ పెట్టుబడుల నిధులు, ఇన్విట్స్, రీట్స్‌లలో పెట్టుబడులపై కూడా ఉంటుంది. వీటితోపాటు ప్రభుత్వం స్టాక్ ఎక్ఛేంజిలకు రూ.5 కోట్ల నుంచి రూ. 25 కోట్లు జరిమానాను ప్రతిపాదించింది. స్టాక్ ఎక్ఛేంజిలు, క్లియరింగ్ కార్పొరేషన్లు, డిపాజిటరీస్ వంటివి సెబీ నియమ నిబంధనల ప్రకారం ట్రేడింగ్ ఉల్లంఘనకు పాల్పడితే ఈ మొత్తాలు చెల్లించాలి. ఈ మొత్తం లాభాలకు మూడు రెట్లు అధికంగా ఉంటుందని అంచనా. ఇక సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ రెగ్యులేషన్ చట్టం ప్రకారంచూస్తే న్యాయబద్ధమైన ఖర్చుల్లో తప్పుడు లెక్కలు చూపించినట్లు తేలితే ఈ చట్టం పరిధిలో ఆ మొత్తం భారత పునరేకీకరణ నిధి (కన్సాలిడేటెడ్ ఫండ్)కు జమచేయడం జరుగుతుంది. ఈ చట్టం పరిధిలో జరిమానా చెల్లించాల్సివస్తే.. న్యాయపరంగా ఉన్న ప్రతినిధి ఒకవేళ జరిమానా విధించినవ్యక్తి చనిపోతే ఈ ప్రతినిధి జరిమానా మొత్తం చెల్లించాల్సి ఉంటుంది.

మనేసార్ భూకుంభకోణంపై సిబిఐ ఛార్జిషీట్



ఛండీఘర్, ఫిబ్రవరి 2: హర్యానా రాష్ట్రంలోని మనేసార్ భూకుంభకోణంలో రాష్ట్ర మాజీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి భూపేందర్‌సింగ్ హూడా, ఆయన ప్రిన్సిపల్‌కార్యదర్శి మురళీలాల్ తాయల్, కేంద్ర మాజీ యుపిఎస్‌సి సభ్యులు ఛతార్‌సింగ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎస్‌ఎస్‌ధిల్లాన్ వంటి వారిపై కేసులు నమోదుచేసారు. వారితోపాటు మొత్తం 34 మంది వ్యక్తులకు ఈ భూకుంభకోణంలో ప్రమేయంఉందని సిబిఐ ప్రత్యేక కోర్టులో దర్యాప్తు సంస్థ ఛార్జిషీటు దాఖలు చేసింది. 2015లతో సిబిఐ ఈ కేసును హర్యానాపోలీసులనుంచి స్వాధీనంచేసుకుని దర్యాప్తుచేపట్టింది. కొందరు ప్రైవేటు బిల్డర్లు కొందరుప్రభుత్వ ఉద్యోగులతో కుమ్మక్కయి 400 ఎకరాలను మనేసార్ రైతుల నుంచి కొనుగోలుచేయాలనిచూసారు. అత్యంత తగ్గింపుధరలకు వీటిని 2004 ఆగస్టు 27వ తేదీ, 2007 ఆగస్టు 24వ తేదీలమధ్య కొనుగోలుచేసినట్లు వెల్లడించారు. అయితే సిబిఐ ఎలాంటి నిందితులపేర్లను జతచేయలేదు. హర్యానా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేస్తూ 912 ఎకరాలను సేకరించి మోడల్ పారిశ్రామిక టౌన్‌షిప్‌ను నిర్మిస్తున్నట్లు వెల్లడించింది. మనేసార్, నౌరంగ్ పూర్, లక్నౌలా గ్రామాల్లో ఈ పారిశ్రామిక టౌన్‌షిప్ చేపట్టింది. సిబిఐ ప్రైవేటు బిల్డర్లు ప్రభుత్వ ఉత్తర్వులప్రకారం తక్కువధరలకే కొనుగోలుచేస్తామని రైతులను బెదిరించి మరీ చేపట్టినట్లు తెలుస్తోంది. 80వేల పేజీలకు సరిపడే ఉన్న ఛార్జిషీటును సిబిఐ బృందం రెండు బీరువాల్లో కోర్టుకు తెచ్చింది. ఛార్జిషీటుతోపాటు కేసుకు సంబంధించి పూర్తి దస్త్రాలను తెచ్చింది. ఇతర నిందితులపేర్లు స్పష్టంగా లేనప్పటికీ అతుల్ బన్సాల్ గురుగావ్ కేంద్రంగా ఉన్న ఎబిడబ్ల్యు బిల్డర్స్ ఈ కేసులో ఉన్నారు. ఈకేసుకు సంబంధించిన అన్ని దస్త్రాలను ఈనెల 26వ తేదీనాటికి అందచేయాలని సిబిఐ ప్రత్యేకకోర్టు ఆదేశించింది. గత ఏడాది సిబిఐ మేనేసార్‌లోని భూకుంభకోణంపై మాజీ ముఖ్యమంత్రి హూడాను ప్రశ్నించడంతో వెలుగులోనికి వచ్చింది. సెప్టెంబరులో సిబిఐ ఎంఎల్ తాయల్‌ను బుక్‌చేసింది. మాజీ ప్రిన్సిపల్‌కార్యదర్శిగా ఆయన హూడాకు పనిచేసారు. ఆదాయానికి మించి ఆస్తులున్నకేసులో ఆయనపై కేసునమోదయింది. హూడాకు అత్యంత సన్నిహితునిగా ఉన్న ఛతార్‌సింగ్‌ను కూడా సిబిఐ ఛార్జిషీటులో నిందితునిగా నమోదుచేసింది. అంతేకాకుండా సింగ్ హూడా హయాంలో 2005 నుంచి 2015 మధ్యకాలంలో ప్రిన్సిపల్ కార్యదర్శిగా కూడా పనిచేసారు.

రైల్వేలో ప్రైవేటీకరణకు ప్రాధాన్యత



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: రైల్వేల అభివృద్ధి ఆధునీకరణ ప్రాజెక్టుల్లో రైల్వేబోర్డు ప్రైవేటురంగాన్ని కూడా ప్రోత్సహించే యోచనచేస్తోంది. నిర్మాణం, నిర్వహణ, సొంతం విధానంలో రైల్వే లైన్లను ప్రైవేటు రంగానికి అప్పగించాలని చూస్తున్నాయి. ప్రభుత్వం రైల్వే బడ్జెట్‌లో 1.48 లక్షలకోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. గత ఏడాది కేవలం 1.31 లక్షల కోట్లు కేటాయించిన కేంద్రం ఈసారి స్వల్పంగా పెంచింది. పూర్తిస్థాయి ప్రాజెక్టుల్లోకూడా ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించాలని చూస్తోంది. ఇందుకోసం రైల్వేలు కేవలం లైసెన్స్ ఫీజును మాత్రమే వసూలు చేస్తుంది. రైల్వే రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం పెంచాలని అధికారులు యోచిస్తున్నారు. భారీ పెట్టుబడులతో వారు మాత్రమే సామర్ధ్యం పెంచగలరని రైల్వే మంత్రి పియూష్ గోయల్ సైతం స్పష్టం చేసారు. ఇక రైల్వేల్లో ప్రణాళికా వ్యయంకింద ఆర్థిక వనరులను సమీకరించాలని నిర్ణయించారు. ఇందుకు ప్రైవేటు సెక్టార్ పెట్టుబడులే కీలకమని భావిస్తున్నారు. సామర్ధ్యం, నైపుణ్యం పెంపును కోరుతున్నామని, నష్టాలు నైపుణ్యం పెంపువల్లనే తగ్గుతాయని రైల్వేమంత్రి చెపుతున్నారు. 150 ఏళ్లనాటి పాత సిగ్నలింగ్ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతున్నదని, రైల్వే బోర్డు ఇప్పటికే మొత్తం సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునీకరించాలని నిర్ణయించిందన్నారు. యూరోపియన్ ట్రెయిన్ కంట్రోల్ సిస్టమ్ (ఇటిసిఎస్)ను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. వచ్చే ఐదారేళ్లలో ఈ వ్యవస్థ పూర్తి స్థాయిలో అమలవుతుందని, మంచు కారణంగా కొంత జాప్యం జరుగుతున్నదన్నారు. దేశీయంగా రైళ్ల సెట్‌లను నిర్మిస్తున్నామని, చెన్నైలో నిర్మాణంజరుగుతోందన్నారు. మొదటి ట్రైన్‌ను 2018 సెప్టెంబరుకల్లా తెస్తామని అన్నారు. ఈ రైలుగంటకు 176 కిలోమీటర్ల వేగంతో నడుస్తుందన్నారు. ఈ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఎక్కడా ఆగవని టెక్నాలజీని పటిష్టం చేసుకుంటూ భవిస్యత్తులో ఇలాంటి వందకు పైగా రైళ్లు సాలీనా ఉత్పత్తి చేస్తామన్నారు. జర్మనీ తయారీ లికే హాఫ్ మాన్ బుష్ ప్యాసింజర్ కోచ్‌లకు ట్రెయిన్-18గా నామకరణం చేసారు. మరికొన్నింటికి ట్రైన్-20గా పేరుపెట్టారు. ఇవిపూర్తిగా స్వదేశీయ తయారీ కోచ్‌లుగానే ఉంటాయి. వీటి స్పీడ్ గంటకు 160 కిలోమీటర్లుగా ఉంటుంది. ఒకసారి ప్రారంభం అయితే రాజధాని, శతాబ్ది రైళ్ల స్థానంలో వీటిని ప్రవేశపెడతామన్నారు. ఎసి వెయిటింగ్ ప్యాసింజర్లను విమానాలకుఅ నుమతిస్తారా అన్న ప్రశ్నపై మంచి ప్రశ్నే కాని మీ టికెట్లు కన్‌ఫర్మ్ కావడం మీకిష్టం లేదా? అని ఎదురు ప్రశ్న వేసారు.

మేడారం జాతరపై అందరిదృష్టి

సమ్మక్క, సారలమ్మలకు కేంద్ర గుర్తింపు రావల్సి ఉంది

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆకాంక్ష

మేడారం ప్రభాతవార్త: తెలంగాణలో అత్యంత వైభవంగా సాగుతున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరపైనే యావత్ దేశం దృష్టిపడాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వెల్లడించారు. జాతర జనం భక్తిని ప్రదర్శిస్తున్నతీరు ఆకట్టుకుంటున్నదని, కొన్ని పండగలకు ప్రజల గుర్తింపునిస్తే కొన్ని ఉత్సవాలకు రాష్ట్రాలు గుర్తింపుఇస్తాయని, అదేరీతిన మేడారం వనజాతరకు కేంద్ర గుర్తింపు రావల్సి ఉందని ఉపరాష్ట్రపతి ఆశాభావం వ్యక్తంచేశారు.
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను శుక్రవారం ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సందర్శించారు. ఈసందర్భంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉపరాష్ట్రపతి చేరుకున్నారు. అనంతరం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ గద్దెల వద్దకు వెళ్ళి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. దేవతలపై పసుపు కుంకుమ చల్లి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం తులాభారంతో నిలువెత్తు బంగారాన్ని ఉపరాష్ట్రపతి సమర్పించారు. అనంతరం విలేకరులతో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న ఈజాతరకు ఆధ్యాత్మిక సంపదగా గుర్తింపు మిలుగుతుందని అన్నారు. దేవతల ఆరాధనతో జీవితాలు సుఖమయం అవుతాయని అన్నారు. ఉపరాష్ట్రపతివెంట ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, దేవాదాయశాఖమంత్రి



శుక్రవారం అమ్మవార్లను దర్శనం చేసుకుంటున్న ఉప రాష్ట్రపతి వెంకయ్య, చిత్రంలో ఉపముఖ్యమంత్రి కడియం, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, తదితరులు

ఇంద్రకరణ్‌రెడ్డితోపాటు పెద్దఎత్తున అధికారులు ఉన్నారు. ఈసందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ఆదివాసీ కుంభమేళా అయిన మేడారం జాతరను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరుపట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈజాతరకు రావడం సంతోషంగా ఉందన్నారు. అంతకు ముందెప్పుడో ఈజాతరు వచ్చానని, అప్పటికి ఇప్పటికి పెనుమార్పులు వచ్చాయన్నారు. జాతరకు రావడం, అవతారమూర్తులనుదర్శించుకోవడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఆది, వేదకాలం నుంచి వస్తున్న ఆచారాలను కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతరపై వస్తున్న స్పందన బాగుందని, ఇంతపెద్ద ఎత్తున జనసమీకరణ చూస్తుంటేనే ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇక్కడికి రావడం తనకు బాధ్యతగా భావిస్తున్నాని అన్నారు.

పొరుగు రాష్ట్రాలనుంచి భారీ స్పందన

తెలంగాణసహా పొరుగు రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, చత్తీస్‌గడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్పందన భారీగా ఉందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. ఇంతటి భారీస్థాయిలో జనం జాతరకు వస్తున్నతీరు అద్భుతమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జాతరకు అమోఘమైన ఏర్పాట్లుచేసిందని కితాబిచ్చారు. దీనికి తాను ఎంతో సంతోషంగా భావిస్తున్నాని అన్నారు. జాతరలు, పండగలు నిర్వహించి సన్మార్గంలో ముందుకు వెళ్ళడం మంచిదన్నారు. పూర్వీకులు ఏర్పాటుచేసిన ఆచారాలను కొనసాగించడం త్యాగమయమైన జీవితాన్ని సూచిస్తుందన్నారు. వనదేవతల మార్గంలో మనమంతా నడుచుకుందామని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రకటించారు. గతంలో ఓసారి సాధారణపౌరుడిగా జాతరకు వచ్చానని గుర్తుచేసిన ఆయన మేడారం వనజాతరకు కేంద్రప్రభుత్వ గుర్తింపు రావల్సి ఉందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఈజాతర దేశవ్యాప్తంకావాలని, మరింత గుర్తింపు రావాలని ఉత్సవాలు, పండుగలు అంటే తనకెంతో ఇష్టమని, విశిష్టతలను దశదిశగా చాటే అవకాశం ఉంటుందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.

కొండపై తగ్గిన భక్తులు



తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి: ఇష్టదైవం శ్రీనివాసుడి దర్శనం కోసం తిరుమలలో శుక్రవారం భక్తులు తగ్గుముఖంపట్టారు. భక్తుల సంఖ్య మోస్తరుగా వుండటంతో వెంకన్న దర్శనానికి సాయంత్రానికి 5గంటలు సమయం పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 45వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

భక్తులకు సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు

తిరుమలలో టిటిడి ఇఓ సింఘాల్

తిరుమల, జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకు ఎలాంటి ప్లానింగ్‌లేకుండా వచ్చినా భక్తులకు రానున్న మార్చినెలనుంచి సంతోషంగా సర్వదర్శనంలో సమయనిర్దేశిత టోకెన్లద్వారా శ్రీవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. ఇందుకు సర్వదర్శనం టైమ్‌స్లాట్ కౌంటర్లును ఏర్పాటుచేశామన్నారు. తిరుమలలోనేగాక తిరుపతిలోనూ ఈ కౌంటర్లు అందుబాటులో వుంటాయన్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ కౌంటర్లను శుక్రవారం ఉదయం అధికారులతో కలసి ఇవో సింఘాల్ తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది లేకుండా క్రమపద్ధతిలో క్యూలైన్లు, టోకెన్లు జారీచేసేలా చూస్తామన్నారు. ఈ కౌంటర్లవద్ద అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. భక్తులు సులభంగా టోకెన్లు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం కౌంటర్లలో సదుపాయాలు పరిశీలించారు. ఈ తనిఖీల్లో సివిఎస్‌వో ఆకేరవికృష్ణ, సిఇ చంద్రశేఖరరెడ్డి ఏపిఆర్‌వో నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో 61,858 ఆర్జితసేవా టిక్కెట్లు

గదుల సమస్యలపై రౌండ్‌దిక్లాక్ కాల్‌సెంటర్

టిటిడి ఇఓ ఎకెసింఘాల్



శుక్రవారం సమావేశంలో మట్లాడుతున్న టిటిడి ఇఓ ఎకెసింఘాల్

తిరుమల, ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి: కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవం శ్రీవేంకటేశ్వరస్వామివారిని మరింత దగ్గరగా, సంతృప్తికరంగా దర్శించుకునేందుకు జారీచేస్తున్న ఆర్జితసేవాటిక్కెట్ల కోటాను శుక్రవారం విడుదలచేసినట్లు టిటిడి ఇవో అనిల్ కుమార్‌సింఘాల్ తెలిపారు. మొత్తం 2018 ఏప్రిల్ నెలకు సంబంధించి 61,858టిక్కెట్లు ఆర్జితసేవాటిక్కెట్లు విడుదల చేశామన్నారు. ఈ టిక్కెట్లును ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునేందుకు వీలుగా నాలుగు రోజులు గడువుఇచ్చినట్లు ఇవో తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలలో 'డయల్ యువర్ ఇవో' కార్యక్రమం అనంతరం ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ మీడియాప్రతినిధులతో మాట్లాడుతూ ఏప్రిల్ కోటాకు సంబంధించి 61,858టిక్కెట్లలో ఆన్‌లైన్ డిప్‌విధానంలో 10,913టిక్కెట్లు వున్నాయని, ఇందులో సుప్రభాతం 8,013టిక్కెట్లు, అర్చన 150, తోమాల 150, అష్టదళపాదపద్మారాధన 300, నిజపాదదర్శనం 2,300టిక్కెట్లు వున్నాయని ప్రకటించారు. ఆన్‌లైన్‌లో జనరల్‌కేటగిరిలో 50,945టిక్కెట్లు వుండగా అందులో విశేషపూజ 1500, కల్యాణం 11,625, ఊంజల్‌సేవ 3,100, ఆర్జితబ్రహ్మోత్సవం 6,665 ,వసంతోత్సవం13,330, సహస్రదీపాలంకారసేవ 14,725 టికెట్లు వున్నాయని వివరించారు. కలియుగ వైకుంఠం తిరుమలకు విచ్చేస్తున్న భక్తులసంఖ్య రెట్టింపవుతోందని, వైకుంఠం కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో భక్తుల మధ్య తోపులాటలేకుండా నియంత్రిస్తున్నామని టిటిడి ఇవో అనిల్ కుమార్ సింఘాల్ ఉద్ఘాటించారు. తిరుమలలో పచ్చదనంపెంపు, సుందరీకరణలో భాగంగా ఘాట్ రోడ్లలో, కాలినడకమార్గాల్లో మరింత సుందరీకరణ పెంచుతామని తెలిపారు. తిరుమలకు వచ్చిన భక్తులు పొందిన గదుల్లో ఏదేని ఇబ్బందులు వున్నా, సమస్యలు ఎదురైనా 1800425 111111టోల్‌ఫ్రీనంబర్‌కు కాల్‌సెంటర్ 24గంటలూ అందుబాటులో వుంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని టిటిడి కల్యాణమండపాలను ఆన్‌లైన్‌లో పొందే అవకాశం కల్పిస్తున్నామన్నారు. మార్చి నాటికి ఈ విధానం అమలువుతుందని ఇవో సింఘాల్ తెలిపారు. ఈనెల 13,20 తేదీల్లో వృద్ధులు, దివ్యాంగులకు, 14,21తేదీల్లో చంటి పిల్లల తల్లిదండ్రులకు 4వేలమందికి ప్రత్యేక దర్శనం కల్పిస్తామని ఇవో సింఘాల్ తెలిపారు. ఈ మీడియాసమావేశంలో టిటిడి ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి ఎస్.ముక్తేశ్వరరావు, సివిఎస్‌వో ఆకే రవికృష్ణ, సిఇ చంద్రశేఖరరెడ్డి ఏపిఆర్‌వో నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా నుంచి ముద్రగడ యాత్ర

అన్ని జిల్లాల్లోనూ ఆత్మీయ సమావేశాలు

కింది స్థాయి కమిటీలను నియమిస్తున్న నాయకులు

తిరుపతి, ప్రభాతవార్త ప్రతినిధి: కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం చిత్తూరు జిల్లాలో ఈనెల 10వ తేదీ నుంచి యాత్ర ప్రారంభిస్తున్నారు. చిత్తూరు జిల్లా పీలేరు నుంచి ఈ యాత్ర ప్రారంభమై, శ్రీకాళహస్తిలో ముగిసి, నెల్లూరు జిల్లాకు వెళ్లనున్నట్లు చిత్తూరు జిల్లాకు చెందిన కాపు నాయకులు పేర్కొంటున్నారు. యాత్ర ప్రారంభమైనరోజే తిరుపతికి రాయలసీమకు చెందిన కాపు సామాజిక వర్గ నేతలతో ముద్రగడ పద్మనాభం కీలక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉద్యమంలో భాగస్వామ్యం వహిస్తున్న నాయకుడు తన స్వంత హోటల్‌లో ఈ కీలక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. దీంతో పాటు తిరుపతిలో ఒక ఆత్మీయ సమావేశం పేరుతో తిరుపతిలోని బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకులతో సమావేశమవుతారు. జిల్లాలో ముద్రగడ యాత్రకు సంబంధించి, అదే సామాజిక వర్గానికి చెందిన పోకల్ అశోక్‌కుమార్, సింధూరిపార్క్ వెంకయ్య, ఆకుల సతీష్ కుమార్‌లు ఏర్పాట్లు చేపట్టనున్నారు. జిల్లాలోని దాదాపు అన్నినియోజకవర్గాలను ఆయన పర్యటించనున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆత్మీయ సమావేశాలు పేరిట సభలు నిర్వహించనున్నారు. రాయలసీమ నాయకులతో ఏర్పాటుచేసే సమావేశంలో కీలక అంశాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. రానున్న ఎన్నికల సందర్భంగా పార్టీని ఏర్పాటు చేసుకునే విషయంపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని తెలిసింది. తమిళనాడులోని పాట్టాలి మక్కల్ కట్చి (పిఎంకె) తరహాలో సామాజిక వర్గం నాయకులతో కలసి పార్టీని పెట్టాలనే ఆలోచన ఉన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి ఇప్పటికే ముద్ర గడ నుంచి కొన్ని ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. తిరుపతిలోని ముగ్గురు నాయకులకు ఈ బాధ్యతలు అప్పగించారని సమాచారం. ఈ ముగ్గురు నాయకులు కింది స్థాయి నుంచి సమావేశాలు ఇది వరకే ఏర్పాటుచేస్తున్నారు. కొన్నికమిటీలను నియమిస్తున్నారు. ఇందులోని కీలక నాయకుడు పోకల అశోక్ కుమార్ గురువారం మహిళాకమిటీని నియమించారు. అదే విధంగా యువ విభాగాన్ని ఇది వరకే ఏర్పాటుచేసి, వారితో తరుచు సమావేశ మవుతున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పలువురు కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు ముద్రగడ సమావేశానికి హాజరవుతున్నట్లు తెలుస్తోంది. కాపులను ఒక తాటిపైకి తీసుకుని వచ్చి, తమ ఓటు బ్యాంకును తెలియజేసేందుకు ముద్రగడ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. దీని ద్వారా పార్టీ పెట్టాలా, లేదా ఏదైనా పార్టీకి మద్దతు ఇవ్వాలా అనే అంశాలపై ఈ పర్యటనలో నిర్ణయించనున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, మాజీ ఎంపీ చింతామోహన్, కాంగ్రెస్ పార్టీకి ముద్ర గడ మద్దతు ఇస్తారని అంటున్నారు. ఇటీవల చింతామోహన్ ఇంటికి ముద్రగడ రాగా, ఈ విషయమై చర్చలు జరిపినట్లు తెలిసింది. ఎటువంటి స్పందన ఉంటుందో అని నాయకులు అంచనా వేసే ప్రయత్నం చేస్తున్నారు.



సీనియర్ సిటిజన్ల వయసు మార్పుచేయండి

ఆన్‌లైన్‌లో ఆర్జితటిక్కెట్లు పొందలేకున్నాం

లక్కీడిప్‌లో బుకింగ్‌కు టిక్కెట్ తిరస్కరణ ఎందుకు?

తిరుమలలో 'డయల్ యువర్ ఇఓ"కు భక్తుల ఫిర్యాదులు

తిరుమల, ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రశాంతంగా భక్తులు దర్శించుకునేలా ఏర్పాటు చేస్తున్నా, సీనియర్‌సిటిజన్లు వయస్సును 65సంవత్సరాలుగా ఎలా నిర్ణయించారని హైదరాబాద్‌కు చెందిన సీత ప్రశ్నించారు. ఈ వయస్సును 60సంవత్సరాలుగా నిర్దేశించాలని కోరారు. దీనిపై టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ సమాధానమిస్తూ వయసుపైబడి నడవలేనివారిని, దివ్యాంగులను ప్రత్యేక క్యూలైన్‌ద్వారా దర్శనానికి పంపుతున్నామని, 60ఏళ్ళుగా నిర్ణయించడం వీలుకాదని చెప్పారు. ప్రతినెలా రెండురోజులు సీనియర్‌సిటిజన్లు, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనం అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. శ్రీకాకుళంనుంచయి మాధవ్ మాట్లాడుతూ దర్శన టిక్కెట్లు, శ్రీవారి ఆర్జితసేవా టిక్కెట్లు ఆన్‌లైన్‌లో వుంచడంవల్ల పేద, మధ్యతరగతి వర్గాల వారికి బుక్‌చేసుకునే అవకాశం లేకపోతోందని తెలిపారు. కల్యాణ మండపాల్లో కౌంటర్లలో ఈ టిక్కెట్లు జారీచేయాలని కోరారు. ఇందుకు ఇవో సింఘాల్ సమాధానమిస్తూ ఎక్కువమంది భక్తుల కోరికమేరకు దర్శన టిక్కెట్లను, ఆర్జితసేవాటిక్కెట్లను ఆన్‌లైన్‌లో వుంచామని, టిటిడి వెబ్‌సైట్‌లోంచి టిక్కెట్లు బుక్‌చేసుకోవచ్చని తెలిపారు. తిరుమల అన్నమయ్యభవన్‌లో శుక్రవారం ఉదయం "డయల్ యువర్ ఇవో"కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలలనుంచి 27మంది భక్తులు ఫోన్‌ద్వారా తమ సూచనలు, సలహాలు, ఫిర్యాదులు తెలియజేశారు. భక్తులు అడిగిన ప్రశ్నలకు ,సూచనలకు టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ సమాధానమిచ్చారు.
శ్రీవేంకటేశ్వరస్వామివారి దివ్యమంగళవిగ్రహరూపం భక్తులకు స్పష్టంగా కనిపించేలా గర్భాలయంలో దీపాల వెలుగుపెంచాలని హైదరాబాద్‌నుంచి చంద్రశేఖర్ అనే భక్తుడు కోరాడు. భక్తులు గర్భగుడిలోకి వచ్చేలోపు స్వామివారి రూపం కనబడకుండా లాగేస్తున్నారని, కొంతవరకు భక్తులకు ప్రశాంత దర్శనం కల్పించాలని సూచించారు. దీనిపై టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ సమాధానమిస్తూ గర్భగుడిలో నేతిదీపాలు వెలుగు వుందని, ఆలయంలో దీపాలు వెలుగుతుంటాయని అయినా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రమాదేవి, లావణ్య, రఘునాథరెడ్డి మాట్లాడుతూ లక్కీడిప్‌లో ఐదుసార్లు టిక్కెట్లు బుక్‌చేసుకున్నామని, గడువుకుముందే సేవలు తిరస్కరణకు గురైనట్లు సమాచారం వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్జితసేవాటిక్కెట్లు పొందలేకపోతున్నామని, దీనిని 50శాతం కరెంట్‌బుకింగ్‌లో జారీచేస్తే బావుంటుందని కోరారు. దీనిపై ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ సమాధానమిస్తూ భక్తుల సూచనలమేరకు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఆర్జితసేవాటిక్కెట్లు నమోదు సమయాన్ని 7రోజులనుంచి 4రోజులకు తగ్గించామని, నగదు చెల్లించేందుకు మూడురోజులు గడువువుంటుందని తెలిపారు. భక్తులు కూడా టిటిడి వెబ్‌సైట్‌ద్వారా టిక్కెట్లు బుక్‌చేసుకుని రావచ్చని సూచించారు. విశాఖపట్నంనుంచి నాగభూషణం మాట్లాడుతూ తిరుమలలో శ్రీవారి ఆలయంవద్ద స్వామివారిపేరు కనిపించేలా బోర్డు ఏర్పాటుచేయాలని కోరారు. తెనాలి నుంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రేడ్‌లేని నైపుణ్యంవున్న కళాకారులకు నాదనీరాజనం కార్యక్రమంలో అవకాశం కల్పించాలని కోరారు.. సూర్యాపేటనుంచి సునీల్ మాట్లాడుతూ సిఫార్సులేఖలు లేకుంటే పద్మావతి అతిథిగృహంలో గదులు కేటాయించడం లేదని, సిబ్బంది వ్యంగ్యంగా సమాధాన మిస్తున్నారని ఫిర్యాదుచేశారు. దీనిపై స్పందించిన ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ అలాంటిదేమీ లేదని, అక్కడ అవకాశం బట్టి సిఫార్సులేఖలు లేకున్నా గదులు కేటాయిస్తారని తెలిపారు.

ఆనంకు అరెస్ట్ వారెంట్



నెల్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: నెల్లూరు రూరల్ మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనం వివేకానందరెడ్డిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీచేస్తూ శుక్రవారం నాంపల్లి క్రిమినల్ కోర్టుల న్యాయమూర్తి ఉత్తర్వులు జారీచేశారు. వివేకానంద రెడ్డిని తమ ఎదుట హాజరుపరచాల్సిందిగా అందులో పేర్కొన్నారు. పోలీసుల వివరాల ప్రకారం తనను కించపరుస్తూ, తన పరువుకు నష్టం కలిగిస్తూ, పలు దఫాలుగా అసభ్యకరమైన వ్యాఖ్యలతో, పరుష పదజాలంతో ఆనం వివేకా నిందించినట్లు ఆరోపిస్తూ ప్రముఖ సినీనటి, నగరి శాసనసభ్యురాలు, వైఎస్సార్సీపి మహిళా నేత ఆర్.కె.రోజా నాంపల్లి క్రిమినల్ కోర్టులలో వివేకాపై పరువునష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసులో వివేకానందరెడ్డి కోర్టుకు హాజరుకాని కారణంగా న్యాయ మూర్తి ఆయనపై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. వివేకాను అరెస్ట్‌చేసి తమ ఎదుట హాజరు పరచాల్సిందిగా న్యాయమూర్తి సంబంధిత పోలీసులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆనం వివేకానందరెడ్డి తన గైర్హాజరుకు తగిన కారణాలను చూపించి స్వయంగా న్యాయమూర్తి ఎదుట హాజరై అరెస్ట్ వారెంట్‌ను రద్దు చేయించుకుంటారో, లేక పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి కోర్టు ఎదుట హాజరు పెడతారో వేచి చూడాల్సిందే.

2019ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి

టిడిపి, వైఎస్ఆర్సీ అవినీతిమయం

మాజీ ఎంపి చింతామోహన్

నెల్లూరు(కార్పోరేషన్) ఫిబ్రవరి 2 ప్రభాతవార్త: రాష్ట్రంలో సమానత్వం, సామాజిక న్యాయం కొరవడిందని సంపన్నుల చేతిలోకే అధికారం వెళ్తుందని మాజీ ఎంపి చింతామెహన్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు దేశంలోని 29రాష్ట్రాల్లో కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే స్వేచ్ఛా స్వతంత్రాలు లేవని పేర్కొన్నారు. రాజకీయాల్లో క్రికెట్ వచ్చిందని వ్యాఖ్యానించారు. గడిచిన 60యేళ్ళలో దేశంలో ఆ రెండు సామాజిక వర్గాలే రాజ్యమేలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సామాజిక వర్గాలు మాత్రమే క్రికెట్ మ్యాచ్‌లు ఆడుతున్నాయని మిగిలిన వారు కనీసం బ్యాట్ కూడా పట్టుకోలేకపోతున్నారని అన్నారు. ఒక వ్యక్తి ఒక పక్క పాదయాత్ర, మరోపక్క కోర్టుకు వెళ్తున్నారని ప్రతిపక్షనేత జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు. మరోవ్యక్తి 30యేళ్ళపాటు తానే సియంగా ఉంటానని చెప్పుకోవడం బాధాకరమన్నారు. గడిచిన 15యేళ్ళపాటు సియంగా చంద్రబాబు వెలగబెట్టారని, రానున్న రోజుల్లో కూడా తానే సియంగా ఉంటాననడం హాస్యాస్పదమన్నారు. పోలవరం పేరుతో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. కమీషన్లకు కక్కుర్తిపడి రాష్ట్ర ప్రభుత్వం నాశిరకం పనులను చేపడుతుందని ఆరోపించారు. సామాన్య కుటుంబాలకు చెందిన చంద్రబాబు, జగన్‌లు వేలకోట్ల రూపాయలు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. పోలవరం ప్రోజెక్టులో చోటుచేసుకున్న అవినీతిపై సిబిఐ చేత దర్యాప్తు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌ను వాస్తవంగా ప్రభుత్వం తయారు చేసింది కాదని కొన్ని



స్థానిక ఇందిరాభవన్‌లో ప్రసంగిస్తున్న మాజీ ఎంపి చింతామోహన్

కార్పోరేట్ సంస్థలు తయారు చేసిన బడ్జెట్‌ను కేంద్ర మంత్రి వెల్లడించడం దురదృష్టకరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో మొండిచేయి చూపించారని మండిపడ్డారు. ఆంధ్రుల ఆత్మగౌరవం చంద్రబాబు దావోస్‌లో దగా అయిందని అన్నారు. అక్కడి ప్రధాని కనీసం చంద్రబాబుకు 5నిముషాలు కూడా పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. వైయస్ఆర్ పార్టీ బిజెపికి మిత్రపక్షమా, శత్రు పక్షమా అనేది స్పష్టం చేయాలని చింతా మోహన్ డిమాండ్ చేశారు. ఈ విషయం స్పష్టం చేయకుండా ఎంత తిరిగినా జగన్‌కు లాభం లేదన్నారు. కేవలం ఫిజికల్ ఫిట్‌నెస్‌కోసమే జగన్ పాదయాత్ర చేస్తున్నారని ఎద్దేవా చేశారు.
రాష్ట్రంలో పుచ్చలపల్లి సుందరయ్యలాంటి వ్యక్తులు సియం అయినప్పుడే అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సుందరయ్యలాంటి వ్యక్తి రాజకీయాలలోకి రావలసి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 2019లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేజిక్కించుకుంటుందని మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు నాగేంద్ర ప్రసాద్, చంద్రశేఖర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో గుండెపోటుతో హోంగార్డ్ మృతి

ప్రభాతవార్త – మేడారం: మేడారం సమ్మక్క సారలమ్మ విధులకు హాజరయ్యేందుకు ఆరు రోజులక్రితం ఇక్కడకు వచ్చిన మహిళా హోంగార్డు ఎండి.అక్తర్ సుల్తానా (డబ్ల్యుహెచ్‌జి1629) గుండెపోటుతో శుక్రవారం మృతిచెందారు. 56ఏళ్ళ ఈ హోంగార్డు హైదరాబాద్‌సిటీ ఆర్మ్‌డ్‌రిజర్వ్ సెంట్రల్‌జోన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నారు. పోలీసుల తాత్కాలిక వసతిగృహంలో ఆమె మేడారం జాతర విధులు నిర్వహిస్తూ చాతీనొప్పితో పడిపోయారు. అప్పటికప్పుడు ఆమెకు ప్రాథమిక చికిత్స చేసినా ఫలితం లేకుండా మరణించారు.

ఎ.పికి తీరని అన్యాయం చేశారు

ఎమ్మెల్సీ గోపాల్‌రెడ్డి

అనంతపురము సిటి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరిగిందని వైఎస్ఆర్ ఎమ్మెల్సీ వెన్నపూసల గోపాలరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఏ స్కేయూ వైఎస్ఆర్ విద్యావిభాగం ప్రత్యేక హోదా కోసం రెండవరోజు వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్సీ గోపాలరెడ్డి, రాప్తాడు అనంతపురం అర్బన్ నియోజకవర్గాల సమన్వయ కర్తలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, నదీమ్ అహమ్మద్, మాజీ మేయర్ రాగేపరుశురాం, చవ్వారా జశేఖర్‌రెడ్డి, వై.వి.శివారెడ్డి, అనంత నగరాధ్యక్షులు చింతాసోమశేఖర్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లింగారెడ్డి, నరేంద్రరెడ్డి, పాల్గొన్నారు.

కర్ణాటక ప్రజలందరికి ఆరోగ్యకార్డులు

ఈనెల 25న పథకం ప్రారంభం

మంత్రి కెఆర్.రమేష్‌కుమార్

బెంగళూరు, ఫిబ్రవరి 2,(ప్రభాతవార్త): కర్ణాటకలో ఆధార్‌కార్డులున్న పౌరులందరికి యూనివర్సల్ హెల్త్‌కార్డులను పంపిణి చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. బెంగళూరులో శుక్రవారం వికాససౌధలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ మంత్రి కెఆర్.రమేష్ కుమార్ మాట్లాడారు. ఇన్నాళ్లు యశస్విని పథకం పేరిట, ఇతర పథకాలుగా అమలవుతున్న ఆరోగ్యబీమా కార్యక్రమాలు ఇకమీదట యూనివర్సల్ హెల్త్ కార్డుల పథకంగా ప్రజలకు అండగా నిలబడనుందన్నారు. ముఖ్యమంత్రి మొదలుకొని సామాన్యుడి వరకు అందరూ ఈపథకంలో వైద్యచికిత్సలు పొందుతారని, ఆరోగ్యకార్డులు తప్పనిసరి అని చెప్పారు. రాష్ట్రంలో ఆధార్‌కార్డులు ఉన్న కుటుంబాల్లోని అందరికి ఈ పథకం అన్వయిస్తుంది. ఆధార్‌కార్డు ఆరోగ్యకార్డుకు గీటురాయిగా ఉంటుంది. ఒక కుటుంబంలో ఎంతమంది సభ్యులకు ఆధార్‌కార్డులు ఉన్నాయో వీరందరికి ఉచిత ఆరోగ్య చికిత్సలు అందుతాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నతస్థాయి ఆరోగ్యచికిత్స అందుబాటులో తీసుకువచ్చామని తెలిపారు. ఆధార్ కార్డులు ఉన్న కుటుంబాలకు ఎంఆర్‌ఐ, సిటిస్కానింగ్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సౌకర్యాలు ఉచితంగా అందుబాటులోనికి వస్తాయి. ఇందుకోసం రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో జిల్లా ఆసుపత్రులు తాలూకా ఆసుపత్రులు, ప్రసూతి ఆసుపత్రుల్లో చికిత్స ఉన్నత స్థాయిలో అందనుంది. పేదలందరూ ఇకమీదట యూనివర్సల్ హెల్త్ కార్డుల ద్వారా నిరభ్యంతరంగా వైద్యసేవలు ఆరోగ్యచికిత్సలు పొందవచ్చున్నారు. ఈకార్డుల ద్వారా ప్రవేట్ ఆసుపత్రుల్లోను గంభీర వ్యాధులకు చికిత్స పొందవచ్చు. వీటికి సువర్ణ ఆరోగ్య సురక్ష ట్రస్ట్ నుంచి నిధులుసమకూరుతాయని చెప్పారు. ఇప్పటివరకు వివిధ ఆరోగ్యపథకాల పేరిట ప్రవేట్ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయల బిల్లులు ఉత్తపుణ్యంగా చెల్లించే విధానానికి బదులుగా కొత్త పథకంతో ప్రజలందరికి ఆరోగ్య వైద్యచికిత్సలు సక్రమంగా అందుతాయన్నారు. కాగా కర్ణాటకలోని 4.90కోట్ల మంది ఓటర్లు ఉంటే వీరిలో 98శాతం మందికి ఆధార్ కార్డులు ఉన్నాయి. ఆధార్‌కార్డులున్న పౌరులందరికి సర్కారు ఆసుపత్రుల్లో ఉన్నత చికిత్సలు లబిస్తాయి. ఇందుకోసం మార్చి తొలి వారంలోగా అన్ని సర్కారు ఆసుపత్రులకు ఎంఆర్‌ఐ యంత్రాలను స్కానింగ్ యంత్రాలను ఉన్నతస్థాయి ఇమేజింగ్ కలిగిన ఎక్సరే యంత్రాలను సిద్ధం చేస్తున్నాము. ఇందుకోసం వైద్యసిబ్బందికి అవసరమైన శిక్షణ ఇప్పిస్తున్నామని మంత్రి చెప్పారు. కోలారుజిల్లా శ్రీనివాసపుర తాలూకా పట్టణ కేంద్రంలో నిర్మించే 250 పడకల ఆసుపత్రి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. సమాజసేవకులు ఎన్ఆర్.షెట్టి నిర్మించ తలపెట్టిన ఈ ఆసుపత్రిలో రోగులందరికి ఉన్నతస్థాయి చికిత్స లభించనుందని చెప్పారు. జిల్లా ఆసుపత్రుల్లో మార్చి నుంచి సంపూర్ణ మోకాలు కీలుమార్పిడి చికిత్సలు ఉచితంగా అందనున్నాయి. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈనెల 25 నుంచి ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్స కోసం రోగులకు స్థానికంగానే ఆరోగ్యకార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఒకేసారి రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం అమలు కానుంది. అందరికి ఆరోగ్యం నినాదంతో శ్రీకారం చుడుతున్నామని మంత్రి చెప్పారు.

ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ గురువిందపల్లి



నందిగామ, ఫిబ్రవరి2, ప్రభాతవార్త: అఖిల భారత క్రైస్తవమండలి(ఎఐసిసి) రాష్ట్ర అధ్యక్షునిగా నందిగామకు చెందిన డాక్టర గురువిందపల్లి వరప్రసాదరావు వరుసగా రెండవ పర్యాయం ఎన్నికయ్యారు. స్థానిక గురువిందపల్లి నగర్‌లోని సియోను ప్రార్దనా మందిర ప్రాంగణంలో ఎఐసిసి రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సమకాలీన వ్యవస్థలో క్రైస్తవులు బాధ్యత, వారిపై జరుగుతున్న దాడులు, బైబిళ్ళ కాల్చివేత తదితరంశాలపై నాయకులు సమగ్రంగా చర్చించారు. క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే ఉన్మాదశక్తులపై చర్యలు తీసుకోవాలని, పేద క్రైస్తవులను ఆదుకోవటం, క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్ ఏర్పాటు చేసి, దళిత క్రైస్తవులకు చైర్మన్ బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. పేద క్రైస్తవ పాస్టర్లుకు నివేశన స్థలాలు కేటాయించి, ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, సామాజిక ఫించన్లు ఇవ్వాలని సమావేశం కోరింది. అనంతరం సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ప్రసాదరావును సమావేశం మరో పర్యాయం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎజ్రా, ఉపాధ్యక్షులుగా డాక్టర్ అబెద్నగో, ఎం.జోసెఫ్, బిషప్ మోసెస్, బిషప్ జార్జ్ ఏసాఫ్, రాజకీయ విభాగం అధ్యక్షునిగా నీలంకుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా జెర్నీ బ్యూలాలు ఎన్నికయ్యారు.

చరిత్ర ఎవరు సృష్టిస్తారో?


పృథ్వీషా, సాన్యా

నేడు అండర్ 19 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్

భారత్-ఆసీస్ జట్ల మధ్య టైటిల్ పోరు

ఐసిసి అండర్ 19 ప్రపంచకప్‌లో ఇప్పటికే మూడు సార్లు టైటిల్ విజేతగా నిలిచిన టీమిండియా నాలుగో ప్రపంచకప్‌పై కన్నేసింది. చరిత్ర తిరగరాసేందుకు మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ శిష్యరికంలో రాటుదేలిన యువ భారత క్రికెటర్లు సిద్ధమయ్యారు. టోర్నీలో భాగంగా ఫైనల్లో భారత్-ఆస్ట్రేలియా శనివారం తలపడనున్నాయి.ఐసిసి అండర్ 19 ప్రపంచకప్ ట్రోఫీని రికార్డు స్థాయిలో నాలుగోసారి అందుకోవాలని పృథ్వీషా నేతృత్వంలోని యువ భారత్ ఉవ్విళ్లూరుతోంది.

పోతుగంటి వెంకట రమణ స్పోర్ట్స్ ప్రతినిధి: ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించి విశ్వవిజేతలుగా నిలవాలని పట్టుదలతో ఉంది. టోర్నీలో వరుస విజయాలతో దూసుకెళ్లిన భారత్ అంతిమ సమరంలోనూ గెలవాలని పట్టుదలతో ఉంది. మరోవైపు క్వార్టర్ ఫైనల్లో ఓటమి అంచుల దాకా వెళ్లి పుంజుకొని ఫైనల్‌కు దూసుకొచ్చిన ఆసీస్ టీమిండియాకు కఠిన సవాల్ విసరాలని యోచిస్తోంది. అయితే ఐసిసి అండర్ 19 ప్రపంచకప్‌లో ఇప్పటివరకు ఏ జట్టు కూడా నాలుగు సార్లు విశ్వవిజేతగా అవతరించలేదు. ఫైనల్లో ఆస్ట్రేలియా గెలిచినా...భారత్ గెలిచినా ఈ రికార్డును సొంతం చేసుకుంటాయి. అటు భారత్, ఇటు ఆస్ట్రేలియా ఇప్పటివరకు మూడుసార్లు ప్రపంచకప్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాయి. దీంతో ఎవరు గెలిస్తే వాళ్లు చరిత్ర సృష్టిస్తారు. అయితే ఫైనల్లో టైటిల్ ఫేవరెట్‌గా టీమిండియా బరిలోకి దిగుతోంది.ఈ టోర్నీలో లీగ్ దశలో ఆస్ట్రేలియాను ఓడించిన భారత్.. ఫైనల్‌లోనూ ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. భారత్ ప్రపంచకప్ ఫైనల్‌కు చేరడం ఇది ఆరోసారి కాగా... అండర్ 19 ప్రపంచకప్‌లో వరుసగా రెండో సారి భారత్ ఫైనల్‌కు చేరినట్లైంది. ప్రపంచకప్‌ను చెరో మూడు సార్లు గెలుచుకుని సమ ఉజ్జీలుగా ఉన్న భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఫైనల్ జరగనుండటంతో తుదిపోరు మరింత ఆసక్తిగా మారింది.ఈ మ్యాచ్ గెలిచి భారత చరిత్ర సృష్టించేనా...? అని అందరూ యావత్ భారత ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఫైనల్ మ్యాచ్ శనివారం న్యూజిలాండ్‌లో మధ్యాహ్నం 1.30గం.లకు మ్యాచ్ ఆరంభం అవుతుంది. భారత్‌లో ఉదయం 6.30గం.లకు ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది.

ఐదు మ్యాచుల్లో గెలిచి ఫైనల్లోకి అడుగుపెట్టిన భారత్...

న్యూజిలాండ్ వేదికగా జరుగుతోన్న ఈ టోర్నీలో టీమిండియా ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచుల్లో గెలిచి ఫైనల్లోకి అడుగుపెట్టింది. టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 100 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పాక్‌పై సెమీ ఫైనల్లో 209పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 272 పరుగులు చేయగా...భారత బౌలర్ల దాటికి 69 పరుగులకే పాక్ చాప చుట్టేసింది.దీంతో భారత్ 209 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్ శుభమాన్ గిల్ 102 నాటౌట్‌గా నిలవగా...బౌలర్లలో ఇషాన్ పోరెల్ 4 వికెట్లు పడగొట్టాడు.

అన్ని విభాగాల్లో తిరుగులేని టీమిండియా...

బ్యాటింగ్, బౌలింగ్,ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో యువ భారత్ తిరుగులేని విధంగా ఉంది. జట్టు సారథి పృథ్వీషా భారత భవిష్యత్ స్టార్‌గా అవతరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. అంతకు ముందు 2000, 2008, 2012లలో టీమిండియా అండర్ 19 ప్రపంచ కప్ విజేతగా అవతరించింది. 2000లో మహ్మద్ కైఫ్ కెప్టెన్సీలో, 2008లో విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో, 2012లో ఉన్ముక్త్ చంద్ కెప్టెన్సీలో భారత్ విశ్వ విజేతగా నిలిచింది. 2012లో జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియాపైనే భారత్ విజయం సాధించడం విశేషం. ఇప్పుడు పృథ్వీషా నేతృత్వంలో భారత యువ జట్టు అండర్ 19 విశ్వవిజేతగా నిలవాలని ఉవ్విళ్లూరుతున్నారు. పృథ్వీషా ఓపెనర్ మన్‌జీత్ కార్లతో కలిసి జట్టుకు శుభారంభాలు అందించాడు. ఇక వన్‌డౌన్‌లో వస్తున్న శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌లో సత్తా చాటుతున్నాడు. ముఖ్యంగా శుభమాన్ గిల్ టోర్నీలో వరుసగా ఐదు సార్లు 50కిపైగా స్కోర్లు సాధించాడు. పాకిస్తాన్‌తో జరిగిన రెండో సెమీఫైనల్లో సెంచరీ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.మిడిలార్డర్ కూడా బలంగానే ఉంది. బౌలింగ్‌లో కమలేష్ నాగర్‌కోటి, శివమ్ మావి 140-150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసురుతున్నారు.ఇషాన్ పోరెల్ అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. ఆసీస్ స్పిన్‌కు ఇబ్బంది పడుతున్న తరుణంలో స్పిన్నర్లు అనుకుల్ రాయ్, అభిషేక్ శర్మ కీలకం అవుతున్నారు. మరోవైపు ఆసీస్ సైతం తుదిపోరుకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమవుతోంది.

శుభమన్ గిల్, లాయిడ్ పోప్‌లపైనే అందరి దృష్టి....

ఫైనల్‌లో పోరులో ఇద్దరు ఆటగాళ్లపై అందరి దృష్టి ఉంది. టీమిండియా తరుపున అత్యద్భుత ఇన్నింగ్స్‌లు ఆడిన శుభ్‌మన్ గిల్ అందులో ఒకరు. అండర్ ప్రపంచకప్‌లో 170 సగటుతో విజృంభించాడు. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 113.28 స్ట్రైక్ రేట్‌తో 341 పరుగులు చేశాడు. టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రెండు మ్యాచుల్లో అతడు నాటౌట్‌గానే నిలవడం గమనార్హం. ఇక పాక్‌పై ఒకవైపు వికెట్లు పడుతున్నా 94 బంతుల్లోనే 102 పరుగులతో అజేయంగా నిలిచి తనకు తానే సాటి నిరూపించుకున్నాడు. మిగతా మ్యాచుల్లో 60, 90 నాటౌట్; 86 పరుగులతో నిలిచాడు. ఆస్ట్రేలియా జట్టులో లెగ్ స్పిన్నర్ లాయిడ్ పోప్ ఆట ఆసక్తికరం. ఇంగ్లాండ్‌తో క్వార్టర్‌లో ఆసీస్ 127 పరుగులకే పరిమితమైంది. అయితే బౌలింగ్‌లో పోప్ 35 పరుగులిచ్చి 8 వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 96కు కుప్పకూల్చాడు. టోర్నీలో ఇప్పటివరకు 11 వికెట్లు తీశాడు. తుదిపోరులో ఇతడి ఆట కీలకం కానుంది.

దాదాపు సమ ఉజ్జీలు...

అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్, ఆస్ట్రేలియాలు దాదాపు సమ ఉజ్జీలుగా ఉన్నాయి. ఈ రెండు జట్లు తలో మూడు సార్లు ప్రపంచ కప్‌ను సొంతం చేసుకున్నాయి. 1988, 2002, 2014లలో ఆసీస్ విశ్వవిజేతగా ఆవిర్భవించింది. స్టువర్ట్‌లా, జార్జ్ బెయిలీ, షాన్ మార్ష్ వంటి ఆటగాళ్లు ఆయా టోర్నీల్లో ఆడాడరు. భారత్ 2000, 2008, 2012లో టైటిళ్లు ఎగరేసుకుపోయింది. యువరాజ్ సింగ్, శిఖర్‌ధావన్, విరాట్ కోహ్లీ, ఆతర్వాత ప్రపంచ క్రికెట్‌లో తమదైన ముద్ర వేశారు. 2016లో వెస్టిండీస్ చేతిలో త్రుటిలో ఓడిపోయింది. కానీ లేదంటే టీమిండియా అప్పుడే నాలుగోసారి విజేతగా నిలిచేది. అయితే ఇప్పటికైతే ఆస్ట్రేలియాపై భారత్ పేచేయిగా ఉంది. ప్రస్తుత ప్రపంచకప్‌లో లీగ్ దశలో ఆస్ట్రేలియాను 100 పరుగుల తేడాతో భారత్ ఓడించింది. అంతేగాకుండా 2012 ప్రపంచకప్ ఫైనల్లోనూ తలపడగా 6వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది.

ఫైనల్లో ఆసీస్ భరతం పడతాం : పృథ్వీషా...

అండర్ 19 ప్రపంచ కప్ ఫైనల్లో ఆసీస్ భరతం పడతామని టీమిండియా కెప్టెన్ పృథ్వీషా అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫైనల్లో ఆసీస్‌బ్యాట్స్‌మెన్‌పనిపట్టి జట్టుని గెలిపంచే సత్తా భారత ఫాస్ట్‌బౌలర్లకు ఉందన్నారు. మా జట్టుకి వికెట్ అవసరమైన ప్రతిసారి ఫాస్ట్ బౌలర్లు సత్తా చాటుతున్నారు. ఏ దశలోనైనా కెప్టెన్‌గా నేను అడిగితే బౌలింగ్ చేసేందుకు పేసర్లు జట్టులో సిద్ధంగా ఉంటారు. వారి ఫిట్‌నెస్, నిబద్ధత అమోఘం. బౌలింగ్ సమయంలో పేసర్లు ఫ్రెండ్లీ ఉంటుండటంతో ఫీల్డర్లు కూడా ఉత్సాహంగా ఉంటున్నారు. ఫాస్ట్ బౌలర్లు చెలరేగిన ప్రతిసారి ....జట్టు గెలుస్తోంది. ఫైనల్లోనూ ఆసీస్ భరతం పడతామని పృథ్వీషా ధీమా వ్యక్తం చేశారు.

జట్ల వివరాలు:

ఇండియా: పృథ్వీషా (కెప్టెన్), శుభ్‌మన్ గిల్,ఆర్యన్ జుయాల్, అభిషేక్ శర్మ, అర్షదీప్ సింగ్, హార్విక్ దేశాయ్, మన్‌జ్యోత్ కార్లా, కమలేష్ నాగర్‌కోటి, పంకజ్ యాదవ్, రేయాన్ పరాగ్, ఇషాన్ పోరెల్, హిమాంశు రాణా, అనుకుల్ రాయ్, శివమ్ మావి, శివ సింగ్.

ఆస్ట్రేలియా: జాసన్ సాన్యా (కెప్టెన్), విల్ సదర్లాండ్, జేవియర్ బార్లెల్, మాక్స్‌బ్రయంట్, జాక్ ఎడ్వర్డ్స్, జాక్ ఎవాక్స్, జారోడ్ ఫ్రీమాన్, ర్యాన్ హాడ్లీ, బాక్టర్ హాల్ట్, నాథన్ మెక్స్వీనీ, జోనాథన్ మెర్లో, లాయిడ్ పోప్, జాసన్ రాల్స్టన్, పరాం ఉప్పల్, ఆస్టిన్ వా

ఫోన్లు స్విచ్చాఫ్ చేయండి

అండర్ 19 క్రికెటర్లకి ద్రవిడ్ ఆదేశాలు




న్యూఢిల్లీ: అండర్ 19 భారత్ యువ క్రికెటర్లకు కోచ్ రాహుల్ ద్రావిడ్ తమ ఫోన్లు స్విచ్ఛాఫ్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశాడట. ఇదంతా వారి కోసమే. ఎందుకంటే శనివారం ఐసిసి అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఫైనల్లో భారత్-ఆస్ట్రేలియా తలపడనున్నాయి. ఈనేపథ్యంలో ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతినకండా ఉండేందుకు అండర్ 19 భారత్ జట్టు కోచ్ రాహుల్ ద్రావిడ్ ఫైనల్ ముగిసే వరకు ఫోన్లు స్విచ్ఛాఫ్ చేయాల్సిందిగా ఆటగాళ్లకు ఆదేశాలు జారీ చేశాడట. ద్రవిడ్ ఇలా ఆటగాళ్లకు ఆదేశాలు జారీ చేయడం ఇదే తొలిసారి కాదు. మొన్నటికి మొన్న ఐపిఎల్ వేలం సమయంలోనూ వారికి క్లాస్ పీకిన సంగతి తెలిసిందే. ఐపిఎల్ కోసం వేలం ఏటా నిర్వహిస్తారు. అండర్ 19 ప్రపంచకప్‌లో ఆడే అవకాశం మాత్రం రెండేళ్లకు ఒకసారి మాత్రమే వస్తుంది. ఆటపై దృష్టి పెట్టండని ద్రవిడ్ ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశాడు. ఆటగాళ్ల ఫోన్లు వాడిడూ ఉంటే వారి ఏకాగ్రత దెబ్బతింటుందని, ఒత్తిడికి గురవుతారని భావించే ద్రవిడ్ ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని పలువురు హర్షం వ్యక్తం చేశారు. పాక్‌తో సెమీఫైనల్ అనంతరం మా కుమారుడు శివమ్ మావితో మాట్లాడదామని ప్రయత్నించగా ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. గత ఆదివారం చివరిసారిగా శివమ్‌తో మాట్లాడాను. ప్రధాన మ్యాచ్‌లకు ముందు ఫోన్లు వాడొద్దని ద్రవిడ్ ఆదేశాలు జారీ చేసినట్లు అప్పుడే శివమ్ మాతో చెప్పాడని శివమ్ తండ్రి పంకజ్ మావి తెలిపారు.

ఆ విమర్శకులు ఇప్పుడెక్కడ: రవిశాస్త్రి



డర్బన్: సఫారీ గడ్డ మీద మూడు టెస్టుల సిరీస్‌లో తొలి రెండు టెస్టుల్లో టీమిండియా ఓడిపోవడంతో జట్టు ఎంపికపై విమర్శలు వెల్లువెత్తాయి. విదేశాల్లో మెరుగైన రికార్డు ఉన్న రహానెను కాదని రోహిత్‌కు చోటు కల్పించడం పట్ల చాలా మంది విమర్శలు ఎక్కుపెట్టారు. రెండో టెస్టులో భువీ స్థానంలో ఇషాంత్‌ను తీసుకోవడం కూడా విమర్శలకు దారి తీసింది. కానీ మూడో టెస్టులో అద్భుతంగా రాణించిన భారత్ విజయం సాధించింది. ఓటమి అంతరాన్ని 2-1కి తగ్గించింది. ఆరు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో నెగ్గి 1-0 ఆధిక్యంలో నిలిచింది. భారత జట్టు తిరిగి విజయాల బాట పట్టడంతో కోచ్ రవిశాస్త్రి హర్షం వ్యక్తం చేశాడు. జట్టుపై విమర్శలు గుప్పించిన ఆ నిపుణులు ఇప్పుడెక్కడా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. రహానె బదులు రోహిత్‌ను తుది జట్టులోకి తీసుకోవడం పట్ల రవిశాస్త్రి వివరణ ఇచ్చాడు. గత ఏడాది మొత్తం రోహిత్ చక్కగా బ్యాటింగ్ చేశాడు. భారీగా పరుగులు రాబట్టాడు. అదే సమయంలో రహానె కేవలం 30 సగటుతో మాత్రమే రన్స్ చేశాడు. అందుకే రోహిత్‌ను తీసుకున్నామని చెప్పాడు. రెండో టెస్టు టైంలో రహానె తిరిగి టచ్‌లోకి వచ్చాడని, అందుకే తుది టెస్టులో అవకాశం కల్పించామని చెప్పాడు.

రెండో వన్డేలోనూ తిప్పలే: డుప్లెసిస్



డర్బన్: భారత మణికట్టు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, చాహల్ బౌలింగ్‌తో రెండో వన్డేలోనూ తమ జట్టుకి తిప్పలు తప్పకపోవచ్చని దక్షిణాఫ్రికా కెప్టెన్ డుప్లెసిస్ అభిప్రాయపడ్డాడు. డర్బన్ వేదికగా గురువారం రాత్రి ముగిసిన తొలి వన్డేలో కుల్దీప్ యాదవ్ (3/34), చాహల్ (2/45)ధాటికి దక్షిణాఫ్రికా 269/8కే పరిమితమవగా...లక్ష్యాన్ని భారత్ 4 వికెట్లు కోల్పోయి 27 బంతులు మిగిలి ఉండగానే ఛేదించేసింది. డర్బన్‌లోని మణికట్టు స్పిన్నర్లని ఎదుర్కోవడంలో సఫారీ బ్యాట్స్‌మెన్ చాలా ఇబ్బందిపడ్డారని....గతంలో వారిని ఎదుర్కొన్న అనుభవం లేకపోవడం కూడా వారిని ఒత్తిడిలోకి పడేసిందని డుప్లెసిస్ వెల్లడించాడు. తొలి వన్డేలో మా బ్యాట్స్‌మెన్ మెరుగ్గా రాణించలేకపోయారు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో....జట్టు గెలవాలంటే రెండు చక్కటి భాగస్వామ్యాలు అవసరం. 270 టార్గెట్ భారత్ బ్యాటింగ్ లైనప్‌కి తక్కువ స్కోరే. మరో 60-70 పరుగులు చేసుంటే మాకు గెలిచే అవకాశాలుండేవి. ఇలా చెప్పడం భావ్యం కాదేమో...? మా బౌలర్లు మెరుగ్గా బౌలింగ్ చేయలేపోయారు. బ్యాట్స్‌మెన్ పేలవరీతిలో వికెట్లు సమర్పించుకున్నాడు. గతంలో మణికట్టు స్పిన్నర్లని ఎదుర్కొన్న అనుభవం లేకపోవడం కూడా ఈ తడబాటుకి కారణం కావొచ్చు. మణికట్టు బౌలింగ్ శైలిని అర్థం చేసుకోవాలంటే కొంత సమయం పడుతుంది. కాబట్టి...ఒకటి లేదా రెండు మ్యాచుల్లో జాగ్రత్తగా ఆడేందుకు ప్రయత్నిస్తామని డుప్లెసిస్ వెల్లడించాడు. రెండో వన్డే సెంచూరియన్ వేదికగా ఆదివారం జరగనుంది.

సెమీస్‌లోకి పివి సింధు



న్యూఢిల్లీ: ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్, భారత టాప్ స్టార్ పివి సింధు సెమీ ఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో స్పెయిన్ క్రీడాకారిణి బియాట్రిజ్ కొరల్స్‌పై 21-12, 19-21, 21-11 తేడాతో సింధు విజయం సాధించింది.

ఈ విజయంతో సింధు ఇండియా ఓపెన్ సెమీస్‌లోకి మూడోసారి ప్రవేశించిన క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. తొలి సెట్‌ను అలవోకగా గెలిచిన సింధుకు రెండో సెట్‌లో ప్రత్యర్థి అనూహ్యంగా గట్టిపోటీనిచ్చింది. చివరకు రెండో సెట్‌లో బియాట్రిజ్ కొరల్స్ పైచేయి సాధించడంతో నిర్ణయాత్మక మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. తిరిగి పుంజుకున్న సింధు ఈసెట్‌లో ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా విజయకేతనం ఎగురవేసింది.

ఛేజింగ్‌లో కోహ్లీ చిరుతపులి: అక్తర్



కరాచీ: భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ సూపర్ ఛేజింగ్ సెంచరీకి పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ ఫిదా అయ్యాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో ఛేజింగ్‌లో సెంచరీ చేసిన కోహ్లీని అక్తర్ ప్రశంసల్లో ముంచెత్తాడు. సాధారణంగా భారత క్రికెటర్లు అంటేనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసే అక్తర్ సైతం విరాట్ బ్యాటింగ్‌ను కొనియాడాడు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా కోహ్లీని చిరుతపులితో పోల్చాడు. ఛేజింగ్లో కోహ్లీ మరో సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఛేజింగ్ అంటే చాలు అతడు చిరుతపులిలా మారిపోతాడు. ఛేజింగ్‌లో అతడు కోహ్లీనా...లేక చిరుతపుల్లా అని డౌట్ వస్తుంది. యువ క్రికెటర్లు కోహ్లీని ఆదర్శంగా తీసుకుని ఎంతో నేర్చుకోవాలని ట్వీట్ చేశాడు అక్తర్. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో ఓపెనర్లు త్వరగా ఔటైనా అజింక్యా రహానె (79)తోకలిసి కెప్టెన్ కోహ్లీ మూడో వికెట్‌కు భారీ భాగస్వామ్యం నెలకొల్పి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఛేజింగ్‌లో తాను ఎంతటి ప్రమాదకారో కోహ్లీ తన శతక ఇన్నింగ్స్‌తో మరోసారి నిరూపించాడు. కెరీర్‌లో 33వ వన్డే సెంచరీని 106 బంతుల్లో చేసిన కోహ్లీకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. కాగా, చాలా గ్యాప్ తర్వాత, అది కూడా భారీ పరుగుల ఛేజింగ్ విజయం సాధించడంపై టీమిండియా మాజీ క్రికెటర్లతో పాటు పాక్ ఆటగాళ్లు సైతం కోహ్లీసేనను ప్రశంసిస్తున్నారు.

లంక - బంగ్లా టెస్టులో భారీ స్కోర్లు


డిసిల్వా

చిట్టగాంగ్: బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య చిట్టగాంగ్‌లో జరుగుతున్న తొలి టెస్టులో భారీ స్కోర్లు నమోదయ్యాయి. బ్యాట్స్‌మెన్‌కి అనుకూలించిన ఈ పిచ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ జట్టు 513 పరుగులు చేయగా...మ్యాచ్‌లో మూడో రోజైన శుక్రవారం ఆట ముగిసే సమయానికి శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 504/3తో నిలిచింది. ప్రస్తుతం క్రీజులో రోషన్ డిసిల్వా (173బంతుల్లో 5ఫోర్లు, ఒక సిక్సర్‌తో 87 బ్యాటింగ్), దినేశ్ చండీమాల్ (90బంతుల్లో ఒక ఫోర్‌తో 37 బ్యాటింగ్) ఉన్నారు. ఆట మరో రెండు రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో మ్యాచ్ డ్రాగా ముగిసే అవకాశముంది. ఓవర్‌నైట్ స్కోరు 189/1తో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక జట్టులో కుశాల్ మెండిస్ (327 బంతుల్లో 23 ఫోర్లు, 2 సిక్సర్లతో 196 పరుగులు)కొద్దిలో డబుల్ సెంచరీని చేజార్చుకోగా ధనుంజయ డిసిల్వా (229 బంతుల్లో 21ఫోర్లు, ఒక సిక్సర్‌తో 173 పరుగులు) కూడా పేలవరీతిలో ఔటయ్యాడు. పిచ్ నుంచి బౌలర్లకి ఏమాత్రం సహకారం లభించకపోవడంతో స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసిన ఈజోడి బంగ్లాదేశ్ జట్టు సహనాన్ని పరీక్షించింది. జట్టు స్కోరు 308 వద్ద ధనుంజయ, 415వద్ద కుశాల్ ఔటైనా...తర్వాత మరో వికెట్ పడకుండా రోషన్, దినేశ్ ఆటని ముగించాడు.

నేటి నుంచి జి.వెంకటస్వామి స్మారక

టి-20 క్రికెట్ మ్యాచ్‌లు

ఉప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేది నుంచి 25 వరకు స్వర్గీయ జి.వెంకటస్వామి స్మారక క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు హెచ్‌సిఏ అధ్యక్షుడు జి.వివేకానంద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో టి-20 మ్యాచ్‌లకు సంబంధించిన లోగో విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని పది జిల్లాల నుంచి ఎంపిక చేసిన పది జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తమ వంతు కృషి చేస్తుందని తెలిపారు. మొత్తం 49 మ్యాచ్‌లు



స్వర్గీయ జి.వెంకటస్వామి స్మారక క్రికెట్ పోటీల లోగో విడుదల చేస్తున్న హెచ్‌సిఏ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు జి.వివేకానంద్ తదితరులు

జరుగుతాయని, ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ క్రికెట్ స్టేడియంతోపాటు, జింఖానా గ్రౌండ్, సిద్దిపేట, ఎంఎల్ఆర్ గ్రౌండ్, ఎటిసి క్రీడా మైదానాలలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. ప్రారంభ మ్యాచ్ శనివారం ఉప్పల్ స్టేడియంలో జరుగుతుందని, టౌర్నమెంట్ డైరెక్టర్‌గా వి.అగమరావు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ పోటీలలో సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ.15లక్షలు, రన్నర్స్‌కు రూ.7లక్షల 50వేలు, రెండో రన్నర్స్‌కు రూ.4లక్షలు, మూడో రన్నర్స్‌కు రూ.2లక్షల బహుమతి అందజేస్తామని తెలిపారు. బిసిసిఐ నిబంధనల ప్రకారమే తాము మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామని, శనివారం జరిగే ప్రారంభ వేడుకలకు మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్, వివిఎస్ లక్ష్మన్, సినీ నటుడు వెంకటేష్, హాజరువుతారని తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌తోపాటు, కాకా పేరుతో మెమోరియల్ కప్ అందజేస్తామని ఆయన తెలిపారు. క్రికెట్ మ్యాచ్‌లో అండర్ -16, అండర్ - 19 క్రీడాకారులు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.